ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక
(పన్నెండవ సమావేశము : ఇరవై ఎనిమిదవ రోజు)

మంగళవారము, 28 మార్చి, 1989

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

ప్రశ్నలు - వాటికి సమాధానములు

ఉరవకొండలో సంక్షేమవసతి గృహాలకు ఎదురుగా ఆర్.టి.సి. బస్‌స్టాండు

191-

*10071-(జి)-సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- సిహెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల), యం.ఓంకార్ (నరసంపేట):- రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) అనంతపురం జిల్లాలోని ఉరవకొండ పట్టణంలోవున్న మూడు సంక్షేమ వసతిగృహాలకు ఎదురుగా ఆర్.టి.సి. బస్‌స్టాండ్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఏవైనా విజ్ఞప్తులు అందాయా;

(ఆ) అయినచో, అందుపై తీసుకున్న చర్య ఏమి?

రవాణాశాఖ మంత్రి (శ్రీ బి. సుబ్బారావు):-

(అ) అవునండీ.

(ఆ) ఆ వినతిపత్రాలను రాష్ట్రరోడ్డు రవాణాసంస్థ జాగ్రత్తగా పరిశీలించింది. బస్ స్టేషను నిర్మాణంకోసం ఎంపికచేసిన స్థలం అనంతపురం - బళ్ళారి మెయినురోడ్డును కలిపే రోడ్డుప్రక్కన ఉన్నది. అది ప్రభుత్వ కార్యాలయాలకు చేరువగా ఉంది. అది విద్యార్థులకు, రోగులకు, ఉద్యోగులకు, ప్రయాణీకులకు కూడా ఎంతో అనువుగాను, సౌకర్యంగాను ఉంది. అందువల్ల ఆ విన్నపాలను ఖాతరుచేయవలసిన అవసరం లేదని సంస్థ భావించింది. తదనుసారం, రోడ్డు రవాణాసంస్థ ఈ బస్‌స్టేషను నిర్మాణంకోసం చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- బస్‌స్టాండుకు ప్రతిపాదించిన స్థలం మూడు సంక్షేమ హాస్టళ్ళువున్నప్పటికి కూడా కేవలం వచ్చే ప్రయాణీకులకు సౌకర్యంగా వుండని

* An asterisk before the name indicates confirmation by the Member.

మంత్రిగారు అంటున్నారు. కేవలం అక్కడ కొంతమందికి బెనిఫిట్ చేయాలనుకొని మాత్రమే ఆ ఆర్.టి.సి.కి ల్యాండ్‌ను కేటాయించారు. మంత్రిగారు ఈ విధంగా వినతిపత్రాలను కూడా చూడవలసిన అవసరంలేదని తిరస్కరించడం సమంజసం కాదు. ఇప్పటికయినా మంత్రిగారు పునరాలోచించాలని కోరుతున్నాను.

శ్రీ టి. సుబ్బారావు:– ఈ స్థలసేకరణ 1979వ సంవత్సరంలో జరిగింది. అది బళ్ళారికి అనంతపురానికి మెయిన్‌రోడ్డు కూడలిలో వున్నది. విద్యాసాగరరావుగారు చెప్పినట్లు హాస్పటళ్లకు ఏమీ ఇబ్బందికరము కాదు కంప్లెయింట్స్ వచ్చినమేరకు విజయ రామారావుగారు అక్కడకు వెళ్లిచూచి రావడం జరిగింది. అదే స్థలం బాగుంటుందని వారు నిర్ధారించడం కూడా జరిగింది.

. శ్రీ యం. బాలకృష్ణారావు (గన్నవరం):– సెంటర్‌లోవున్న స్థలాన్ని ఎప్పుడు ఎన్ని ఎకరాలు, ఏ రేటుకు సేకరించారు? ప్రస్తుతం లోగడలోవున్న కొంతమంది ప్రముఖులు ఈ బస్‌స్టాండ్‌ను ఎక్కడోపెట్టాలని ప్రయత్నం చేసి దానిలో విఫలంచెంది మరల ఇప్పుడు దీనిని మార్చాలనే ఉద్దేశ్యంతో వున్నట్లుగా ప్రభుత్వదృష్టికి వచ్చిందా? ఎంతస్థలంలో ఈ స్టాండ్‌ను ఏర్పాటు చేస్తారు?

శ్రీ టి సుబ్బారావు:– 4 ఎకరాల 99 సెంట్ల స్థలాన్ని 58 వేల 600 రూపాయలకు 20-7-1979న కొనడం జరిగింది. తరువాత 10-7-1987న 6 ఎకరాల 74 సెంట్ల స్థలాన్ని 45వేల రూపాయలకు కొనడం జరిగింది. ఇది మార్చడం జరగదు. ఇక్కడే కట్టడానికి నిర్ధారణ జరిగింది. అగ్రిమెంట్ కూడా అయిపోయింది. 8 నెలలలో ఈ బస్ స్టేషన్ తయారుకావడానికి సిద్ధంగావున్నది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):– ఇది కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఆర్.డి.సి. బస్ స్టాండ్‌కు సంబంధించినది గనుక అడుగుతున్నాను. మండల్ హెడ్ క్వార్టర్స్, ఎం.ఆర్.ఓ. ఆఫీసులు, మార్కెట్స్‌వున్న చోట బస్‌స్టాండ్‌లను శాంక్షన్ చేయకుండా గ్రామాలకు 1, 1 1/2 కిలోమీటర్ల దూరములో శాంక్షన్ చేస్తున్నారు. మరి ప్రభుత్వంయొక్క కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బస్‌స్టాండ్ నారమ్స్ ఏమివున్నాయి?

శ్రీ టి. సుబ్బారావు:– విద్యాసాగరరావుగారు గ్రామాలకు దూరంగా వుండాలని, శ్రీపాదరావుగారేమో గ్రామాలకు దగ్గరగా బస్‌స్టాండ్ వుండాలని అడగడం జరిగింది. కాబట్టి అక్కడ పరిస్థితిని బట్టి దగ్గరగానే వుండడానికి ప్రయత్నం చేస్తాము. ప్రజలకు సౌకర్యం గానే వుండాలనే ఉద్దేశ్యంతో స్థలాన్ని సేకరిస్తున్నాము.

శ్రీ హెచ్.బి. నర్సేగౌడ్(మడకసిర):– ఇప్పుడు మూడు సంక్షేమ హాస్టళ్లలో దగ్గర, దగ్గర 350 మంది విద్యార్థులు వుంటున్నారు. ఈ బస్‌స్టాండ్‌ను అక్కడ నెల కొల్పితే వాతావరణం కలుషితం అయిపోతుంది. వాళ్ల చదువులకుకూడా బాగా ఇబ్బంది కరంగా వుంటుంది. అప్పుడు 50 వేల రూపాయలకు కొన్నస్థలం ఇప్పుడు అమ్మితే 3, 4 లక్షల రూపాయలు వస్తాయి. సంస్థకు నష్టం రాదు. మార్చువేస్తే బాగుంటుంది. దానిని పరిశీలించకపోతే అందోళనకరంగా వుంటుంది. ఇప్పుడు కొన్ని లక్షల రూపాయలకు ఆ స్థలాన్ని అమ్ముకోవచ్చని, సంస్థకు నష్టంకాదని ప్రాధేయపడుతున్నాను. మంత్రిగారు

ఇందులో తగు నిర్ణయం తీసుకొని, లేదా ముఖ్యమంత్రిగారు దీని విషయంలో కలుగ జేసుకొని షిప్ట్ చేస్తే బాగుంటుంది.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి. రామారావు):– సభ్యులు నర్సేగౌడ్‌గారు నా ప్రస్తావన తేసుకువచ్చారు కాబట్టి నేను మనవిచేస్తున్నాను. ఇది 1979వ సంవత్సరంలో మంజూరు చేయడం జరిగింది. అప్పటినుండే ప్రజల హృదయంలోకూడా ఫలానాచోట మనకు బస్ స్టేషన్ వస్తుందనే అభిప్రాయం ఏర్పడింది. ఇప్పుడు మండల్ హెడ్‌క్వార్టర్స్, తాలూకా హెడ్ క్వార్టర్స్‌కు అన్నివిధాల మంచి కూడలి స్థలం. మరి సెంటర్‌లో వున్నదని కూడా చెప్పారు. హాస్పటళ్ళు ఎదురుగుండా వున్నది. హాస్పటళ్ళకుకూడా ఎక్కువ సౌకర్యంగా వుండవచ్చును పైగా భద్రతకూడా బాగా వుండవచ్చును. కాబట్టి దీని విషయంలో ఎలాంటిమార్పు చేయడం నుండిది కాదు. మరల ప్రజలకు ఇబ్బందిమైన అందోళన కలుగజేయడం ఇష్టంలేక ఈ [illegible] ఎందుకు మార్చవలసి వచ్చింది దీనిలో ఏవిధమైన ఇన్ఫ్లుయన్స్ [illegible] ప్రజలు [illegible] ప్రభుత్వం సహాదానం చెప్పమనిపిస్తుంటే కాబట్టి [illegible] మనం [illegible] మనుషులు [illegible] కలబడికి [illegible] అడ్డుచెబుతూనా ఇం కట్టడం [illegible]

[illegible] నర్సేగౌడ్ – [illegible] [illegible] [illegible]

ప్రభుత్వం కూడా నిర్ధారణ చేసింది. త్వరలోనే ప్రారంభించడంకూడా జరుగుతుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– వారనేది ఏమిటంటే మీరు తీసుకొన్ని ఒపీనియన్‌ను మార్చవద్దని.

శ్రీ ఎన్.టి.రామారావు:– అబ్బే మార్చమండి. నేను చెప్పాను గదా. మీరే పిన్నారు. మార్చడం అంత తేలిక కాదు. ఏదో మంచి నిర్ణయమే తీసుకొంటాము.

శ్రీ కె. బాపిరాజు:– ఇలాంటి మంచి పనులు చేసి తప్పనిసరిగా పడగొట్టాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి (చీరాల):– ప్రకాశంజిల్లా వేటపాలెం మండలంలో 2 1/2 ఎకరాల స్థలాన్ని బస్‌స్టాండ్ గురించి ఎలిమినేట్ చేయించాము. రెండు సంవత్సరాలు అవుతున్నది. అక్కడ కలెక్టర్‌గారు కూడా అడ్వాన్స్‌పోస్ట్ ఇచ్చారు. ఆర్.టి.సి. వారేమో క్రాంతి పథకంక్రింద చేయిస్తామని చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకు పని మొదలు పెట్టలేదు. ప్రక్క నియోజకవర్గంలో అప్పుడే రెండు బస్‌స్టేషన్‌లు వచ్చాయి. మా నియోజక వర్గంలోని ప్రజలు మమ్ములను గురించి చాలా అపోహలతో మాట్లాడడం జరుగుతున్నది. దయచేసి వెంటనే అక్కడ బస్‌స్టాండ్ కట్టే పనిని స్వీకరిస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు:– మనవిచేస్తాను. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నివందల బస్ స్టేషన్ల నిర్మాణం జరిగిందో అందరికి తెలుసు. కాబట్టి ఈనాడు సర్వెన పద్ధతిలో ఏదయినా సౌకర్యాలకు భంగంగావుంటే ఎక్కడ బస్‌స్టేషన్ కావాలనే ఉద్దేశ్యంవున్నా రిప్రజెంటేషన్స్ యివ్వండి. వయబులిటీ ఆలోచించి పూర్తిగా దాని విషయంలో నిర్ధారణ చేసుకొంటాను. అడేవిధంగా చంద్రమౌళిగారు చెప్పిన విషయంలో కూడా వెంటనే బస్‌స్టేషన్ ప్రారంభించడం జరుగుతుంది. స్థలం ఇదివరకే సేకరించడం జరిగింది కాబట్టి వారికి సవినయంగా మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి:– కృతజ్ఞతలు.

శ్రీమహమ్మద్ రజాబ్ అలీ (సుజాతానగర్):– అధ్యక్షా, మంత్రిగారు ప్రశ్నకు సమాధానంగా అవునండి అన్నారు. అవునండి అన్నప్పుడు, అసలు నిర్దేశించిన స్థలాన్నే మార్చి రెండవచోట పెట్టడానికి ప్రయత్నం చేసినప్పుడు అదేమైనా ప్రజలకు అందుబాటులో వుందా లేకపోతే ఇనోలేటెడ్ ప్లేసా? ఆ నిర్మాణం త్వరగా జరుగుతుందా లేకపోతే యింకా కాలయాపన చేయడానికి అవకాశం వుందా? దానిని అటుయిటు మార్చి పుణ్యంకాలం కాస్త పూర్తిచేసి యీ సమస్యను ప్రక్కకు నెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రజలలో అందోళన వుంది. ఆ అందోళన లేకుండా చేయడానికి పూర్తి వివరణ యివ్వాలి. త్వరగా అయితే మంచిది.

శ్రీ ఎన్. టి. రామారావు:– ఇందాక మనవి చేశాను. మార్చడం లేదని మనవి చేస్తున్నాను. It is already in progress, Sir.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:– థాంక్యూ సర్.

శ్రీ జి· బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి)·– ఆర్·టి·సి· బస్‌స్టాండుల కొరకు స్థల సేకరణ చేసిన తరువాత రాజకీయాలవల్ల, లిటిగేషన్సువల్ల అనేక బస్‌స్టాండ్సు నిర్మాణం కోర్టులపాలు అయిపోతున్నది· ఉదాహరణకు రాజమండ్రిలో – రెండు జిల్లాలకు ముఖ ద్వారమైన కోటిపల్లివద్ద బస్‌స్టాండు నిర్మాణంకొరకు పని ప్రారంభించి సగము పని పూర్తి అయ్యేటప్పటికి, అక్కడున్న ఒక డాక్టరు యీ బస్‌స్టాండు వస్తే తన భవనానికి అందం పోతుందనే భావముతో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు· ఇంతవరకు స్టే వెకేట్ కాలేదు· ఎండలో వానలో ఆడవారు పిల్లలు బాధపడుతున్నారు· కనీసం యూరినల్స్ లేక కష్టపడు తున్నారు· దానిమీద ఎలాంటి చర్య తీసుకున్నారని అడుగుతున్నాను· రెండు గోదావరి జిల్లాలకు సంబంధించిన సమస్య· ఆడవారు బాధపడుతున్నారు·

శ్రీ ఎన్·టి· రామారావు:– గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను· We shall especially try to lift the stay. In this case we will do justice.

తూర్పుకనుమల అభివృద్ధి పథకం

192–

*9102–శ్రీ జి· బుచ్చయ్య చౌదరి:– ముఖ్యమంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా.

(అ) పడమటి కనుమల అభివృద్ధి పథకం పద్ధతిలో తూర్పు కనుమల అభివృద్ధికై రాష్ట్రప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించిందా;

(ఆ) అయినచో, భారతప్రభుత్వం దానిని ఆమోదించిందా?

ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థికశాఖ మంత్రి (శ్రీ యం· రాజయ్య).–

(అ) అవునండీ·

(ఆ) కేంద్ర ప్రభుత్వంనుండి సమాధానం అందవలసి ఉంది·

శ్రీ జి· బుచ్చయ్యచౌదరి·– అధ్యక్షా, గోష్ఠిములోని దానాపు తొమ్మిది జిల్లాలలో– శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు పశ్చిమ గోదావరి, ప్రకాశం, నెల్లూరు, కడప, అనంతపురం – విస్తరించివున్న యీ తూర్పు కనుమల అభివృద్ధి గురించి మీరు ఏ ఏ కార్యక్రమాలకొరకు నిధులు కేటాయించవలసిందిగా కోరారు? ఎందుకంటే వెస్టరన్ గాట్స్‌లో యీ స్కీమ్సు అమలు చేయడం జరుగుతోంది· అక్కడ ఆల్‌రౌండ్ డెవలప్‌మెంటుకొరకు అనేక కార్యక్రమాలు యిచ్చారు· ఒక రెన్లేవెల్నెను కూడ వేయడం జరిగింది· ఈ గాట్స్ ఏమో అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నవి· మీరు ఎంత ప్రాజక్టును తయారు చేశారు? కేంద్రమునుండి ఎందుకు అనుమతి రాలేదు? తిరిగి కేంద్రాన్ని కోరడం జరిగిందా? దానిగురించి ఏ ఏ విషయాలమీద చర్య తీసుకుంటున్నారో తెలియజేస్తారా?

శ్రీ యం. రాజయ్య – ఈస్టర్న్ గాట్స్ డెవలప్‌మెంటు కొరకు 1985లో ఒక రిపోర్టును సెంటరుకు సబ్మిట్ చేయడం జరిగింది అది ప్లానింగ్ కమీషనువద్ద పెండింగ్‌లో వుంది. దానికి 339 33 కోట్ల రూపాయల ప్రాజక్టు రిపోర్టు తయారుచేసి పంపించడం జరిగింది దానిలో వివిధ రంగాల అభివృద్ధికొరకు నిదులు కేటాయించబడినవి సోషల్ ఫారెస్ట్రీ, హార్టికల్చర్, ప్రొవిజన్ ఆఫ్ అల్టర్నేటివ్ ఫ్యూయల్ అండ్ ఎనర్జీ, సాయిల్ కంజర్వేషన్ – అంతేగాకుండా అగ్రికల్చర్‌కింద డెవలప్‌మెంటు ఆఫ్ యానిమల్ హజ్బెండ్రీ, ఎడ్యుకేషను రంగములో మెడికల్ అండ్ హెల్తు రంగములో, అట్లాగే రూరల్ వాటర్ సప్లయి – వీటి అన్నింటిగురించి కున్నప్పంగా 339 కోట్ల రూపాయలతో ఒక రిపోర్టును తయారుచేసి ప్లానింగ్ కమీషనుకు పంపించడం జరిగింది అది ప్లానింగ్ కమీషనువద్ద పెండింగ్‌లో వుంది దానికొరకు రిమైండర్స్ వ్రాస్తున్నాము తుదకు ఫిబ్రవరి 1989లో [illegible]

[illegible]

[illegible] రాజయ్య – గత[illegible] వ్రాశాము ఇంకా [illegible] కొరకు చూస్తున్నాము

శ్రీ జి బుచ్చయ్యచౌదరి – 1985లో వ్రాశారు అప్పటినుండి ఇప్పటివరకు కూడ సమాధానం రాలేదా అని అడుగుతున్నాను

(సమాధానము లేదు)

సింగూరు ప్రాజెక్టుక్రింది గ్రామాల ముంపు

193–

*10017–శ్రీ యం భాగారెడ్డి (జహీరాబాద్):–ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) అందోలు తాలూకాలో, సింగూరు ప్రాజెక్టుక్రింద 68 గ్రామాలు (32 గ్రామాలు ఎడమపక్కన మరియు 36 గ్రామాలు కుడిపక్కన మరియు 28 గ్రామాలు) పూర్తిముంపుకు గురియైన విషయములు వాస్తవమేనా,

(ఆ) అయినచో, ముంపుకు గురియైన గ్రామాల పునరావాసానికి సమకూర్చిన నష్ట పరిహారక మొత్తమెంత; మరియు ఇంతవరకు సేకరించిన భూముల విస్తీర్ణం ఎంత, పెల్లించిన నష్టపరిహారమెంత;

ముఖ్యమంత్రిగారి తరపున మీనాతరహా సాగునీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ కె. వాగారెడ్డి):–

(అ) అవునండీ. అయితే ఈ 68 గ్రామాలలో 28 గ్రామాలు ఎడమవైపున, 40 గ్రామాలు కుడివైపున ఉన్నాయి.

(ఆ) 30, 122.21 1/2 ఎకరాల భూమిని, 2,089 భవనాలను సేకరించారు నష్టపరిహారంక్రింద ఇప్పటివరకు 27,33,32,604.11ల మొత్తాన్ని చెల్లించారు. అంతే కాక పునరావాసం కల్పించడానికి బదులు ఎక్స్‌గ్రేషియా క్రింద రూ. 52,45,000/–ల మొత్తాన్ని కేటాయించడం జరిగింది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి):– అధ్యక్షా, ఈ సింగూరు ప్రాజక్టు హైదరాబాదు నగరనీటి కొరకు మెదక్‌జిల్లా ప్రజలు త్యాగము చేసిన ప్రాజక్టు. వారు తమ వ్యవసాయము మానుకొని నీటిని వాటర్ సప్లిటీనుండి తప్పించడానికి త్యాగము చేశారు. కొద్ది రోజుల్లో షెట్టర్సు వేస్తారు. ఇప్పటివరకు మూడు వేశారు. ఇంకా మూడు వేస్తే పూర్తిగా యీ గ్రామాలు అన్నీ మునుగుతాయి. రీహాబిలిటేషను వర్కు చాలా స్లోగా జరుగుతోంది. గత ప్రభుత్వములోప్రతీయింటికి అయిదువేలు అదనంగా యివ్వాలనే నిర్ణయం అయింది. అప్పుడే స్టేటుమెంటు పిల్చేరు అయినా యింతవరకు యివ్వలేదు. రీహాబిలిటేషను వర్కులేకుండా నీళ్లు ఆపితే ఆ ప్రజలు ఎక్కడికి పోవలసి వుంటుంది? రీహాబిలిటేషను కొరకు ఎన్నియిండ్లు కట్టించారు, ఎంతమంది అయిదువేల రూపాయల చొప్పున యిచ్చారు, ఆ డిటేల్సు అన్నీ చెప్పండి. సమాధానం పూర్తిగా రాలేదు.

శ్రీ జి.నాగిరెడ్డి:– ల్యాండు ఎక్విజిషను క్రింద పేమెంటు యిచ్చినా చాలామంది అక్కడనుండి కదలడం లేదు. అందుకే ఎక్స్‌గ్రేషియా యివ్వాలని 1980లో జి.ఓ. యిస్యూ చేయడం జరిగింది అయితే ప్రజా ప్రతినిధులు, సోషల్ ఆర్గనైజేషన్సు, వరల్డ్ బ్యాంకు సిపుణులు, వీరికి పునరావాసం ప్రభుత్వము ఏర్పాటుచేస్తే బాగుంటుందని చెప్పడంవల్ల యీ మధ్యన గౌరవనీయ రామచంద్రారెడ్డిగారు, బాగారెడ్డిగారు ముఖ్యమంత్రిగారి అధికార నివాస గృహములో చర్చలుజరిపిన సందర్భములో ముఖ్యమంత్రిగారు విశదీకరించడం జరిగింది. వరల్డ్‌బ్యాంకు 14 కోట్ల రూపాయల ఫైనాన్షియల్ ఎసిస్టెన్స్ యిస్తున్నది. దాని క్రింద పునరావాస చర్యగా ప్రభుత్వభూమి ఎక్కడైతే లభ్యం అవుతుందో, దానిని పురితంగా యిస్తూ, యిండ్లస్థలాలు చూపిస్తూ, ఆ ప్రజలకు డ్రైనేజ్, యింటర్నల్ రోడ్స్ అన్నింటిని చూపిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని వారికి చూపిస్తూ, మినిమం అవసరాలు ఏమికావాలోచూపిస్తూ, మరుగుదొడ్లతోసహా ఏర్పాటుచేస్తూ, బలహీనవర్గాల గృహ నిర్మాణములో వారికి ప్రయారిటీ బేసిస్‌మీద గృహ నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశము ఉంది. అయితే మెజారిటీ ప్రజలు ఎక్కడ స్థలం చూచుకోడానికి అవకాశం వుంటే అక్కడ చూచుకోడానికి అభ్యంతరం లేదు. కలక్టరుకు ఇప్పటికే ఆదేశాలు యివ్వడం జరిగింది. ఎక్కడైనా ప్రభుత్వ భూమివుంటే చూపించుమని – వారు మేముచెప్పినచోట అయినా సరే లేకపోతే వారే ముందుకు వచ్చి యిక్కడ సెటిల్ అవుతామంటే అది ప్రభుత్వ భూమి అయితే ఉచితంగా యివ్వడం జరుగుతుంది. ప్రయివేట్ భూమి అయితే దానిని ఎక్వయిరీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి శ్రీరాములు (వర్ధన్నపేట):– సింగూరు ప్రాజెక్టు ప్రారంభించి దాదాపు 15 సంవత్సరాలు కావస్తున్నది. ఎడమప్రక్క 28 గ్రామాలు, కుడిప్రక్కన 40 గ్రామాలు అంటే దాదాపు 70 గ్రామాలవరకు మునిగిపోతున్నాయని మంత్రిగారు చెప్పారు. ఇన్ని గ్రామాలు ముంపుకు గురి అయినప్పుడు, మొదటి ఫేజు క్రిందనే అనేక గ్రామాల ముంపుకు గురి అయినప్పుడు, యిన్ని సంవత్సరాలనుండి యింకా వారు అడుగుతున్నారు

ప్రభుత్వ ల్యాండువుంటే యిస్తాము, వారు కోరుకున్నది యిస్తామంటే యీ గ్రామాల్లో వున్న బీదప్రజలు ఎక్కడికి పోవాలి? ప్రభుత్వ భూమి లేకపోతే ప్రైవేటు ల్యాండును కొనడానికి ప్రభుత్వం ముందుకు ఎందుకు రావడం లేదు? దాని గురించి ఒక వ్యవస్థను నిర్మాణంచేసి ఒక ఆఫీసరును కేటాయించి, యిప్పటికైనా ప్రభుత్వము టైముబౌండ్ ప్రోగ్రాం పెట్టి ఆరు నెలలు, ఏడాది లోపల యీ గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించి యిండ్లు నిర్మాణం చేస్తారా?

శ్రీ జి. నాగిరెడ్డి:– ప్రభుత్వం యిందుకు కృతనిశ్చయముతో ఉంది. ఇప్పటికే కన్నాపూర్, మట్టక్ క్యాసారం అనే గ్రామాలలో 120 యిండ్లస్థలాల పంపకం చేయడం జరిగింది ఇంకా అక్కడ యిండ్లు కట్టించడానికి డిస్ట్రిక్ట్ హౌసింగు మేనేజరుకు ఆదేశాలు యివ్వడం జరిగింది ప్రభుత్వం అయితే ఖచ్చితంగా పునరావాసం కల్పించడానికి సిద్ధంగా వున్నది. బాగారెడ్డిగారికి, రామచంద్రారెడ్డిగారికి తెలుసు. అక్కడ ల్యాండు ఎక్విజీషన్ పేమెంటు ఇచ్చి యిక్కడినుండి వెళ్లిపోండి, పునరావాసం చూపిస్తాం, ఎక్స్ గ్రేషియా యిస్తున్నాము అన్నాకూడా ప్రజలు ముందుకు రాని పరిస్థితివుంది. ప్రజలు ముందుకు వచ్చి యిక్కడ సెటిల్ అవుతామని ప్రభుత్వానికి నికరస్థలం చూపిస్తే, అది ప్రభుత్వ భూమి అయితే ఉచితంగా యిస్తాము, ప్రైవేటు భూమి అయితే తప్పకుండా ఎక్వయిర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం ఏమాత్రము వెనుకాడదని మనవి చేస్తున్నాను.

50 శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– సుమారు 68 గ్రామాలు ముంపుకు గురి అవుతున్నాయి. పునరావాస కార్యక్రమంలోఎక్కడైతే గవర్నమెంటు ల్యాండు ఉంటుందో అక్కడనే మేము ఎక్వయిర్‌చేసి ఇళ్లకు ఇస్తామని మంత్రిగారు చెప్పారు. అవిధంగా కాకుండా ఏక్కడైతే ప్రయివేటు లాండున్నఉంటాయో అక్కడ వాటిని ఎక్వయిర్‌చేసి పునరావాస కార్యక్రమాలు తీసుకొనడానికి ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు ఇస్తుందా? ముంపునకు గురైన గ్రామాలలో నష్టపరిహారం ఇస్తామని అన్నారు కాని ఇవ్వలేదు. అసలు ఎంత నష్ట పరిహారం ఇవ్వవలసి ఉంది? ఇప్పటికి ఎంత నష్టపరిహారం ఇచ్చారు. మిగిలిన నష్ట పరిహారం ఇవ్వడానికి వెంటనే ఉత్తర్వులు ఇస్తారా? అది బడ్జెటులో ప్రొవైడ్‌చేసి ఎడ్జస్టు చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ జి. నాగిరెడ్డి:– ఇప్పటికి పరిహారం 27 కోట్ల 33 లక్షల 32 వేల చిల్లర ఇవ్వడం జరిగిందని నేను చెప్పాను. ఇంకా 15 కోట్ల రూపాయల పరిహారం ఇవ్వాలి. అది ఈ బడ్జెటులో ప్రొవిజను కల్పించడం జరిగింది. 1989 జూన్‌లోగా ఈ రు. 15 కోట్లు కూడా ఖర్చు చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఎవరికీ లాండు ఎక్విజీషను బకాయిలు ఉండవని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ప్రయివేటు లాండ్సు విషయం చెప్పలేదు.

శ్రీ జి. నాగిరెడ్డి:– పునరావాసం గురించి నేను చెప్పడం జరిగింది. ఎక్కడైతే ప్రభుత్వ భూమిఉందో అక్కడ అది ఉచితంగా ఇస్తాము. ఏమైనా ప్రయివేటు లాండ్సు వారు కోరుకుంటే దానిని ఎక్వయిర్ చేయడానికి ప్రభుత్వం వెనుకంజ వేయడం లేదు.

శ్రీ ఎ· ధర్మారావు (దుగ్గిరాల):– ఈ పునరావాస కార్యక్రమాన్ని ఆలస్యం చేయడం వల్ల, పునరావాసం కల్పించక పోవడంవల్ల కేంద్రం ఈ ప్రాజెక్టు క్లియరెన్సు ఇవ్వడంలో ఆలస్యం అయిందన్న మాట వాస్తవమా? పునరాపాసంలో ఇంత జాప్యం ఎందుకు జరిగింది? ఎప్పటిలోగా ఈ పునరావాసం పూర్తి చేస్తారు?

శ్రీ జి నాగిరెడ్డి:– పునరావాసం మాత్రం ఆలస్యం కాలేదు· మేము ప్రభుత్వ పరంగా ఎన్నోసార్లు వారికి పునరావాసం చూపించడానికి కాని ఎక్స్‌గ్రేషియా పే చేయడానికి గాని ప్రభుత్వం రెండుమార్లాలు చూపించడం జరిగింది· అక్కడి ప్రజలు లాండు ఎక్విజిషను పేమెంటు జరిగినా అక్కడినుంచి కదలని పరిస్థితి ఏర్పడింది· ప్రజలు ముందుకు వచ్చి ఫలానాచోట మేము ఉంటామని నిర్ణయానికి వస్తేతప్ప ప్రభుత్వం పునరావాసం ఏర్పాటు చేయడానికి వీలులేదు· మేము ఎక్కడ్నైనా స్థలం చూపిస్తే ఆ స్థలంలోమేము ఉండము ఉండడానికి వీలులేదని ప్రజలు ముందుకు రాలేదు· ఇప్పుడు ప్రజలు ముందుకు వస్తే ఫలానాచోట ఉంటామని అంటే అది ప్రభుత్వం భూమి అయితే ఉచితంగా ఇస్తాము అది పట్టా భూమి అయితే ఎక్వయిర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ఈ ప్రభుత్వం వెనుకంజ వేసే ప్రశ్న లేదు· ఈ విషయాన్ని శాసనసభలోనే కాకుండా ముఖ్యమంత్రిగారు అనేక సమావేశాలలో శాసనసభ్యులకు చెప్పడం జరిగింది· ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో చాలా పట్టుదలగా ఉన్నారని మనవిచేస్తున్నాను· ఇది ప్రభుత్వంపట్ల లాప్స్ మాత్రం కాదు·

శ్రీ ఎ· ధర్మారావు:– పునరావాస కార్యక్రమం ఉపయుక్తంగా, లాభదాయకంగా ఉంటే ప్రజలు ఒప్పుకుంటారు· కాని వారిని నష్టపరచేవిధంగా ఉంటే, వారిని ముంచేట్లు ఉంటే ఎలాగ ఒప్పుకుంటారు? గిట్టుబాటుకాని పరిస్థితులలో మీరు సబ్సిడీచేసి ఈ కార్యక్రమం పూర్తి చేయడం లేదు· పూర్తి చేయనందువల్ల కేంద్ర ప్రభుత్వం క్లియరెన్సు ఇవ్వనిమాట వాస్తవమా? కేంద్ర ప్రభుత్వం ఆ కండిషను పెట్టినమాట వాస్తవమా?

శ్రీ జి· నాగిరెడ్డి:– జనరల్‌గా పునరావాస కార్యక్రమం అని ఒక కండిషను ఉంటుంది· అది జనరల్ కండిషను·

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:– ఇది ప్రజోపయోగకరమైన ప్రాజెక్టు· ఇప్పుడు శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పారు· మంచినీటికోసం తీసుకున్నటువంటి ప్రాజెక్టు ఈ సింగూరు ప్రాజెక్టు· ప్రభుత్వంమీద విశ్వాసం ఉంచి 68 గ్రామాల ప్రజలు ఈ అవసరాల కోసం గ్రామాలన్నీ ఖాళీ చేశారు· ప్రభుత్వమే లేకపోతే ఒక ఇంచ్ భూమికూడా ఎవరూ వదలి పెట్టడానికి సిద్ధంగా ఉండరు అనే సహజధోరణి అందరికీ తెలిసినదే· తలదాచుకొనడానికి 68 గ్రామాలలోని ప్రజలకు ఇళ్లులేక నిర్వాసితులై ఉంటే 15 సంవత్సరాలు అయినా మన ప్రభుత్వం ఎటు ప్రయాణం చేస్తున్నట్లు· మేము ఎన్నిసార్లు చెప్పినా ఆ సమస్య పరిష్కారం కాకుండా ఉంచడమనే ధోరణి ఏదైతే ఉందో అది డిలేయింగు టాక్టిస్సు అమలుపరచి డబ్బులు మిగుల్చుకోవడం, వారిని గాలిలోకి వదలిపెట్టడం అవుతుంది· ఆ ప్రాజెక్టుపని పూర్తిచేయడానికి ప్రయత్నం చేసే ధోరణి లేదు కాబట్టి సత్వరం యుద్ధ ప్రాతిపదికపైన దీనికి కావలసిన నిధులు కేటాయించి వారు ఉంటామని చెప్పినచోట సమకూర్చ వలసిన అవసరం ఉంది· ప్రభుత్వాన్ని నమ్మి ఆ భూములు వదలిపెట్టిన ఆ ప్రజలకు

న్యాయం చేయాలంటే సత్వరం వారికి పునరావాసం కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఆ ప్రభుత్వ హయాములో పునాది వేసారు. ఈ ప్రభుత్వ హయాములో ఆ ప్రజలు తలదాచుకొనడానికి పునరావాసం కలిగించడంలో ఇంత ఆలస్యం జరిగింది. మంత్రిగారు ఏదో పిట్టకథలు చెప్పడం జరుగుతున్నది. నేను ఆవేదనతో మనవిచేస్తున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:– ఈ కాంపెన్‌సేషన్ విషయంలో రు 27 కోట్లు పైచిలుకు ఇచ్చామని ఇంతకుముందు చెప్పాను రు 15 కోట్లు మాత్రమే ఇంకా బకాయిలు ఉన్నాయి. అది కూడా 1989 జూన్‌లోపల ఖచ్చితంగా ఇస్తామని చెప్పడం జరిగింది. ఇవి పిట్టకథలు కావు. పునరావాస విషయంలో ఏ పరిస్థితులలోను వెనుకంజ వేసే ప్రశ్న లేదు. పునరావాసం కల్పించడంలో ప్రపంచబ్యాంకు ముందుకు వచ్చింది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌కాని, లేకపోతే మిగిలినచోట్లకాని ప్రపంచబ్యాంకు ఏవిధమైన ఎసిస్టెన్సు ఇస్తున్నదో ఆయా ప్రాంతాలలో వేబజ్ కార్యక్రమాలు ఇక్కడకూడా పునరావాసం కోసం వేబడతామని మరొకసారి సభకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి.– ఇప్పుడు మూడు షట్టర్లు తప్ప మిగిలిన షటర్లు అన్నీ వేసి నీళ్లు ఆపారు. సమ్మర్‌లో ఇంకా నీళ్లు హైదరాబాద్‌కు అవసరమని వస్తుంది. గత వారంలో ముఖ్యమంత్రిగారి ఇంటిలో జరిగిన సమావేశంలో కూడా దానియొక్క సీరియస్‌నెస్ చెప్పాము. మంత్రిగారికి కొత్త కనుక నేను చెబుతాను. మీరు భూములకు చాలాచోట్ల కాంపెన్‌సేషన్ ఇచ్చారు. రెండురకాల గ్రామాలు ఉన్నాయి. మొత్తం భూములు పోయాయి ఊళ్లుకూడా పోయాయి. కొన్నిచోట్ల ఎక్కువ సంఖ్యలో ఊళ్లు పోయాయి కాని మొత్తం భూములు పోనేదు. రెండు భాగాలుగా భూములు అయిపోయాయి. రెండు చోట్లలో పోయి వారు నివసించడానికి సిద్ధంగా ఉన్నారు. కాంపన్‌సేషన్ స్కీముగా ఒక ఆఫీసరుకింద ఎగ్జిక్యూటివ్ ఏజన్సీ లేదు. నెలకు ఒకసారి కలక్టరు దగ్గర మీటింగు జరుగుతుంది సీ.ఇ. ఇరిగేషను వస్తారు, చీఫ్‌కి పోబ్లమ్ సి ఇ ఎస్టాబ్లిష్‌మెంట్ కాని ఫైనాన్స్‌లో అవిధంగా జరగడం లేదు. వానికింద ఉన్నటువంటి డెప్యూటీ కలెక్టర్లు వారు కాంపన్‌సేషను మాగ్జిమం ఇచ్చారు. ఇళ్లకు కాంపెన్‌సేషను ఇచ్చారు. మిగిలినది రీహాబిలిటేషను అంటే ఏ భాగంలో ఉంటారు? అక్కడ రోడ్లు వేయడం కాని మంచినీటి వసతి కల్పించడం కాని, స్కూల్‌బిల్డింగ్‌లు ఇవ్వడం కాని, స్కూలు బిల్డింగు కట్టించడం కాని – ఇటువంటి కార్యక్రమం ఏమీ జరగడం లేదు. ప్రతి ఇంటికి రు. 5 వేల ఎక్స్‌గ్రేషియా అడిషనల్‌గా ఇవ్వాలని నిర్ణయించేశారు. కాని ఇంతవరకు ఇవ్వలేదు. కరెక్టు పిక్చరు తెప్పించుకోండి. మే నెలలో హైదరాబాద్‌కు నీటికొరత వస్తుంది. దీనికి స్పెషల్ ఆఫీసరును వేయండి. ఇది యుద్ధప్రాతిపదికగా తీసుకోండి ఇది ఆర్థికశాఖామాత్యులవారి సియోజకవర్గం. కొంత భాగం శ్రీ బాగారెడ్డిగారిది, కొంతభాగం శ్రీ శివరావు పేట్కర్‌గారిది. వాళ్లలో సుహృద్భావం కలిగించాము – ఒక స్పెషల్ టీమును పెట్టి, టెమ్‌బౌండ్ పెట్టి చేస్తే బాగుంటుందని సజెస్ట్ చేస్తున్నాను.

శ్రీ జి నాగిరెడ్డి:– నలుగురు స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లు ఉన్నారు – ఆ కార్యక్రమం చేయడానికి ప్రత్యేకంగా ఉన్నారు. వారికి రు. 52 లక్షల 45 వేలు డబ్బుకూడా

ఎక్స్‌గ్రేషియా క్రింద ఇవ్వడం జరిగింది· ప్రభుత్వపరంగా డెప్యూటీ కలెక్టర్లు గ్రామాలకు వెళ్లారు – కానీ ఆ నిర్వాసితులు ఒక ఇంచి కూడా జరగడానికి ఒప్పుకోవడం లేదు· అక్కడ ఉన్న నిర్వాసితులు ముందుకు వచ్చేట్లు ఇంకొక చోటుకు వెళ్లేట్లు చేయండి – ఫలానాచోట సెటిల్ అయ్యేట్లు చూడండి· మా ఏజన్సీలద్వారా సౌకర్యాలు కల్పిస్తాము·

(ఇంటరప్షన్లు)

మిస్టర్ స్పీకర్:– డిటైల్డ్ ఆన్సర్ వచ్చింది – ఇంకా ఏమిటి?

శ్రీ జె·సి· దివాకరరెడ్డి (తాడిపత్రి):– శ్రీశైలం ప్రాజక్టుక్రింద, నోమశిల ప్రాజక్టుక్రింద మునిగిపోయిన భూములకు ఈ సంవత్సరం బడ్జెటులో పెట్టి కంపెన్‌సేషన్ చెల్లిస్తారా?

శ్రీ జి· నాగిరెడ్డి:– అది ప్రత్యేక ప్రశ్న·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– వారికి ఇళ్లకు కంపెన్‌సేషన్ ఇచ్చామన్నారు· రెండు, మూడు సంవత్సరాలక్రితం ఇచ్చారు· ఇంతవరకు స్థలం చూపించలేదు· ఇళ్లు నిర్మించేందుకు రేట్లు రోజురోజుకు పెరుగుతున్నాయి· అయిదువేల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు· పెరిగిన రేట్లుప్రకారం కట్టించి ఇవ్వడం లేదు···

మిస్టర్ స్పీకర్:– స్థలంనుంచి వారు జరగకపోతే ఎలా?

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్కిరకల్):– జరుగుతాము అన్నారు· జరగడానికి ఇష్టపడ్డారు· మంత్రి చెప్పింది నిజం కాదు· వెంటనే వారికి ఆ స్థలాలు చూపించాలి· ప్రాయివేటువి చూపిస్తే ఎక్విజిషన్ మొదలుపెడ్తారు· వారు స్థలాలు చూపించారు – మీరు ఎక్విజిషన్ చేయలేదు· మీరు ఇచ్చిన కంపెన్‌సేషన్ ఎందుకూ పనికిరాని పరిస్థితి ఉంది· రేట్లు పెరుగుతున్నాయి – వారు గృహాలు నిర్మించుకోవాలంటే డబ్బు ఎక్కువవుతున్నది· పెరిగిన రేట్ల ప్రకారం ఆ ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలి·

శ్రీ జి· నాగిరెడ్డి:– ఇంతవరకు కేవలం రెండు గ్రామాలలో మాత్రమే నిర్వాసితులు ముందుకు వచ్చారు వేరేచోట్ల ఇళ్లు కట్టుకోడానికి 150 మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది· రెండుసార్లు కలెక్టరు ఆఫీసులో బాగారెడ్డిగారి సమక్షంలో సమావేశం జరిగింది బాగారెడ్డిగారు ఒప్పుకొన్నారు – నిర్వాసితులు ముందుకు రానిదే ఏమీ చేయలేమని ఒప్పుకొన్నారు· ముఖ్యమంత్రిగారి దగ్గర శాసనసభ్యుల సమావేశం జరిగింది· అధికారులు స్పష్టంగా చెప్పడం జరిగింది· శాసనసభ్యులు కూడా ముఖ్యమంత్రిగారు చెప్పిన దానికి ఇంతకంటే ఏమీ చేయలేమని అన్నారు· నిర్వాసితులు ముందుకువస్తే ఏమ్మైనా చేయగలమని ఒప్పుకొన్నారు· ఇంతకంటే ఏమి చేయాలి? వారు ముందుకు వస్తే ఖచ్చితంగా ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుంది·

శ్రీ యు· సాంబయ్య (నేరెళ్ల):– కరీంనగర్ ఎల్·ఎమ్·డి· క్రింద కంపెన్‌సేషన్ ఇంతవరకు ఇవ్వలేదు·

మిస్టర్ స్పీకర్:– అది సపరేట్ క్వశ్చన్·

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– పట్టాల సర్వేఫికేట్లు ఇవ్వండి. ఎక్స్‌గ్రేషియా అయిదు వేల రూపాయలు ఇవ్వండి. ఇళ్ల స్థలాలు ఇవ్వండి మేము మామీ ఇస్తున్నాము – వారిని ఆ స్థలాలకు పంపించడానికి. మీ సమాచారం సరికాదు. పట్టాలు ఇవ్వండి. డబ్బు ఇవ్వండి స్థలాలు చూపించండి – డ్రింకింగ్ వాటర్, రోడ్లు మొదలైన సదుపాయాలు చేయండి

శ్రీ జి. నాగిరెడ్డి:– ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి సిద్ధంగా ఉంది – కలెక్టర్లను స్థలాలు చూపించమని చెప్పడం జరిగింది. స్థలాలు తప్పకుండా చూపుతాము. స్థలాలు చూపించాక వారు వెళ్లి పీర్మాటు రామచంద్రారెడ్డిగారు చేయాలని కోరుతున్నాను.

భూముల పంపిణీ

194–

*8210–సర్వశ్రీ వి. కేశన్న (గోరంట్ల), ఎస్. వెంకటరెడ్డి (నల్లమడ), ఎన్. గాధి లింగప్ప (గుత్తి):– రెవిన్యూశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తెలుగు మాగాణి సమారాధన' క్రింద బంజరు భూములను, భూగరిష్ఠ పరిమితి చట్టంక్రింద మిగులు భూములను పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందా;

(ఆ) అనంతపురం జిల్లాలో ఇంతవరకు పంపిణీచేసిన భూమి విస్తీర్ణమెంత?

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్య చౌదరి):–

(అ) అవునండీ.

(ఆ) 1,36,065 మందికి 4,76,201 ఎకరాల బంజరు భూములను, 16,498 మందికి 40,551 ఎకరాల మిగులు భూములను పంపిణీ చేయడం జరిగింది.

డా. వి. కేశన్న:– వేదపాఠశాలు సాగు చేసుకునే ల్యాండు సీలింగ్ భూమి పెండింగులో ఉన్నది. 15వేల ఎకరాలకు మించి ఉంది. ప్రభుత్వం ఒక డెడ్ లైను పెట్టి ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? ఈ విషయంలో సర్వేయర్లు 63 కు 32 మంది మాత్రమే ఉన్నారని చెప్పడం జరిగింది – ఈ సర్వేయర్ల పోస్టులు ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీ డి. వీరయ్యచౌదరి:– అనంతపురం జిల్లాలో 45,194 ఎకరాలు ఉండగా ప్రభుత్వం 44,667 ఎకరాలు స్వాధీనం చేసుకోవడం జరిగి, 40,551 ఎకరాలు పంపిణీ చేయడం జరగగా ఇంకా 4,116 ఎకరాలు ఉంది. ఇంకా స్వాధీనం చేసుకోవాల్సిన భూమి లిటిగేషన్‌లో ఉంది. దాని విషయంలో ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ ఎన్. గాదిలింగప్ప:– బంజరుభూమి పంపకంలో అవకతవకలు జరుగుతున్న విషయం వాస్తవమా; అవకతవకలు జరుగుతున్న విషయంలో అర్జీలు వచ్చాయా? దానిపై ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ డి. వీరయ్యచౌదరి:– బంజరు భూముల విషయంలో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వదృష్టికి రాలేదు. అనంతపురం జిల్లాలో మొత్తం 4,79,525 ఎకరాల బంజరు

భూమి ఉన్నట్లు గుర్తించడం జరిగి 4,76,200 ఎకరాలు పంపిణీ చేయడం జరిగింది. మిగతా భూమి తొందరలో పంపిణీ చేయడానికి పూనుకొంటాము.

శ్రీ ఎన్.జి. లింగప్ప:– మంత్రి అవకతవకలు జరగలేదు అంటున్నారు – పట్టాలు ఇవ్వడానికి ఎమ్.ఆర్.ఓ.స్ డబ్బు వసూలు చేస్తున్నారు.

శ్రీ డి. వీరయ్యచౌదరి:– ప్రభుత్వదృష్టికి రాలేదు. గౌరవసభ్యులు ఎక్కడ ఏ జరిగిందో వివరాలు చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– డబ్బు విషయంలో జరుగుతున్నది. ఈ విషయం ప్రపంచమంతా తెలుసు.

శ్రీ డి. వీరయ్యచౌదరి:– అవకతవకలు జరుగుతున్నాయని తెలుసు. ఎక్కడ జరుగుతున్నాయో తెలుసుకోవడానికి గౌరవసభ్యులు వివరాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– సభ్యులు చెప్పినది సీరియస్‌గా తీసుకోండి. ప్రభుత్వం దృఢ నిశ్చయంతో దీనిని అపుచేయాలని ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ డి. వీరయ్యచౌదరి:– ఎదిరోజుల క్రిందట గౌరవసభ్యులు నా దగ్గరకు వచ్చారు. అప్పుడు కూడా చెప్పలేదు. వారిని ఎక్కడ జరిగిందో సమాచారం యిమ్మనమనండి.

శ్రీ యస్. వెంకటరెడ్డి:– యం.ఆర్.ఓ. డబ్బులు తీసుకోకుండా ఏపని చేయడం లేదని నేను చెప్పడం జరిగింది.

డా. యం.వి. మైసూరారెడ్డి(కమలాపురం):– తెలుగు మాగాణి సమారాధనక్రింద నాగిరెడ్డిపల్లి గ్రామములో 181 ఎకరాలు మహేశ్వర మండలానికి సంబంధించి పేదలకు పంచాలన్న ఆస్థులు వివాదంలో ఉన్నమాట వాస్తవమేనా? ముఖ్యమంత్రి రామారావుగారు భూసంస్కరణలకు సంబంధించిన భూమి అన్నమాట వాస్తవమేనా? ఏడైనా భూమి యిచ్చారా?

శ్రీ డి. వీరయ్యచౌదరి:– ఈ ప్రశ్నకు సంబంధించినది కాదు. వేరే ప్రశ్న.

డా. యం.వి మైసూరారెడ్డి:– ఈ ప్రశ్న అనంతపురం జిల్లాకు సంబంధించినది.

డా. ఎస్. గాదిలింగప్ప:– అనంతపురం జిల్లాలోసర్వే విషయంలో చాలా యిబ్బందులు ఉన్నాయి. 76 సర్వేయర్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ డి. వీరయ్య చౌదరి.– పాసుబుక్స్ తయారుచేయడంతో పాటుగా సర్వేయర్లు ఎలాట్‌మెంటు కూడా చేస్తున్నాము.

డా. యం.వి. మైసూరారెడ్డి:– మొదటి ప్రశ్నకు సంబంధించే చేశాను. తెలుగు మాగాణి సమారాధనకు సంబంధించిన విషయం. యిది దేశం అంతటికి తెలిసిన విషయం.

Mr. Speaker:- When you want to make a specific allegation against any Hon. Member or a Hon. Minister, you have to give notice to them. You are asking something which is not available with the Minister. How can he straight away give the information.

శ్రీ డి. చినమల్లయ్య(ఇందుర్తి):- మంత్రిగారు సమాధానం చెబుతూ ప్రభుత్వ భూములు పంపకము చేశామని చెప్పారు. ప్రభుత్వ భూములలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం అంటే అటవీభూములు, జాతీయ సంపదకు చెందిన చెట్లు వగ్గైరాలు లేకుండా ఉన్నటువంటి వాటిని పంపకము చేయడానికి ఆలోచిస్తున్నదా? అట్లాగ ఏమైనా అంక్షలు ఉన్నాయా?

(సమాధానం లేదు)

శ్రీ పి. రామయ్య(సిడుమోలు):- అనంతపురం జిల్లావరకే అని మంత్రిగారు చెబుతున్నారు. బంజరు భూములు 1,36,065 మందికి పంచామని. సర్‌ప్లస్ లాండు 16,498 మందికి పంచామని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. మీరు పంచినటువంటి భూమిని ఎంతమందికి స్వాధీనము చేశారు? సబ్ డివిజను చేసి ఎంతమందికి స్వాధీనము చేశారు? భూమి యజమానులు దినాలు ట్యాన్స్‌శాక్షను చీకటిపొరలలో పడిపోయాయి. వారు డిక్లరేషను యిస్తారు? వారు యిచ్చినటువంటి డిక్లరేషన్లు మండల కార్యాలయాలు దగ్గర పెడితే ఏది ఎంత నిజమో తెలియడానికి ప్రజలు చూస్తే తెలుస్తుంది. ఆ విధమైన ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ డి. వీరయ్యచౌదరి:- గౌరవసభ్యులు అడిగినట్లుగా ప్రభుత్వము స్వాధీనము చేసుకున్న మిగులు భూమికి సంబంధించి ప్రభుత్వ పంపిణీ చేసిన దానికి పట్టాదారులకు ఎస్సెన్‌చేసి వారికి పంపించుతాము.

శ్రీ బి. రాజయ్య(సాలూరు):- తెలంగాణా ప్రాంతములో సర్వే నెంబరు విషయంలో పొజిషన్‌లు యింకొక సర్వేనెంబరు ఉండడం జరుగుతున్నది. వరంగల్లు జిల్లాలో రీసెటిల్ మెంటు జరిగింది. భూమిఉన్న సర్వే నెంబరుతో అమలు చేస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు:- ప్రభుత్వంయొక్క విధానం కూడా తమద్వారా ఈ సభకు తెలియచేస్తున్నాను. డిశంబరు 31వ తేదీలోగా పాసుబుక్స్ తయారుచేసి యివ్వడం జరుగుతుంది. ఈవిధంగా ఆదేశాలు యివ్వడం జరిగింది. ఏదైనా పట్టాలపంపిణీ విధానంలో అవక తవకలు జరిగి ఉంటే పూర్తిగా ఉన్నవాటిని గమనించి ఎవరెవరి ఆస్తులు తెలుసుకుని వారికి అందచేసే విధానంలో పటిష్టమైన విధానంగా పాసు బుక్స్ తయారుచేసి డిశంబరు 31వ తేదీలోగా అందజేయాలన్నది ఆ విధానం అమలు చేస్తున్నామని తమద్వారా మనవి చేస్తున్నాను. పాసు బుక్స్ ప్రతివారికి అందచేసి - వారి వారి అధీనములో ఉన్నటువంటి ఆస్తుల విషయంలో సరియైన పద్ధతిలో ఉండేలాగున చూడడం అనేది సిద్ధాంతంప్రకారం చట్టపరంగా చేయడం జరుగుతుంది. కొన్ని సమావేశాలలో మిత్రపక్షనాయకులతోను, అన్ని ప్రతిపక్ష నాయకులతోను సంప్రతించడం జరిగింది లాండు రిఫార్మ్స్ విషయంలో

యింకా నిర్ణయం తీసుకోలేదు· తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో మిగులు భూముల విషయంలో అన్యాక్రాంత విధానాలు ఉన్నాయని మనవి చేస్తున్నాను· దీని విషయంలో కూడా ప్రభుత్వ పరిశీలనతో ఉంది· గత 30, 35 సంవత్సరాలుగా జరిగినటువంటి ఈ విధానంలో సరియైన పద్ధతిప్రకారం జరగకపోవడం వలన పేదప్రజానీకానికి ఆ భూమి అందుబాటులో లేకుండా ఉన్న పరిస్థితులు కలిగాయంటే అంతకంటే దురదృష్టకరమైన విషయం మరొకటి కాదని మనవి చేస్తున్నాను· తిరిగి ఈ సమస్య తీసుకోవాలంటే ఎవరికీ హాని కలిగింగకుండా పేద ప్రజానీకానికి సంక్షేమ పద్ధతిని ఆలోచించాలనే విషయం ప్రభుత్వం గమనించింది· గమనించిన తరువాత ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తమద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను·

శ్రీ మహ్మద్ రజబలీ.– "తెలుగు మాగాణి సమారాధన" క్రింద బంజరు భూములను భూగరిష్ట పరిమితి చట్టంక్రింద మిగులు భూములను పంపిణీ చేయడానికి ప్రభుత్వము నిర్ణయించినదా అని ప్రశ్న· నాకు కావలసిన ఆన్సరు ముఖ్యమంత్రిగారు యిక్కడ ఉన్నారు కాబట్టి వారినే కోరుతున్నాను· తమరికి కూడా తెలుసు· కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడుగా ఉండవచ్చు· 1982 సంవత్సరములో సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఉన్నటువంటి ఏక్‌లో సవరణతెస్తే భూమిలేని పేదలకు 5,00,000 ఎకరాలు పంచడానికి భూమి తేలుతుందని స్టాటిస్టిక్స్ ఉన్నవి· కాబట్టి ఆ ఏక్‌కు ఒక సవరణ తీసుకుని రావడానికి ప్రభుత్వము సిద్ధంగా ఉందా? నేను ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పమని కోరుతున్నాను·

శ్రీ ఎన్·టి రామారావు:– రెండు పాయింట్లు· మొదటిది గ్రామ కంఠానికి సంబంధించినది· గ్రామకంఠము భూమి ఏమీ చేయడానికి లేదు· దానిని అట్లాగే ఉంచాలి· గ్రామాలలో వానకాలం వచ్చినప్పుడుగాని, మరో సమయంలో కాని ఆ భూమిని గ్రామ ప్రజలు వాడుకోవలసి ఉంటుంది· రెండవది, తెలుగు మాగాణి సమారాధన క్రింద గ్రామీణ నిరుపేదలకు మిగులు భూమి వారికి స్వాధీనము చేసే విధానం· దానిని పూర్తిగా ప్రభుత్వం గమనించడం జరుగుతున్నది· పేదరైతులు అమాయకులు, మోసానికి లోబడి -- నాలుగు ఎకరాలు భూమి కొనుక్కొంటే వారిని దండించడం మంచిది కాదు· ఆ విధంగా లాండు సీలింగు క్రింద పోతే ప్రభుత్వము శ్రమను చేయకుండా ఎక్కువ ఉన్న రైతులను....

(ఇంటరప్షన్స్)

కాబట్టి ఒక ల్యాండుసీలింగ్ అనుమతిచ్చింది· ప్రతివాడికి వుండవచ్చునని కాబట్టి ల్యాండు సీలింగ్ పరిధిలో వున్నంతవరకు, నిరుపేదలయిన వారిని ఏమాత్రం డిస్టర్బ్ చేయకుండా, పూర్తిగా అతను ఎక్కడనుంచి వచ్చినప్పటికీ, కూడా వారికి ఇల్లీగల్‌గా ఎవరయినా బినామీతో అమ్మినట్లయితే, చట్టపూర్వకంగా వారికి ఆ భూమిని దత్తం చేయాలి· ఏవయితే బినామీ చేశారో ఏవయితే ప్రభుత్వచట్టాన్ని ధిక్కరించి, ఈ విధంగా అమాయకులకు అమ్మారో, అటువంటి వారిమీద లక్ష్యమే చర్య తీసుకోడానికి ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది అది అంతా పూర్తిఅయిన తరువాత ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించడం జరుగుతుందని తమద్వారా మనవి చేస్తున్నాను·

శ్రీ మహమ్మద్ రజబ్‌అలీ – 1982లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు సవరణ తేవడానికి ప్రభుత్వము సిద్ధంగా ఉందా దానివల్ల 5 లక్షల ఎకరాల భూమి పంపకానికి వస్తుంది·

శ్రీ ఎన్.టి. రామారావు:– సుప్రీంకోర్టు ఆనాడు యిచ్చిన తీర్పునే ముందు పెట్టుకొని ప్రభుత్వము ఆలోచించడం జరుగుచున్నది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ.– నేను సూటిగా ప్రశ్న వేశాను. దానికి సమాధానము ఇవ్వకుండా పరోక్షంగా బంజరు భూములన్నిన ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు అలా చెబుతారని నేను ఆశతో చెప్పలేదు. వారు తప్పకుండా ప్రజలకు ఇచ్చినమాటను నిలబెట్టుకొని ఈ సవరణ తెచ్చి, 5 లక్షల ఎకరాల మిగులు భూమి అమృత హస్తాలతో పంపకం చేస్తారని ఆశతో అడుగుతున్నాను. దానికి సమాధానము రాలేదు. అందోళనతో తపురు సంతృప్తిచెందితే చెప్పండి, నేను కూర్చుంటాను.

శ్రీ ఎన్.టి. రామారావు:– భూములులేని పేదవారికి, ఎవరయితే భూములమీద బ్రతుకుతున్నారో, వారందరికి ఇవ్వడం – దురాక్రాంతం చెసినటువంటి వారిని, లేకపోతే ప్రభుత్వ విధానాలను మట్టిపాలుచేసి, అప్పనంగా వాదుకోనేటటువంటి వారిని దండించడం నా ధర్మం. ఈ రెండు విషయాలలో పూర్తిగా ఆలోచించడం జరుగుచున్నది. ఇపుడు భూమి లేనివారికి వసతి కల్పించడం కేవలం భూమిని ప్రభుత్వానికి ఇవ్వకుండా, అన్యాక్రాంతం చేసిన వారిపట్ల తగు శిక్ష వేయడం ఈ విధంగా ప్రభుత్వము యోచిస్తున్న విధానమని తమద్వారా మనవి చేస్తున్నాను.

పలువురు సభులు:–మిగులు భూమి ఎపుడు పంచుతారు?

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్.టి. రామారావు:– ఇది 30 ఏండ్లుగా, కుళ్లిపోయిన సమస్య. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వము దానికి ప్రాముఖ్యతను ఇస్తున్నదంటే, ప్రతిపక్ష సభ్యులు అభినందించాలి గాని కేవలం రేపు ఇస్తారా? ఎల్లుండి ఇస్తారా? అని అంటే మీ తప్పిదానికి మీరు తప్పుచేసిన దానికి ఈనాడు ఎవరు సమాధానమిస్తారు?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– మీరంతట మీరే అందరు ఒకేసారి లేచి అడిగే ప్రయత్నం చేస్తే పరిశీషన్ ఇవ్వడం సాధ్యము కాదు.

(ఇంటరప్షన్)

ఒక్కొక్కదానిలో పది పది సప్లిమెంటరీస్ అడిగితే టైం ఎట్లా ఎడ్జెస్ట్ అవుతుంది?

(ఇంటరప్షన్)

దయచేసి కూర్చోండి.

శ్రీ యు. సాంబయ్య:– ప్రభుత్వపరంగా, గత సంవత్సరం అసెంబ్లీలో నేను క్వశ్చన్ వేశాను. 26వ లేదీ జనవరిలో మిగులుభూమి పంపిణీ చేశారు. వాటికి నెంబర్లువేసి, ప్లాట్స్ ఎలాట్‌చేయమని రోజూ కలెక్టరు వద్దకుపోయి అడుగుతూవుంటే, రెవిన్యూవారు లాలోచిపడినారు. కరీంనగర్‌జిల్లా ఓదేలుర్తి గ్రామంలో సర్వే నెంబర్లు 170–141లో గత సంవత్సరం హరిజనులకు పేద ప్రజలకు పట్టాలిచ్చారు. అయితే ఇంతవరకు పొసెషన్ ఇవ్వలేదు. పంపిణీ చేసినప్పటికీ వారికి పొసెషన్ ఇవ్వకుండా వేధించడం జరుగుచున్నది. ముఖ్యమంత్రిగారు ఇందుకు సంబంధించిన ఆఫీసర్లమీద కఠినమైన చర్యలు తీసుకొంటారా?

శ్రీ మహమ్మద్ రజబ్అలీ:– 1982లో సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంటుకు సవరణ తీసుకొనివచ్చే విషయంలో ప్రభుత్వమెఖరి ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– రజబ్అలీగారు వేసిన ప్రశ్నకు సమాధానము చెప్పండి·

శ్రీ ఎన్·టి· రామారావు:– దాని విషయంలో పరిశీలన చేయవలసిన అవసరంవుందని మనవి చేస్తున్నాను· వాటన్నింటిని సమగ్రంగా ఆలోచించవలసిన అవసరం వుంది కాని తొందరపడి ఈనాడు చెప్పాలంటే చెప్పలేను· ప్రభుత్వపరమైన విధానంగా నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది·

శ్రీ డి· వీరయ్యచౌదరి:– గౌరవ సభ్యులు సాంబయ్యగారు అడిగిన విషయంలో, కరీంనగర్జిల్లా కలెక్టరుకు ఆదేశాలు జారీచేసి, న్యాయం చేయమని చెబుతాను· వారు ఆ సర్వేనెంబరు వివరాలు ఎవరెవరి పేర్లతోవుందో వాటిని నోకు పంపించినట్లయితే, దాన్నిబట్టి చర్యలు తీసుకొంటాను····

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఈ కొత్తది చేస్తారో లేదో, యింకో 6–8 మాసాలయితే అదీ తేలిపోతుంది· మొత్తం ఈ టరమ్లో జరుగుతుందో, లేదో అది ప్రభుత్వముయొక్క చిత్తశుద్ధికి వదిలేద్దాంగాని మంత్రిగారిని ఒకటి అడుగుతున్నాను· జిల్లాలవారిగా మీరులు భూమి ఎంతెంత స్వాధీనం చేసుకొన్నారు? మీరు వచ్చిన తరువాత ఎంతెంత స్వాధీనం చేసుకొన్నారు? అంతకు ముందు ఎంతెంత స్వాధీనం చేసుకోబడి వుంది అదేవిధంగా అంతకు ముందు జిల్లాలవారీగా ఎంతెంత భూమి పంచారు? ఇపుడు మీరు వచ్చినతరువాత ఎంతెంత భూమి పంపిణీ చేశారు? స్వాధీనము చేసుకొన్న భూమి అట్లాగే పెట్టుకొని ఎందుకు పంచలేదు? దాన్ని భూస్వాములు సేద్యము చేసుకొంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ డి· వీరయ్యచౌదరి:– బంజరుభూమి గాని, నీలింగు భూమి గాని ప్రభుత్వము ఆయా జిల్లాలలో ఎంతెంతవుంది? ఎంత పంచారు? ఎంత స్వాధీనం చేసుకొన్నారు; ఆ వివరాలున్నాయి· తమద్వారా గౌరవసభ్యులకు సర్కులేట్ చేస్తాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ప్రతిజిల్లాకు సంబంధించిన వివరాలు ఈ సభ ముగిసేలోపు టేబుల్మీద పెట్టిస్తారా?

శ్రీ డి· వీరయ్యచౌదరి:– అట్లాగే పెడతాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి (గద్వాల్):– 1962 యాక్ట్కింద ప్రభుత్వానికి లభించిన మిగులుభూమి ఎంత? ఆ భూమిని ఎప్పటివరకు పంపిణి చేయడం జరిగింది· యాక్ట్ ఒన్ ఆఫ్ 1973 కింద లభించిన మిగులుభూమి ఎంత? ఎంత స్వాధీనం చేసుకొన్నారు? ఎంత పంచారు? గౌరవ ముఖ్యమంత్రిగారు 35 సంవత్సరాలనుండి అనేమాట మాటిమాటికి అంటున్నారు· 1962 యాక్ట్ ఒకటి, 1973 యాక్ట్ ఒకటి చేయడం జరిగింది వారు 1983లో మహేంద్రనాథ్గారు రెవిన్యూ మినిస్టరుగా వున్నప్పుడు ఇదే సభలో ప్రవేశపెట్టిన డిమాండ్సుపుస్తకంలో పంచిన వివరాలు ఇచ్చారు· దాన్ని ఒకసారి

మూసుకొని 35 ఏండ్లలో ఎంతభూమిని పంచారు? దాన్ని మాచి చెప్పండి. ఇపుడు మీరు పట్టి ఎంత పంచారు? ఈరోజు కూడా ప్రభుత్వంవారు పేదలు ఎవరు అయితే సాగుచేసు కుంటున్నారో ఆ భూములనుకూడా భూస్వాములకు స్వాధీనం చేస్తున్నారు. సుప్రీమ్‌కోర్టు వారు ఇచ్చిన ఆదేశాలమేరకు 1962, 1973 యాక్టుకాకుండా ప్రస్తుతం కొత్తచట్టం తీసుకురావలసిన అవసరం ఉంది. కాబట్టి అది పరిశీలన చేస్తారా?

శ్రీ ఎస్.టి. రామారావు:– అది పరిశీలించడం జరుగుతోంది. నేను యిదివరకే యీ విషయం మనవిచేసి ఉన్నాను కాబట్టి యిందులో ఏమాత్రం అనుమానించవలసిన అవసరం లేదు.

నిరుద్యోగ యువజనులకు ఆల్కహాల్ లైసెన్సులు

195–

*10156–సర్వశ్రీ ఎస్. చంద్రమౌళి, ఎం. చంద్రశేఖర్ (వికారాబాద్), ఎస్. సత్యనారాయణ (సికింద్రాబాద్ కంటోన్మెంటు):– ఆబ్కారీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇప్పుడున్న పద్ధతిని రద్దుచేసి నిరుద్యోగ వ్యక్తులకు ఆల్కహాలును విక్రయించడానికై లైసెన్సులు మంజూరు చేయడానికై ఏదైనా ప్రతిపాదనవున్నదా;

(ఆ) దీనివల్ల రాష్ట్రాదాయం పెరుగుతుందా?

ఆబ్కారీ శాఖామాత్యులు (శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పలనరసింహారాజు):
ఆబ్కారీ శాఖామాత్యులు (శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పలనరసింహారాజు):–

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదండి. ఆబ్కారీ కమీషనరుగారు లేక ఎక్సయిజ్ సూపరెం టెండెంటుగారు ఆల్కహాలు మరియు ఆల్కహాల్ ఉత్పత్తులక్రింద ఈ క్రింది విధములైన లైసెన్సులు యిస్తారు. అవి డి.ఎస్. 2, ఆర్.ఎస్. 3, లైసెన్సులు పరిశ్రమల శాఖ డైరెక్టరు సిఫార్సులపై యిస్తారు. ఎల్. 6 ఉండి 4 వరకూ లైసెన్సులు డ్రగ్‌కంట్రోలర్, పరిశ్రమలశాఖ డైరెక్టరు సిఫార్సులపై యిస్తారు. మరి డి.ఎస్. 7 లైసెన్సు డిసేవర్ స్పిరిట్ టోకుగా అమ్ముకోవడానికి యిస్తారు. డి.ఎస్.లైను లైసెన్సు డిసేవర్ స్పిరిట్ చిల్లరగా అమ్ముకోవడానికి యిస్తారు. ఈ కారణంగా ప్రత్యేకంగా నిరుద్యోగులైన వ్యక్తులకు ఆల్కహాల్ క్రింద లైసెన్సులు యిచ్చేప్రసక్తి లేదని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి:– మేము ప్రశ్నలో ఒకటి అడిగితే మంత్రిగారు సమాధానం ఒకటి చెబుతున్నారు. నేను అడిగింది యీ లైసెన్సులు సిండికేట్ సిస్టమ్ క్రింద యిచ్చేబదులు షాప్‌వైజ్‌గా ఇండివిడ్యువల్ లైసెన్సులు యిస్తారా? అందులో గౌడకులస్థులకు అన్ ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయిగా ఉన్నవారికి ప్రిఫరెన్సు యిస్తూ ఆ షాపులు లైసెన్సులు యిచ్చడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? ఎందుకంటే మనం అన్ ఎంప్లాయిమెంటు

పరిస్థితిని ఫేస్ చేస్తున్నాము· అటువంటి పరిస్థితిని కౌంటర్ చేయడానికి ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయీస్‌కు షాపుల లైసెన్సులు ఇచ్చే అవకాశం ఉందా? షాపులు ఆక్షన్ జరిగిన తరువాత పాటదారులు రాలేదని రీ ఆక్షన్ పెడుతున్నారు· ఆవిధంగా కావాలని ఉద్యోగస్థులు నష్టం చేయాలని చేస్తున్నారు కాబట్టి దానిని రీ ఆక్షన్‌చేసే పద్ధతి ఉందా?

శ్రీ ఆర్·ఎస్·డి·పి· అప్పల నరసింహారాజు:– ఆబ్కారీ నియమాలకు లోబడి లైసెన్సులు మంజూరు చేయడం జరుగుతోంది· వేలం టెండర్లద్వారా సారా పరిమాణంమీద యిస్తున్నాము· గౌరవసభ్యులు అడిగినదానికి 1988–89 ఆబ్కారీ సంవత్సరం ప్రారంభం అయినప్పటినుంచి యిప్పటివరకూ రీ ఆక్షన్ చేసిన షాపుల సంఖ్య 286· రీ ఆక్షన్‌వలన నష్టం ఫిబ్రవరివరకూ వచ్చింది· 644·28 లక్షల రూపాయలు·

మండలాలలో పి·హెచ్·సి· ఉపకేంద్రాలు

196–

10957–శ్రీ డి· చినమల్లయ్య:– ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మనరాష్ట్రములోని ప్రతిమండలంలోను ఒక పి·హెచ్·సి· ఉపకేంద్రాన్ని ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అన్నిమండలాలలోని ఉపకేంద్రాలలో డాక్టర్లను, కాంపౌండర్లను పోస్టుచేయటం, మందులు మున్నగువాటి సరఫరావంటి సదుపాయాలను సమకూర్చిన విషయం వాస్తవమేనా;

(ఇ) లేనిచో, సదరు సదుపాయాలను సమకూర్చటానికై తీసుకున్న చర్యఏమి?

వైద్య, ఆరోగ్య శాఖమంత్రి:– శ్రీ పి· సుబ్బయ్య:–

(అ) అవునండీ·

(ఆ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలన్నింటికి వైద్యాధికారులు, స్టాఫ్‌నర్సులు, హెల్త్ సూపర్‌వైజర్లు, సహాయక నర్సు, మంత్రసానులు, లాబోరేటరీ టెక్నీషియన్లను నియమించడానికి, మందులు సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది·

శ్రీ డి· చినమల్లయ్య:– నా నియోజకవర్గంలోని అనుభవం చెబుతున్నాను· నాకు 4 మండలాలు ఉంటే వాటికి యిద్దరు డాక్టర్లు ఉండి టూర్ చేస్తున్నారు· మూడు రోజులకు, నాలుగురోజులకు ఒకసారి మండల్ హాస్పిటల్స్‌కు ఆ విధంగా డాక్టర్లు రావడం వల్ల రోగులు చాలా యిబ్బందులు పడుతున్నారు· హాస్పిటల్సులో మందులు కూడా ఉండడం లేదు· అక్కడ లేబోరేటరీలు లేవు· వెనుకబడిన మా ప్రాంతాలలో వసతులు ఏమీ కల్పించడం లేదు· ఇపుడు డాక్టర్లు ప్రయిమరీ హెల్త్ సెంటర్సునూ, సబ్ సెంటర్సులోనూ డాక్టర్స్ నియామకం చేస్తారా?

శ్రీ పి. సుబ్బయ్య:– ప్రస్తుతంఉన్న 1243 ప్రయిమరీ హెల్త్ సెంటర్స్‌లో 483 ఖాళీలు డాక్టర్లుకు ఉన్నాయి. వాటిని భర్తీ చేయడానికి యీ సభలో యిదివరకే నేను చెప్పాను. ఒకటి రెండు నెలలలో ఆ ఖాళీలను భర్తీచేస్తామని మనవి చేస్తున్నాను.

రూ. 2లకు కె.జి. పథకపు బియ్యం కోటాలో తగ్గింపు

197–

*10661–సర్వశ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి), ఎన్.రాఘవరెడ్డి, ఎ. చిత్తరంజన్ (ఆచంట) బి. వానుమంతు(పాలేరు):– ఆహారము మరియు పౌరసరఫరాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1988–89 సంవత్సరములో ఆయా సమయాలందు రెండు రూపాయలకు కె.జి. పథకంక్రింద బియ్యం సరఫరాను ఏ మేరకు తగ్గించడం జరిగింది;

(ఆ) పూర్తి కోటాను పునరుద్ధరించే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ఆహార పౌరసరఫరాల శాఖమంత్రి(శ్రీ జి. నారాయణప్ప):–

(అ) 1988–89 పంట సంవత్సరంలో కిలో రెండురూపాయల పథకం క్రింద బియ్యం సరఫరాలో తగ్గుదల ఈ క్రిందివిధంగా ఉంది.

1988 జూలై	:	67,000 టన్నులు
1988 ఆగస్టు	:	1,02,000 టన్నులు
1988 సెప్టెంబరు	:	1,00,000 టన్నులు
1988 అక్టోబరు	:	1,03,000 టన్నులు
1988 నవంబరు	:	72,000 టన్నులు

(ఆ) డిసెంబరు నుండి పూర్తికోటా కేటాయించడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– కనీసం కార్డులేని వారికి వైద్యం నిరాకరించబడుతున్నది. కార్డులేని వారికి అర్హులు అయినవారికి ఈ సంవత్సరం కార్డులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? ఇస్తే ఎప్పటిలోగా ఇస్తారు?

శ్రీ జి. నారాయణప్ప:– అధ్యక్షా, 6000 రూపాయల లోపు ఆదాయం ఉన్నవారికి ఆకుపచ్చకార్డులు ఇచ్చినాము అనే ఉద్దేశంలోనే ఈ రెండు రూపాయలు కిలోబియ్యము ప్రారంభించబడింది. ఆ విధంగా ఎవరైనా అర్హులు అయినవారికి ఈ సంవత్సరములోపల ఇచ్చేదానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎక్కడా ఇవ్వలేదు. మీరు ఇచ్చిన ఆర్డరు కాపీని మాకు ఇప్పించండి. అక్కడికిపోయి కొట్లాడి అయినా తీసుకుంటాము.

శ్రీ జి. నారాయణప్ప:– కలెక్టర్లందరికి ఆదేశాలిచ్చాము. అర్హులు అయినవారికి కార్డులుఇచ్చే దానికి ప్రయత్నం చేయమని.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– కలెక్టర్లకు ఇచ్చినారు, మాకు ఇవ్వడానికి అభ్యంతరమా?

శ్రీ జి· నారాయణప్ప:– కలెక్టరుగారికి ముందుగానే 6000 రూపాయలలోపు వారికి ఇవ్వమని అధికారాలు ఉన్నాయి· అది చేస్తున్నారు· కలెక్టర్లకు ఇచ్చాము· తరువాత బోగస్ కార్డులను ఏరివేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది·

మిస్టర్ స్పీకర్:– మీరు ·ఇచ్చిన ఆర్డర్లు డైరెక్షన్స్ను అందరి మెంబర్లకు సర్క్యులేట్ చేయండి·

ఇందనపల్లి మరియు జన్నారం మధ్యగల రోడ్డు దెబ్బతినుట

198–

*10073–వి·–సర్వశ్రీ కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం), ఎస్· వేణు గోపాలాచారి(నిర్మల్), కె· నాగేశ్వరరావు (కొత్తగూడెం), ఎం· గోవిందనాయక్ (ఖానాపూర్), కె· ఆదెన్న (సంతనూతలపాడు):– రోడ్లు మరియు భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇటీవల వర్షాలవల్ల ఇందనపల్లి మరియు జన్నారం మధ్యగల రోడ్డు బాగా దెబ్బతిన్నందువలన మంచిర్యాల, ఆదిలాబాదుల మధ్య గత పదిరోజులుగా రాకపోకలకు అంతరాయం కలిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరురోడ్డును మరమ్మతు చేయుటకు తీసుకున్న చర్యలెవ్వి?

రోడ్లు, భవనాల శాఖమంత్రి (శ్రీ ఏ· రామనారాయణరెడ్డి):–

(అ) జన్నారం, ఇందనపల్లి గ్రామాల మధ్యవున్న వంతెనకుగల అప్రోచి రోడ్లు సుమారు 10 మీటర్లమేర దెబ్బతిన్నాయి· పర్యవసానంగా, రాకపోకలకు రెండు రోజులు మాత్రమే అంతరాయం కలిగింది·

(ఆ) రోడ్డు మరమ్మత్తు జరిగి రెండురోజులలో రాకపోకలు పున: ప్రారంభమయ్యాయి·

శ్రీ ఎ· గోవిందనాయక్:– అధ్యక్షా, మంత్రిగారు ప్రమాదాన్ని శంకించి అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికి, వెంటనే ప్రక్కన మట్టిపోయింది రివెట్‌మెంటు చేయాలి అని ఆదేశాలు ఇచ్చినప్పుడు ఆఫీసర్లు అశ్రద్ధ చేయడంవల్ల 50 అడుగుల ఎత్తు 15 మీ·ల వెడవుతో వంతెన తెగిపోయింది· దానివల్ల వందల సంఖ్యలో బస్సులు రాకపోకలు ఆగిపోయి ప్యాసెంజర్లు బాధపడ్డ మాట వాస్తవమేనా? అప్పటికి పదిసార్లు వంతెన తెగినమాట వాస్తవమేనా? ఆదిలాబాదు జిల్లాలో వందల సంఖ్యలో బ్రిడ్జెస్ నిర్మాణాలు జరగుతున్నాయి· ఇకముందు ఇలాంటి అక్రమాలు జరగకుండా చేస్తారా?

శ్రీ ఎ· రామనారాయణరెడ్డి:– 1988లో వచ్చినటువంటి భారీవర్షాలవల్ల, వరదల వల్ల ఈ వంతెనకి ఉన్నటువంటి ఎప్రోచ్ రోడ్లు దెబ్బతిన్న మాట వాస్తవమని చెప్పడం జరిగింది· అయితే గౌరవ సభ్యులు చెప్పినట్లు పదిరోజులు ట్రాఫిక్‌కి అంతరాయం కలుగలేదు·

కేవలం రెండురోజులు మాత్రం జరిగింది. 18-7-1988 నుంచి 20-7-88 వరకు ఈ అంతరాయం జరిగింది. ఈ ఎఫ్లోచ్ రోడ్డుని రెండు రోజులలోనే పునర్నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయితే అప్పుడు ఉన్నటువంటి రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు పాయింటౌట్ చేశారు అని చెబుతున్నారు. ఆ వివరాలు మా దగ్గరలేవు. ఉన్నటువంటి రోడ్డులకు ఎఫ్లోచ్ రోడ్డుని పునర్నిర్మించి వెటనే ట్రాఫిక్‌ను వదలిపెట్టడం జరిగింది. ఇప్పుడు అటువంటి అంతరాయము ఏమీలేదు. పూర్తిగా ఆ రహదారిమీద వాహనాల రాకపోకలు పెరిగి నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి.

స్థానిక సంస్థల కొరకు ఆర్థిక సంఘం

199-

*9459–పర్వతశ్రీ ఎ. ధర్మారావు, ఆర్. వెంగారెడ్డి (నగరి), డి.కె. సమరసింహా రెడ్డి:– పంచాయతీరాజ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని వివిధ స్థానికసంస్థల ఆర్థిక పరిస్థితిని పరిశీలించుటకు, రాష్ట్రానికి, స్థానిక సంస్థలకు మధ్య సమన్యాయమైన వనరుల పంపిణీని సూచించుటకు ఒక ఆర్థిక సంఘాన్ని నియమించే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) లేనిచో సదరు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందా?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్):–

(అ) లేదండీ.

(ఆ) ప్రస్తుతం ఆ ప్రతిపాదనను పరిశీలించే ఉద్దేశం లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:– ప్రస్తుతానికి లేదు అన్నారు అధ్యక్షా, మంత్రిగారు . మంత్రిగారు ఇక దానిని సస్పెన్స్‌లో పెట్టి ఏదో ఆశకల్పిస్తున్నట్టు అర్థమవుతోంది. తెలుగుదేశం ఎలక్షన్ మానిఫెస్టోలో స్పష్టంగా చెప్పారు. గ్యాస్ రూట్సు లెవెలులో ప్రజాస్వామ్యాన్ని బలపరచడానికి, స్ట్రెన్‌దెన్ చేయడానికి లోకల్ బాడీస్‌కి ఆర్థిక పరిపుష్టికి కరిగాస్తాము, పెద్ద నిదులు ఇస్తాము అని చెప్పారు. అంతేకాకుండా సర్కారియా కమీషన్ వారు వారి అబ్జర్వేషనులో లోకల్ బాడీస్ ఆర్థిక పరిస్థితిని చాలా అన్యాయంగా ఉందని, దారుణంగా ఉందని చెప్పి అబ్జర్వుచేసి ఈ లోకల్ బాడీస్ ఆర్థిక పరిస్థితిని ఇంప్రూవ్ చేసే నిమిత్తం స్టేట్ లోకల్ బాడీస్ మధ్య ఫైనాన్షియల్ రిసోర్సెస్ డివిజనుకి, రిసోర్సెస్ ఎసిస్టెన్సుకి ఒక కమిషన్ అప్పాయింటు చేయమని సర్కారియా కమిషన్‌వారు స్పష్టంగా పాయింటౌట్ చేశారు. రికమెండు చేశారు. మన ప్రభుత్వంవారు ఎలక్షన్ మానిఫెస్టో అమలుపరిచినట్టు ఉంటుంది సర్కారియా కమీషన్ రికమెండేషన్ అమలుపరచి దేశానికి ఆదర్శం చూపించినట్టు ఉంటుంది. మరి ఆ కమిషన్ ఇప్పుడు ఎందుకు ఎప్పాయింటు చేయరు? ఆ కమిషన్ అప్పాయింటు చేయని పక్షంలో ఈ లోకల్ బాడీస్ యొక్క ఫైనాన్సుని స్ట్రెన్‌దెన్ చేయడానికి మరి ఏదైనా ప్రపోజల్ ప్రభుత్వం దగ్గర ఉన్నదా? మరి ఈ రెండూ లేనప్పుడు ఈ గవర్నమెంటు – The Government believes in its own

rights and it does not believe in others' rights. అని స్పష్టం అవుతుంది· It is only a Government of promises; but not of performance. అని అర్థం అవుతుంది· ఇది ఎవాయిడ్ చేసుకోడానికైనా మీరు కమీషన్ వేస్తున్నారా? లేకపోతే అల్టర్నేటివ్ ప్రపోజల్సుద్వారా వీటి ఆర్థిక పరిస్థితులను పెంపొందించడానికి వెంటనే చర్య తీసుకుంటారా?

శ్రీ పి· చంద్రశేఖర్:– అధ్యక్షా, అటువంటి ఆలోచన ఏమీ లేదు· లోకల్ బాడీస్ ఫైనాన్షియల్ రిసోర్సెస్ స్ట్రెన్దెన్ చేసేదానికి రకరకాల పోర్గాముల్ను చేపట్టినాము· మొన్ననే ఒక బిల్లుకూడ పెట్టినాను· గ్రామ పంచాయతీలకు నిధులు ఎక్కువ కావడం కొరకు ఇదివరకు కూడ నా బడ్జెట్ స్పీచ్‌లో చెప్పినాను రు· 5, రూ· 2, రూ· 1 గ్రాంట్సుకూడ ఉన్నాయి· అన్నివిధాలుగా గ్రామపంచాయతీలకు కావలసిన నిదుల కేటాయింపు జరుగుతూనే ఉంది· అందుచేత కొత్తగాకమిటీని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదని చెప్పి ఏర్పాటు చేయడం లేదు·

మసీదుల పునరుద్ధరణకు సహాయము

200–

*10085–శ్రీమతి ఎ·పి· లక్ష్మీదేవమ్మ (తంబళ్లపల్లి), సర్వశ్రీ ఎం· కాశిరెడ్డి (కనిగిరి), ఎన్·ఆర్· జయదేవ్‌నాయుడు (చంద్రగిరి):– చిన్నతరహా పరిశ్రమలు, పర్యాటక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శిధిలావస్థలో నున్న మసీదులను, ఈద్‌గాలను పునరుద్ధరించుటకు వక్ఫ్ మండలి సహాయాన్ని అందజేస్తున్నదా;

(ఆ) అయినచో, అందించనున్న సహాయపు మొత్తమెంత?

Minister for Tourism and Wakf (Sri Basheeruddin Babukhan):–

(a) No Sir.

(b) Does not arise. However, Sir, I would like to add here that it is not the Wakf Board that is giving grant for rennovation of Mosques. But it is the Government that has given the grant of Rs. 20 lakhs to the Wakf Board for rennovation of Mosques etc.

శ్రీ ఎన్·ఆర్· జయదేవనాయుడు:– శిధిలావస్థలోవున్న గుడులకుగాని లేక గుడులు క్రొత్తగా నిర్మించుకోవాలి అంటే మనము కొంతడబ్బు కడితే గ్రాంటుగా ప్రభుత్వము కొంత డబ్బుఇస్తూ ఉంది· ఆ విధంగా అయినా కనీసం మైనారిటీవారికి వారి మసీదులు, ఈద్గాలు శిధిలావస్థలో ఉంటే మాచింగు గ్రాంటుగా అయినా ప్రభుత్వము ఏమైనా డబ్బుఇచ్చి మరి వాళ్ల మసీదులు, అవి పునరాభివృద్ధి చేయడానికి మంత్రిగారు ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు?

Sri Basheeruddin Babu Khan:- It is not a question of Government giving a matching grant. The Government, along with the G.O., has issued very extensive guidelines as to which institution can receive this grant for rennovation of Mosques, Durgas, Panjas etc. A three-page guidelines were issued along with the G.O. and if the Hon'ble Member wants to know I would like to briefly say what these guidelines are: Any Mosques or Darga situated in any part of the State which is to be notified in survey in notified institution, that can take up upto one thousand Rupees or upto 10,000 Rupees. Those which require repairs upto ten thousand Rupees need not come to the Wakf Board or the Government for approval of the grant. This work can be done by the Committee appointed by that Committee appointed by that Institution including Muthavalli and two other persons. This Committee will forward the proposal to the Wakf Board along with the Plan certified and approved by the local body along with the estimate approved by the local body engineer like the Municipal Engineer or the Panchayath Raj Engineer. This estimate will be brought along with the Plan submitted to the Wakf Board. They will pass a resolution in the Board and then if the amount is got to be sanctioned the amount will be released by the Wakf Board along with the counter-signature of the Secretary concerned in the Revenue Department in charge of the Wakf affairs.

ప్రకటన

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి శాసనసభ సభ్యత్వానికి రాజీనామా గురించి.

Mr. Speaker:- I am to announce to the House that Sri K.E. Krishna Murthy, Member elected from the 181-Dhone Assembly Constituency has resigned his seat in the Andhra Pradesh Legislative Assembly with effect from today, the 28th March, 1989. I accepted his resignation.

సభా కార్యక్రమము

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి (కొవ్వూరు):- ఈరోజు చేనేత పరిశ్రమ ఆర్థిక సంక్షోభంలో ఉండి ఆకలిచావులు, ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భంలో 5000 మంది చేనేత కార్మికులు సంతకములతో పది కారణాలతో ఈ శాసనసభకు మీ అనుమతితో సమర్పిస్తున్నాను.

Under Rule 144, I present a petition signed by 5,000 Weavers belonging to the Districts of East Godavari, Srikakulam, West Godavari, Vizianagaram, Krishna, Guntur, Prakasam, Visakhapatnam, Nellore, Cuddapah and Kurnool regarding fulfilling the barest minimum needs and demands of the Weavers in Andhra Pradesh." (The Petition was then presented to Mr. Speaker)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

15-3-89వ తేదీనుండి వాయిదాపడిన ప్రశ్న

మహబూబ్‌నగర్ సహకార కేంద్రబ్యాంకుచే సొసైటీలకు ఋణాల మంజూరు

176–

*10385 – సర్వశ్రీ జె· చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి), కె· వెంకటరావు (మల్లేశ్వరం), డి·కె· సమరసింహారెడ్డి, డి· శ్రీపాదరావు:– సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లాసహకార కేంద్రబ్యాంకు అధ్యక్షుడు కొన్ని సొసైటీలకు వాటి శక్తికి మించిన ఋణాలను మంజూరుచేసిన విషయం వాస్తవమేనా;

(అ) ఐనచో, అందుకు కారణాలెవ్వి?

సహకార శాఖామంత్రి (శ్రీ జి· సూర్యారావు):– అధ్యక్షా, లోగడ ఇచ్చిన ఈ 9·50 ప్రశ్నకు ఉపప్రశ్న వేసిన సందర్భంలో సమాచారాన్ని సమర్పించడం జరిగింది· ఈ క్వశ్చన్ ఉ· మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించింది· గౌరవ సభ్యులు అడిగిన దానికి సమాధానం చెబుతానని మనవిచేస్తున్నాను·

(శ్రీ కె· ఎర్రన్నాయుడుగారు అధ్యక్షస్థానములో ఉన్నారు)·

శ్రీ జె· చిత్తరంజన్‌దాస్:– అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులగురించి నిన్ననే ఈ సభలో చర్చించుకొన్నాం· మళ్ళీ మళ్ళీ వారి అవినీతిగురించి మాట్లాడవలసి వస్తోంది· వారికి ఏమైనా మహబూబ్‌నగర్ జిల్లాను కాంట్రాక్టుకు ఇచ్చారా అన్నట్లు ఉంది· ఎన్నో కాంట్రాక్టులు చేసి సంపాదించిన వారికి ఇది కూడా కాంట్రాక్టుకు ఇచ్చారా? నిన్నకూడా వారు కోఆపరేటివ్ బ్యాంకులో పవర్ అండ్ మనీని ఏవిధంగా మిస్‌యూజ్ చేశారో చెప్పాము· ఇతర దేశాలకు లేబర్‌ను పంపించే కార్యక్రమంలో ఏవిధంగా కోఆపరేటివ్ బ్యాంకుయొక్క కార్లను, ఫోన్లను, డబ్బును దుర్వినియోగ పరచారో చెప్పాము· నిన్న ముఖ్యమంత్రిగారు సభలో లేకపోవడం విచారకరం· ఈరోజైనా పినాలని కోరుతున్నాను· ఆయన జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు, ఆయన ఇష్టం వచ్చినవారికి· ఇష్టం వచ్చిన సొసైటీలకు ఏవిధంగా డబ్బు ఇచ్చారో కొన్ని వివరాలు మాత్రమే చెపుతాను· 1987-88 మరియు 1988-89లో స్వల్పకాలిక రుణాలను ఏవిధంగా ఇచ్చారో చూడండి· దేవరకిదిరలో రు 1 కోటి 16 లక్షలచ్చిన ఇస్తే కొడంగల్‌లో రు·33 లక్షలు ఇచ్చారు· షాద్‌నగర్‌లో 54 లక్షలు ఇచ్చారు· ఇక ఆయన స్వంతం ఊరు

కాబట్టి మిడ్జిల్‌లో ఒకే సొసైటీకి 2 కోట్లు ఇచ్చారు. ఇంకా పోస్ట్‌కానివి వున్నాయి. ఇక ఆలంపూర్‌లో ఒకే ఒక సొసైటీకి రు. 4 కోట్లకు పైగా ఇచ్చారు. ఇక మహేంద్రనాథ్‌గారు మినిస్టరుగా ఉండగా వారి మొత్తం నియోజకవర్గంలో అంటే అచ్చంపేట నియోజకవర్గంలో రు. 25 లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగింది. అంటే వారు మంత్రిగా వున్నప్పటికీ వారి నియోజకవర్గంలో ఇంత తక్కువ డబ్బు ఇచ్చారంటే వారు ఎంత వీక్ పొజిషన్‌లో వున్నారో తెలుస్తోంది. ఒక మంత్రిగా ఉండి వారు రెండు సంవత్సరాలలో వారి నియోజకవర్గంలో క్యాప్‌లోన్స్ ఇప్పించగలిగింది రు. 25 లక్షలు మాత్రమే ఇక వారి మంత్రి పదవిపోయిన తరువాత వారి పొజిషన్ ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలి. లోన్స్ ఒక తాలూకాకు రు. 4 కోట్లు ఇచ్చి, ఇంకో రు. 8 కోట్లు ఆలంపూర్‌కు ఇస్తే మిడ్జిల్‌లోని ఒకే సొసైటీకి రు. 3 కోట్లకు పైగా ఇచ్చి, అచ్చంపేట నియోజకవర్గం మొత్తానికి రు. 25 లక్షలు మాత్రం ఇస్తే క్యాప్‌లోన్స్ ఏవిధంగా ఇచ్చారో ఆలోచించాలని కోరుతున్నాను. ఇక మరోవిషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఇక బినామీ పేర్లతో లోన్స్ ఇచ్చారు. ఛైర్మన్‌గారి స్వంతగ్రామమైన మిడ్జిల్‌లో బినామీ పేర్లతో 4 లక్షల రూపాయలు లోన్స్ ఇచ్చారు. కాబట్టి దీనిపై ఎంక్వయిరీ చేయించవలసిన అవసరం ఉంది. గత 25 సంవత్సరాలుగా జిల్లాలో ఒక్కొక్క సొసైటీలో లక్షలాది రూపాయల లోన్స్ తీసుకొని ఎగనామం పెట్టినట్లు తెలుస్తున్నది. ఈ ఛైర్మన్‌గారు బుడాన్ పల్లిలో సొసైటీకి సెక్రటరీగా ఉండి ఆ సొసైటీకి 65 వేల రూపాయలవరకు బకాయిలు వున్నాయని నోటీసులుకూడా ఇవ్వడం జరిగింది. దానిని ప్రక్కకుపెట్టి ఆ బ్యాంకు స్టార్ట్ చేసినప్పటినుంచి ఇప్పటివరకు వున్న రికార్డ్స్ అన్నింటినీ అమ్మివేయడం జరిగింది. రికార్డ్స్ ఏవిధంగా అమ్మివేసారో ఒక్కసారి ఆలోచనచేయాలి. ఇకపోతే ఈనాడు ఎగ్రికల్చరల్ బోర్‌వెల్స్ వేస్తున్నారు. ఒక ఫీట్‌కు 30, 32 రూపాయల చొప్పున డబ్బు తీసుకొని బోర్‌వెల్స్ వేస్తుంటే కోఆపరేటివ్ బ్యాంకువారు ఫీట్‌కు 65 రూపాయల చొప్పున ఇస్తున్నారు.

ఛైర్మన్:– స్పీచ్ ఇవ్వకండి, క్వశ్చన్ వేయండి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– బోర్‌వెల్స్ 50, 60 ఫీట్ల లోతువరకు వేసి 200 ఫీట్ల లోతు వేసినట్లు బిల్స్ క్లెయిమ్ చేస్తున్నారు. ఇక ట్రాక్టర్ల విషయం చూస్తే ఒక తాలూకాలో ఒక్క ట్రాక్టర్‌కూడా లేదు, ఒక తాలూకాకు 50 ట్రాక్టర్లు ఉన్నాయి. ఇలా వారు వ్యాపారం చేసుకొనడానికి ప్రభుత్వం కల్పించిన సౌకర్యం ఉంది. బినామీ సొసైటీల పేర్లతో, బినామీ పేర్లతో లక్షలాది రూపాయలు దుర్వినియోగం జరిగింది. వీటన్నింటిని గురించి ఎంక్వయిరీ చేయడానికి ఒక కమీషన్‌ను ఏర్పాటుచేయండి ఒక ఐ.ఏ.ఎస్. ఆఫీసరును నియమించి లేదా హౌజ్ కమిటీని వేసి ఎంక్వయిరీ జరిపించాలని మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి సూర్యారావు:– అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో 166 సొసైటీలు ఉన్నాయి. 1988-89 సంవత్సరంలో ఖరీఫ్ సీజన్‌లో 166 సొసైటీలకు అప్పులు ఇవ్వడం జరిగింది. ఏ సొసైటీగాని అప్పులు ఇచ్చేటప్పుడు అక్కడవున్న రిజర్వ్‌ఫండ్ లేక షేర్‌కేపిటల్‌కు 25 రెట్లు అప్పు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా కేంద్ర సహకారబ్యాంకు కూడా అక్కడవున్న రిజర్వ్ ఫండ్ లేదా షేర్ కేపిటల్‌కు 25 రెట్లు లోన్స్ ఇవ్వడం జరుగుతుంది.

అయితే గౌరవసభ్యులు ఆర్థికనోమతకు మించి అప్పులు ఇవ్వడం జరిగిందని నా దృష్టికి తెచ్చారు· అలాంటిది జరగలేదని మనవిచేస్తున్నాను· వారు నిర్దిష్టంగా కొన్ని సొసైటీల గురించి తెలియజేశారు· వాటిపై తప్పకుండా విచారణ జరిపించి బాధ్యులైనవారిపై చర్య తీసుకొనే ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను·

శ్రీ డి కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యుడు వేసిన ప్రశ్నకు మంత్రిగారు ఇచ్చిన వివరణ తృప్తికరంగా లేదు· ఎందుకంటే వారు ఇచ్చిన వివరాల ప్రకారం ఒక్క సంవత్సరంలో రు· 12 కోట్లు, ఇంకో సంవత్సరం రు· 14 కోట్లు పంపిణీ చేశారు· ఎలాంటి గ్రౌండ్‌లెన్స్ లేకుండా వారి ఇష్టం వచ్చినట్లు చేశారు· తమకు కావలసిన చోట ఎలా ఇచ్చారు· 'దీని భావమేమి తిరుమలేశ' అని ప్రశ్నించే విధంగా చెప్పారు ఆ ప్రెసిడెంట్స్, ఆ వైస్–ప్రెసిడెంట్లకు సంబంధించిన సొసైటీల విషయం పరిశీలనచేస్తే తెలుస్తుంది· ఇది మహబూబ్‌నగర్‌జిల్లా అంతటా తెలిసిన వాస్తవమే· ఎలా అవకతవకలు చేస్తున్నారో చెపుతాను· వారు మిడ్డిల్ సొసైటీగురించి, ఇతర సొసైటీల గురించి చెప్పారు· ఏ పద్ధతిలో ఆ కోఆపరేటివ్ బ్యాంక్ వైస్–ప్రెసిడెంట్ పేరో చెపుతాను· ఉదాహరణకు 76 సర్వేనెంబరుపై ఇదివరకే లోన్ తీసుకొనివుంటే అదే సర్వే నెంబరుపై మళ్లీ లోన్ తీసుకొనే వీలులేదు కాబట్టి 76–ఎ అనే నెంబరు వేసి లోన్ తీసుకోవడం జరుగుతోంది· ఈ పద్ధతిలో కొఆపరేటివ్ బ్యాంకులో లక్షలాది రూపాయల దుర్వినియోగం జరిగింది· ఇది ఒక్క సంఘటన మాత్రమే· ఇలాంటివి ఎన్నోవున్నాయి· అన్నీ చెపుతూపోతే ఉపన్యాసం ఇస్తున్నారంటారు· రు· 12 కోట్లు, రు· 14 కోట్లు పంపిణీ వ్యవహారంలో జరిగిన అవకతవకలు, ట్రాక్టర్ల వ్యవహారం, బోర్లు వేయడం జరిగిన అవకతవకలు జరిగాయి· ఫీట్ రు· 30లకు వేసే బోర్లీకు రు· 60ల చొప్పున వసూలుచేసారు· ఇలా ఎంత మంది చేతులు మారుతున్నాయో చెప్పాలి·

Let him empower the Registrar to immediately conduct an enquiry into the affairs of this Bank. Let him make a statement positively. ఇక్కడికిక్కడే వారిని ఫ్రెండింగ్ ఇవ్వమనడంలేదు·· ఎంక్వయిరీ చేయించి వాస్తవాలు బయట పెట్టండి· చిన్నవాడైనా, పెద్దవాడైనా తప్పు బయటపెట్టి, తగు చర్య తీసుకొనడానికి ఏమి ఆలోచిస్తున్నారో చెప్పాలని మనవిచేస్తున్నాను·

శ్రీ జి· సూర్యారావు:– అధ్యక్షా, ఒకసంవత్సరం 12 కోట్లు, మరో సంవత్సరం 10·00
14 కోట్లు యీరకంగా ఋణాలు ఇస్తే చాలా దొరపాటున్లు జరిగాయని అన్నారు· అక్కడున్న ఉ·
గ్రామస్థాయిలో సొసైటీగాని, జిల్లాస్థాయిలో ఉన్నటువంటి జిల్లా సెంట్రల్‌బ్యాంకుగాని, రాష్ట్రస్థాయిలో రాష్ట్రసహకార బ్యాంకుగాని రిజర్వు ఫండుగాని, షేర్‌క్యాపిటల్ నిధుల యొక్క పరిస్థితినిబట్టి 25 రెట్లులోన్ ఇవ్వడం జరిగింది· సింగిల్‌విండో వచ్చాక షేర్ క్యాపిటల్, రిజర్వుఫండు పెరగడంవల్ల లోన్‌ఎమౌంటు ఎక్కువ ఇవ్వడం జరిగింది· ఇచ్చిన ఎమౌంటులో దుర్వినియోగం జరిగింది అన్నారు· శ్రీ చిత్తరంజన్‌దాసుగారు, శ్రీ డి·కె·సమర సింహారెడ్డిగారు గాని నిర్దుష్టంగా ఫలానాచోట యీరకంగా జరిగిందని ఇవాళో రేపో రిపోర్టు ఇస్తే తప్పకుండా దాన్ని బేసు చేసుకుని ఉన్నతాధికారిద్వారా వెంటనే దర్యాప్తు జరిపిస్తామని తమద్వారా మనవి చేస్తున్నాను·

(ఇంటరప్షన్)

జనరల్‌గా జిల్లాలో జరుగుతున్నటువంటి వాటిని ఒక అధికారిని పంపించి ఎంక్వయిరీ చేయడానికి 166 సొసైటీలు ఉన్నాయి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అన్నీ చేయాల్సిందే.

శ్రీ జి. సూర్యారావు:– తప్పకుండా అలాగే జరిపిస్తాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– మీడ్‌టెట్ బ్యాంపి క్రింద 6 సొసైటీలు ఉన్నాయి. ఆరు సొసైటీల్లో రు. 83 లక్షలు వారు ఇచ్చారు. మొత్తం 6సొసైటీలకు రు. 86 లక్షలు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. 1988–89లో రు.96 లక్షలు – అదనంగా 49 లక్షలు ఇచ్చారు. మోర్‌దాన్ 50 పర్సంట్. దీంట్లో ఏమి అర్థం ఉన్నది? బినామీ వ్యవహారాలు చాలా ఉన్నాయి దీంట్లో.

శ్రీ జి. సూర్యారావు:– బినామీ వ్యవహారాల్లో అఫీషియల్స్, నాన్ అఫీషియల్స్ అనేది మాకు స్పష్టంగా తెలిసిన తరువాత ఎంక్వయిరీ వేసి తప్పకుండా చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

Sri D.K. Samarasimha Reddy:– Let him make a commitment on the Floor of the House that he will get the matter enquired into by the Registrar of Co-operative Societies. చెప్పమనండి?...

శ్రీ జి. సూర్యారావు:– ఎడిషనల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్స్‌ను పంపిం ఎంక్వయిరీ చేయిస్తాము.

స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూపు సమాధానములు

20–3–1989న తేదీనుండి అదనపు ఉప ప్రశ్నలకొరకు వాయిదా వేయబడిన స్వల్పవ్యవధి ప్రశ్న

కర్నూల్, అనంతపూర్ జిల్లాల్లో సహకార కేంద్రబ్యాంకు ఋణాల బట్వాడా

180–ఎ:

11057–ఓ:– సర్వశ్రీ జి. ప్రతాపరెడ్డి (ఆళ్లగడ్డ), జె.సి. దివాకరరెడ్డి, ఆర్. వెంగారెడ్డి, యం. రామిరెడ్డి (తిరుపతి), యం.వి. మైసూరారెడ్డి, కె.రాంభూపాల్ రెడ్డి (పాణ్యం), ఆర్ రామయ్య (ఆదోని), వై.యస్. రాజశేఖరరెడ్డి, వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు).

సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

(అ) రాయలసీమ ప్రాంతంలో, ప్రత్యేకించి కర్నూలు, అనంతపూరు జిల్లాల సహకార కేంద్ర బ్యాంకులు ఎట్టి పరిమాణాలను పాటించకుండా విచక్షణారహితంగా లక్షలాది రూపాయల ఋణాలను బట్వాడా చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు బ్యాంకులకు చెందిన వాహనాలను అధికారులు తమస్వంత పనులకోసం నిత్యం దురుపయోగం చేస్తున్న విషయంకూడా వాస్తవమేనా;

(ఇ) సదరు బ్యాంకులలోని ఖాళీలను అర్హతగల, ప్రతిభావంతులైన అభ్యర్థులతో భర్తీచేయడం జరుగుతున్నదా;

(ఈ) లేనిచో, అందుకు కారణాలేవి?

శ్రీ జి సూర్యారావు:– ఇదికూడా లోగడ తమరు ఇచ్చిన ఆదేశానుసారంగా సభ్యులకు వివరాలు తెలియచేయడం జరిగింది. వారు అనుబంధ ప్రశ్నలు వేస్తే తప్పకుండా జవాబు చెపుతాను. దానిమీద కూడా గౌరవసభ్యులకు తమద్వారా రిపోర్టు ఇవ్వడం జరిగింది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:– ఆన్సర్ ఇవ్వండి.

శ్రీ జి. సూర్యారావు:– పోయినవారము ఆన్సర్ చేశాను. పూర్తివివరాలు 4 జిల్లాలకు సంబంధించి ఇవ్వడం జరిగింది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:– చాలా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. చాలా చాలా అన్యాయంగా ఉంది. మాట్లాడకుంటే ఎట్లా?

శ్రీ జి. ప్రతాపరెడ్డి:– స్పీకర్ సార్. మంత్రిగారు టేబుల్‌ముందు రిపోర్టు పెట్టారని అన్నారు. మేము అడిగిన ప్రశ్న ఏమిటంటే, ఈలోన్స్ ఇవ్వడంలో ఇన్‌డిస్క్రిమినేట్‌గా ఇచ్చారు కాని వారు ఇచ్చినదాంట్లో డిస్క్రిమినేషన్ చూపారు. ఇన్‌డిస్క్రిమినేషను అనేది తెలుస్తుంది కేవలం డిమాండు – కలెక్షన్స్ అండ్ బ్యాలెన్సెస్ అనే రిపోర్టు పెడితేనే అన్ని వాస్తవాలు బయట పడడానికి అవకాశం ఉంటుంది. కాని అటువంటి రిపోర్టు పెట్టలేదు అనేది నా ఆరోపణ. ఎందుకంటే, దీంట్లో కేవలం అధికారులు దురుద్దేశపూర్వకంగా బయటపడకూడదనే అభిప్రాయంతో వారు యీ రిపోర్టు తప్పుడు సమాచారం అంటే కేవలం డిస్‌బర్స్‌మెంటు మాత్రమే సభముందు పెట్టడం జరిగింది. అయినప్పటికీ మాకు తెలిసినటువంటి సమాచారాన్ని యీ సందర్భంగా సభ దృష్టికి తెస్తున్నాను. ఈ రిపోర్టులోకూడా కొన్ని రబీలోన్స్ ఇచ్చారు. రబీ లోన్స్‌లో నాన్ ఇరిగేటెడ్ ఏరియాలో ఇవ్వడం జరిగింది. వాటిని మీ దృష్టికి తెస్తున్నాను. ఒకసారి మంత్రిగారు చూసుకోవాలని కోరుతున్నాను. సీరియల్ నెంబరు 99, దోన్‌ప్రాంతంలో 1987-88లో రబీలోన్ ఇవ్వడం జరిగింది. వంద నెంబరుకు – 107 నెంబరుకు కంబాలపాడు, 108 కృష్ణగిరి, 126 బోల్‌కుంటాల, 130 రుద్రవరం, 172 నర్సాపూర్, 178 మద్దూరు, 177 ఆర్ కృష్ణపురం, 175 ఓబులపాలెం, 159 హన్మత్‌కుంటాల వీటన్నిటిలో కూడా నాన్ ఇరిగేటెడ్ ఏరియాలలో రబీలోన్స్ ఇవ్వడం జరిగింది. అంటే అక్కడ ఏవిధంగా నీరులేకుండా ఉండి కూడా అక్కడ లోన్స్ ఏవిధంగా ఇచ్చారనేది మొదటి ప్రశ్న. పోతే, యీ లోన్స్ ఇవ్వడంలో డిస్క్రిమినేషన్ చూపారు అనంతపూర్‌లో కొన్నిచోట్ల లోనింగ్ పాలసీ ఏదీ అబ్జర్వు చేయకుండా 75–100 పర్సెంటు రికవరీ ఉంటే వాటికి దాదాపు డబుల్ ఎమౌంటు ఇవ్వవలసి ఉండగా అట్లా ఇవ్వకుండా ఉండడం జరిగింది. 132 నెంబరు, గోవిందపల్లి, 98 పర్సెంట్ పే చేశారు కాని వారికి లోన్ ఇవ్వడం లేదు అదేవిధంగా, పగడాల 81 నెంబరు దీంట్లో వీరికి కూడా 3 96 బకాయి ఉంటే మొత్తం పే చేశారు 100 పర్సెంట్ పే చేయడం జరిగింది. గాని వారికి మళ్లీ లోన్స్ ఇవ్వలేదు ఇది రెండవది - వెహికల్స్ మిస్‌యూజ్ అనేది కూడా ఉన్నది దీనిలో లాగ్‌బుక్స్ వెరిఫై చేస్తే వాస్తవాలు

బయటపడతాయి. ముఖ్యంగా యీ కర్నూలు జిల్లాకు సంబంధించి డిస్ట్రిక్ట్ ఛైర్మెన్ ఇష్టానుసారంగా 3 పెహికల్స్‌ను సొంతంగా వాడుకుంటున్నారు. దానికి సంబంధించిన లాగ్‌బుక్స్ పెరిఫై చేయాలని చెప్పితే, దానికి ఇంత టైం ఇవ్వడం జరిగింది. లాగ్‌బుక్ టాంపర్ చేశారు. హోటల్ రవిప్రకాష్‌లో కూర్చుని వారం, పది రోజులు కుస్తీ పట్టి లాగ్‌బుక్‌ను కొత్తగా రాశారు. ఆ ఆరోపణ నేను ఖచ్చితంగా చేస్తున్నాను. ఇప్పుడు మళ్ళీ టైమ్‌ఇస్తే వాటిని కూడా టాంపర్ చేసే అవకాశం ఉంటుంది కాబట్టి వెంటనే యీ ఛైర్మెన్‌గారు డ్రాచేసిన టి.ఎ బిల్లులు, డ్రైవర్ డ్రా చేసిన టి.ఎ. బిల్లులు, డీజిల్, పెట్రోలు బిల్లులను వెంటనే సీజ్ చేయించి వాటి లాగ్‌బుక్స్‌తో టాలీ చేస్తే తప్పకుండా బయట పడుతుంది అవిధంగా మీరు చేస్తారా? ఫైనల్‌గా ఇంకో విషయం చెప్పుతాను. కంటిన్‌జెన్సీ ఎంపోస్టులను 1978 తరువాత ఇంతవరకు పోస్టింగులు ఇవ్వలేదు. వీటి అన్నింటికి సంబంధించి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కొన్ని పోస్టింగ్స్ యివ్వడం జరిగింది. కృష్ణనగర్ బ్రాంచిలో టైపిస్టు పని చేస్తున్నాడు. సిరివేల్ బ్రాంచిలో ఒక అటెండరు పని చేస్తున్నాడు. వెలుగోడు బ్రాంచిలో యింకొక టైపిస్టు వర్క్ చేస్తున్నాడు. రామచంద్రారెడ్డి అనే డ్రైవర్ కూడా వర్క్ చేస్తున్నాడు. ఆయన ఛైర్మన్ యొక్క పెర్సనల్ మ్యాన్. అతను ఎన్నో కేసెస్‌లో యిరుక్కొని వున్నాడు. నంద్యాలలో యింకొక అటెండర్ వర్క్ చేస్తున్నాడు. వీటన్నింటి విషయంలో సమాధానం కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు:– అధ్యక్షా, నాన్ యిరిగేటెడ్ ఏరియాలో లోన్సు యిచ్చారని అన్నారు. అది బహుశా నాన్ యిరిగేటెడ్ ఏరియాగా నోటిఫై అయినప్పటికీ, పోయిన సంవత్సరం అక్కడ వర్షాలు బాగా కురవడంవల్ల, ముఖ్యంగా కర్నూలు, అనంతపురం ఏరియాలోవున్న రైతులనుండి తమకు లోన్సుకావాలని విపరీతంగా విన్నపాలు రావడంవల్ల, ఆ ప్రాంతంలో ఎక్కువగా లోన్సు యివ్వడం జరిగింది. అక్కడ పోయిన సీజన్‌లో వర్షపాతం ఎక్కువగా వుండడంవల్ల అక్కడి రైతులను ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశంతో లోన్స్‌యివ్వడం జరిగింది. ఒకవేళ అలా వర్షం కురవలేదు, యిరిగేటెడ్ ఏరియా కాదని నిర్ధారణ అయితే తప్పకుండా ఎందుకు లోన్సు యిచ్చారనేది ఎంక్వయిరీ చేయించి తగు చర్యలు తీసుకుంటామని తమద్వారా మనవి చేస్తున్నాను. అదేవిధంగా మన రాష్ట్రంలోని లోనింగ్ పాలసీ గురించి తమకూ తెలుసు. సింగిల్‌పిండో విధానం వచ్చాక రైతాంగమే కాకుండా, అనేకులు గ్రామంలోని పేద ప్రజానీకం, మధ్యతరగతి కుటుంబీకులు కూడా ఈ యొక్క సింగిల్ పిండో సొసైటీలద్వారా లోన్సు తీసుకొని వ్యాపారాలు మొదలైనవి చేయడానికి, ఇవి ఉపయోగపడుతున్నాయి. రాష్ట్రం అంతటా ఒకేరకమైన పాలసీతో లోన్ డిస్ట్రిబ్యూషన్ జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. జీప్స్ దుర్వినియోగం గురించి చెప్పారు. లాగ్‌బుక్స్ యివన్నీకూడా ప్రభుత్వ కస్టడీలో ఉన్నాయి. ఎంక్వయిరీ జరుగుతున్నది. 4 లాగ్‌బుక్స్ విషయంలో ఎంక్వయిరీ చేయడం జరిగింది. మిగతా ఎంక్వయిరీ జరుగుతున్నది. మిస్‌యూజ్ ఏదయినా జరుగుతే యాక్షన్ తీసుకుంటామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేయడం జరిగింది. వారు నిర్దుష్టమైన ఆరోపణలు చేస్తే తప్పకుండా విచారణ జరిపించి, అక్కడ అధికారులపైన తగు చర్య తీసుకోవడానికి వెనుకాడమని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. ప్రతాపరెడ్డి:– అధ్యక్షా, వర్షాలు అధికంగా పడ్డాయని మంత్రిగారు అంటున్నారు. సెప్టెంబర్ తరువాత దాదాపు రాష్ట్రంలో ఎక్కడా వర్షాలు పడలేదు. ఈ

విషయం మరచిపోయి, మంత్రిగారు మాట్లాడుతున్నారు. రబీ సీజన్ డిసెంబర్ తరువాత జనవరి నుండి మొదలవుతుంది. రబీ లోన్స్‌ను జనవరి, ఫిబ్రవరిలలో యివ్వడం జరగుతున్నది. మంత్రిగారు ఎక్కడి ఊర్వ్వలోకంలో వున్నారో నాకు అర్థంకావడం లేదు. వర్షాలు సెప్టెంబరు తరువాత రాలేదు. ఈ విషయం గురించి ఎన్నోసార్లు యిక్కడ చర్చించడం కూడా జరిగింది. లాగ్‌బుక్స్ ట్యాంపర్‌చేసిన విషయం వారు చెప్పలేదు. కంటిన్‌జెన్సీ పోస్టులను 1987 తరువాత యివ్వలేదని వారు చెప్పారు. యిచ్చారు అని నేను స్పెసిఫిక్‌గా చెప్పినా వారు సమాధానం చెప్పలేదు.

శ్రీ జీ. సూర్యారావు:– అధ్యక్షా, 1987వ సంవత్సరంలో రిజిస్ట్రార్‌గారు ఈ రాష్ట్రంలో వున్న సొసైటీల విషయంలో, సెంట్రల్ బ్యాంకులలో సింగిల్ విండోకు సంబంధించి ఉద్యోగ నియామకాలోన్ బ్యాన్ చేయడం జరిగింది. ఎక్కడయినా ఎవరిని అయినా ఉద్యోగాలోన్ నియమించడం అంటే జరిగితే చనిపోయినవ్యక్తి కుంటుంబంలో అతని భార్యకో, కుమారునికో ఉద్యోగాలు యిచ్చిన సందర్భాలు వున్నాయి.

శ్రీ జి. ప్రతాపరెడ్డి:– అధ్యక్షా, ఈ విషయంలో నిర్దుష్టమైన దర్యాప్తు సంఘాన్ని వేయండి. హౌస్‌కమిటీ వేస్తే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయి. మేము ఎన్నో ఆరోపణలు చేశాము. వాటన్నింటినీ హౌసుకమిటీ ముందు పెడితే వెలుగులోకి వస్తాయి. అన్ని కుంభకోణాలూ బయట పడతాయి.

డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డి:– అధ్యక్షా, గవర్నమెంటు ఇచ్చిన రిపోర్టులు, బ్యాంకుయొక్క అడ్మినిస్ట్రేషన్ వారు యిచ్చిన రిపోర్టులూ వున్నాయి. వీళ్ళెనంతవరకు మసిపూసి మారేడుకాయను చేయాలని ప్రయత్నం చేసిన తరువాత వచ్చిన రిపోర్టులు యివి. వీటిలో గ్లేరింగ్‌గా చాలా అన్యాయాలు కనబడుతున్నాయి. దయచేసి మంత్రిగారిని చూసుకోమని చెప్పండి. కడప జిల్లాకు సంబంధించి బద్వేలు బ్రాంచిలో పోరుమామిళ్ల, చెర్లోపల్లి అని రెండు బ్రాంచెస్ వున్నాయి. బద్వేలు బ్రాంచిలో పోరుమామిళ్ల, చెర్లోపల్లి, అక్కడ రెండు సొసైటీలు ఉన్నాయి. ఈ రెండు సొసైటీలూ కాంగ్రెసు పార్టీకి చెందిన వారివి. ఈ రెండు సొసైటీలకు సంబంధించి ఎంతో గ్లేరింగ్‌గా యిర్రెగ్యులారిటీస్ కనబడుతున్నాయి. పోరుమామిళ్ల, సొసైటీకి 1987–88లో ఖరీఫ్ సీజన్‌లో కేవలం రూ.2.32 లక్షలు యిచ్చారు. మిగిలిన ఏరకమైన లోన్నుకూడా యివ్వలేదు. 1988–89లో మొత్తం సొసైటీకే ఏ విధమైన లోన్నూ యివ్వలేదు. చెర్లోపల్లి సొసైటీ విషయంలో 1987–88లో ఏమీ లోన్ను యివ్వలేదు. 1988–89లో కూడా ఏమీ యివ్వలేదు. దీన్నిబట్టి కొన్ని సొసైటీల విషయంలో టోటల్ డిస్క్రిమినేషన్ చూపిస్తున్నట్లుగా కనబడుతోంది ఏ కొంచెంకూడా వాటికి ఫైనాన్సియల్‌గా చేయవలసిన విధంగా హెల్ప్ చేయడం లేదు. దీనికి కారణం ఏమిటి? తెలుగుదేశం పార్టీకి చెందిన సొసైటీలు ఏవయితే వున్నాయో, వాటిలో అవసరం వున్నా, అవసరం లేకున్నా, అడిగినా, అడగకపోయినా యిష్టం వచ్చినట్లు లోన్ను యిస్తున్నారు. ఎప్పుడో 10 సంవత్సరాల క్రితం బావి వున్నప్పటికీ, మరలా బావిలోన్ యిస్తూ, ఈ విధంగా పూర్తి డిస్క్రిమినేషన్ చూపిస్తున్నారు. ఇష్టంవున్న చోట యిస్తున్నారు ఇష్టంలేని చోట యివ్వడం లేదు. బినామీ లోన్స్ లెక్కే తేలడం లేదు. సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంటుగారికి తెలుగుదేశం పార్టీకి యివ్వడానికి ఒక కోటా వుంది స్వంతంకోసం సంపాదించుకోవడానికి, కమీషన్ కొరకు రెండవ కోటా వుంది. కాంగ్రెస్ పార్టీవారికి సంబంధించిన సొసైటీలకు ఏ కొంచెం కూడా లోన్ను యివ్వకూడదని

ఖచ్చితంగా నిర్దేశించారని చెబుతున్నారు. ఈ విధంగా చెబుతూపోతుంటే రోజంతా చెప్పినా సమయం చాలదు. దీనిగురించి హౌస్‌కమిటీ అయినా వేయండి. లేదా సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌తో కూడిన కమిటీవేసి విచారణ జరిపించండి. వీటికి నార్మ్స్‌ఫాలో కావలసిన అవసరం వుందా, లేదా, ఎక్కడ ఏ లోన్ ఎంత యివ్వాలి? దయచేసి చెప్పాలి. తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి. ప్రెసిడెంటు అయిన సొసైటీలో, కాంగ్రెసు పార్టీకి చెందిన బెనిఫిషరీస్, రైతులదగ్గరనుంచి అప్లికేషన్సు కూడా రిసీవ్ చేసుకునే పరిస్థితి కనబడడం లేదు. అసలు వారికి అప్లికేషన్స్ యివ్వడం లేదు. అప్లికేషన్స్ ఫిలప్‌చేసి యివ్వడానికిగాను అడిగితే, అసలు అప్లికేషన్స్ లేవని అంటున్నారు. కేవలం పచ్చగుడ్డల పార్టీ వారికోసమే బ్యాంకును ఉన్నాయా, పచ్చగుడ్డల వారికోసమే సొసైటీస్ వున్నాయా అనేది చెప్పవలసిన అవసరం వుంది. మీరు కాదంటే అవును అను ఋజువు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మంత్రిగారికి నిజంగా ప్రజాస్వామ్యం అంటే ఏ కొంచెం అయినా నమ్మకంవుంటే జవాబు చెప్పమనండి. పాపం ఆయన ఏమి చేస్తాడు? ఏదయినా చేయాలంటే వారి నాయకుడు రావాలో, ఏమో నేను స్వయం ప్రతిపత్తి, కలిగిన మంత్రిని అని వారు ఋజువు చేసుకోవాలంటే, ప్రజాస్వామ్యం నాలుగు కాళ్లమీద నడుస్తుంది అని అనిపించుకోవాలంటే ఖచ్చితంగా ఈరోజు ఏదో ఒక కమిటీకి ఒప్పుకొని తీరాలి. హౌస్ కమిటీ అయినా సరే, పచ్చగుడ్డల ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ కాకుండా, సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ అయినా సరే, వేసి ఎంక్వయిరీ చేయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు:– అధ్యక్షా, కడప జిల్లాలో మొత్తం 112 సొసైటీలు వున్నాయి. ఆ యొక్క 112 సొసైటీలకుగాను వారు చెప్పినటువంటి రెండు సొసైటీలకు లోన్సు యివ్వనిమాట వాస్తవమే. కానీ అక్కడ కేవలం పచ్చచొక్కాలు తొడుక్కున్న వారికి మాత్రమే లోన్సు యిస్తున్నమాట వాస్తవం కాదు. 112 సొసైటీలకుగాను 110 సొసైటీలలో, అక్కడ లోన్సు యిచ్చి రైతులను, మధ్య తరగతి కుటుంబీకులను...

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి:– అధ్యక్షా, వీటిల్లో అప్లికేషన్సు కూడా యివ్వడం లేదు.

శ్రీ జి. సూర్యారావు:– 110 సొసైటీలకు లోన్సు యిచ్చి రైతాంగాన్ని ఆదుకుంటున్న విషయం తమద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. పోరుమామిళ్ల, బెర్లోపల్లి ఈ రెండు గ్రామాలలోవున్న గ్రామస్థాయి సొసైటీలలో, ముందుగా రిజల్యూషన్ పాస్‌చేసి, అక్కడవున్న సెంట్రల్ బ్యాంకుకు పంపించవలసి వుంటుంది. నిర్ణీత సమయంలో రిజల్యూషన్ పాస్ చేయకపోవడంవల్ల....

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి:– కరెక్టుగా టైముకు అప్లికేషన్సు పంపించారు. అంతకుముందు కట్టవలసిన బాకీలను కట్టారు. అన్ని రకాలుగా చేయవలసిన కార్యక్రమాలు పూర్తిచేశారు. అయినప్పటికీ టోటల్ డిస్క్రిమినేషన్ చూపించారు. దీన్ని ఆపే పద్ధతి ఏమీ లేదా?

శ్రీ జి. సూర్యారావు:– పక్షపాతం ఏమీ లేదు. ఈ రెండు సొసైటీలకు కూడా రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఖచ్చితంగా లోన్స్ యిప్పించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ యం· బాగారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు చిత్తూరు కడప, కర్నూలు మాత్రమే కాకుండా మొత్తం రాష్ట్రంలోవున్న కోఆపరేటివ్ డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంకుస్ పూర్తి పొలిటికల్ బయాస్‌మీద లోన్స్ శాంక్షన్ చేయడం జరుగుతోంది· కావాలంటే 10, 20, 10 ల ఎకరాలు మాసికూడా మేము యివ్వగలుగుతాము· మీరసా డిస్ట్రిక్ట్ సొసైటీలకు ఎంత అప్పులు ఇస్తున్నారంటే, కొన్ని సొసైటీల లిమ్ము పెడదామని కూడా ఉన్నది· కానీ పెట్టలేదు· కొన్ని సొసైటీలలో అప్లికేషన్ పెడితే, బేరింగ్ లిమిట్ లేదని, కొత్త మెంబర్స్‌ని చేర్చుకోరాదని అనడం, వారికి (టి·డి·పి·కో) సంబంధించిన సొసైటీలు పరిధిలో ఇవ్వడం జరుగుతోంది· ఇది కేవలం పార్టీకోసం ఉన్న కోఆపరేటివ్ డిపార్ట్‌మెంటుగా అనిపిస్తున్నది ప్రజలకు·

శ్రీ జి· సూర్యారావు:– అధ్యక్షా, రాయలసీమలో నాలుగు జిల్లాల గురించి సభ్యులకు వివరణ ఇచ్చాను· కర్నూలు జిల్లాలో 179 సొసైటీలుంటే, కేవలం 15 సొసైటీలకే సరైన అప్లికేషన్స్ ఇన్‌స్టిట్యూషన్‌లో రాలేదు కనుక లోన్స్ ఇవ్వలేదు· కడపజిల్లాలో 112 సొసైటీలలో రెండింటికి ఇవ్వాలి· చిత్తూరు జిల్లాలో 175 సొసైటీలలో 6 సొసైటీలకు మాత్రం కొన్ని కారణాలుండడం వల్ల ఇవ్వలేదు· కర్నూలు జిల్లాలో 179 సొసైటీలుంటే, 15 సొసైటీలకు అప్లికేషన్ రాలేదు· మరొక మూడు సొసైటీలకు గోవిందపల్లి మొదలైనవి ఇవ్వలేకపోయాము· 500 సొసైటీలు గల ప్రాంతంలో కేవలం 20 లేదా 22 సొసైటీలకు మాత్రమే లోన్స్ ఇవ్వలేని పరిస్థితి ఉంది· అక్కడ గల సొసైటీలలో గల ప్రెసిడెంటు ఒక వర్గం అయితే, డైరెక్టర్స్ మరొక వర్గం ఉండి, ముగా తగాదాలతో నాకు కేటున్నాడని· దీనికి హౌస్ కమిటీ అవసరం లేదు· సింగిల్ విండో విధానం వచ్చిన తరువాత, రాయలసీమకు ఏ రకమైన సేవను అందించామో సభ్యులకు తెలిసినదే· ఎక్కడయినా లోన్ల విషయంలో పొరపాట్లు జరిగితే, వాటిని పరిష్కరించి, నా పర్సనల్ ఇన్‌వాల్వ్‌మెంట్ మీద తప్పకుండా సహకరిస్తానని మనవి చేస్తున్నాను· ఈ విషయంలో హౌస్ కమిటీ అవసరం లేదు·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు అధికారులు ఇచ్చిన సమాచారాన్ని చదువుతున్నారు· వాస్తవానికి ఈ ప్రశ్న వేసిన తరువాత అనంతపూర్‌లో అనంతపురం సెంట్రల్ బ్యాంక్ రు· 50 వేలు ఖర్చుచేసి నోట్స్ పంపారు· దీనికన్న ఇక్కడున్న మంత్రిగారికి కానీ, సభ్యులకు కానీ, అధికారులకు కానీ ఏమయినా అడ్డం అయిందా? కేవలం సింపుల్‌గా ఫిగర్స్ మాత్రం ఇచ్చారు· ఇది కాదు· సొసైటీలలో అన్యాయం జరుగుతోంది· ఫలానా సొసైటీలలో అన్యాయం జరుగుతోంది అంటే, ఈ నోట్స్ పంపారు· ప్రెసిడెంటు సొసైటీలో అధ్యక్షుడు ఒక వర్గానికి చెంది, డైరెక్టర్స్ మరొక వర్గానికి చెంది ఉండడం వల్ల, తగాదాల వల్ల, కొన్ని అప్లికేషన్స్‌కి మంజూరు చేయలేక పోయినట్లు చెప్పారు· కానీ అది తప్పు· చిన్న ఉదాహరణ చెబుతాను· తాడిపత్రి తాలూకాలో పుట్లూరు సొసైటీ ఉంది· దురదృష్టవశాత్తు ఇది కాంగ్రెస్‌వారిది· అక్కడగల మెంబర్స్, ప్రెసిడెంటు అంతా కాంగ్రెసువారే· ఏకగ్రీవంగా ఎలెక్ట్ అయిన తరువాత 38 ఎల్·టి· లోన్స్‌కి అప్లికేషన్స్ పంపారు· 191 నార్మల్ లోన్స్‌కి అప్లికేషన్స్ పంపారు· ఇప్పుడు 1989 మార్చిలో ఉన్నాము ఇప్పటికీ ఒక్క అప్లికేషన్ కూడా శాంక్షన్ చెయ్యలేదు· పెద్దపేట, వీరాపురం సొసైటీలకు సంబంధించి అన్నీ బ్లాంకెస్ ఏమీ లేదు· అస్మదీయులు ఉన్నచోట మాత్రం ఇస్తారు· అమ్ములదిన్నె అనే సొసైటీకి రు 18 లక్షల 20 వేలు ఇచ్చారు· అన్నీ బినామీ లోన్స్· ఇవన్నీ చెప్పాలంటే సమయం ఎంతైనా చాలదు· ఒక

కమిటీ వేయండి. అనంతపురం డిల్లాలో ట్రాక్టర్స్ కావాలంటే రూ. 30 వేలు డిపాజిట్ చెయ్యాలి; అని అడుగుతున్నారు.

(ఇంటరప్షన్)

ఈ రూల్ ఎక్కడుంది? నాబార్డ్ వారు రూ. 13 లక్షలు చేనేత కార్మికులకు ఎడిషినల్‌గా క్యాష్ క్రెడిట్ శాంక్షన్ చేస్తే, ఆ డబ్బు ఇవ్వకుండా ఉంచారు. క్రొత్తవారికి ఉద్యోగాలు ఇచ్చే అవసరం లేదని అంటున్నారు. మరొకవైపున గతంలో ఎల్.ఎం. బ్యాంకులలో గల స్టాఫ్‌ని తగ్గించడానికి ఆదేశాలు ఇచ్చారు.

(ఇంటరప్షన్)

సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ని పంపి; ప్రతి బ్యాంకునీ వెరిఫై చేయించాలి. లేదా హౌస్ కమిటీ అన్నా వెయ్యాలి. అభియోగం చేసిన ఎం.ఎల్.ఎ.లను కూడా కమిటీ ముందుకు పిలవాలి.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):– అధ్యక్షా, ...

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి:– అధ్యక్షా, ఆయన ఆన్సర్ చెబుతారా?

ఛైర్మన్:– ఆన్సర్ కాదు. అతడికి మాట్లాడడానికి నేను అవకాశం ఇచ్చాను.

శ్రీ ఎన్. యతిరాజారావు:– నేను ఆన్సర్ చెప్పడం లేదు. ఎస్.ఎన్.క్యు. మీద ఎవరైనా అనుమతితో మాట్లాడవచ్చు. ఎవరికయినా లోన్స్ రాకపోతే, డిస్క్రిమినేషన్ ఉంటే, దూరం చెయ్యడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. ఎవరికయినా లోన్స్.....

డా.వై.ఎస్ రాజశేఖరరెడ్డి:– వారు ఆన్సర్ ఇవ్వడం ఏమిటి?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– మంత్రిగారు చేతగానివారని చెప్పమనండి.

(ఇంటరప్షన్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– ఎస్.ఎన్.క్యు. మీద డిబేట్‌కి ఎట్లా ఎలవ్ చేశారు?

శ్రీ జి. సూర్యారావు:– అనంతపూర్‌లో 128 సొసైటీలున్నాయి. వాటిలో 2 సొసైటీలకు మాత్రం ఇన్‌పుట్స్‌లో అప్లికేషన్స్ రానందున ఇవ్వలేదు.

శ్రీ వై.సి. దివాకరరెడ్డి:– రెండు కాదు. ఇంకా ఉన్నాయి. నేను ఉదాహరణ మాత్రం చెప్పాను.

+

శ్రీ జి. సూర్యారావు:– కేవలం రెండు సొసైటీలకే ఇవ్వలేదు. ఒక సొసైటీకి 2 శాతం, ఒక సొసైటీకి 6 శాతం లోన్స్ రికవరీ ఉంది. కనుక ఎలిజిబిలిటీ లేదన్నారు. మిగతా వాటికి

ఇచ్చాము, ట్రాక్టర్స్‌కి సంబంధించి రూ· 30 వేలు డిపాజిట్ వేయాలని అడుగుతున్నారని చెప్పారు· అది కాదు· రూ· 10 వేలు డిపాజిట్ చెయ్యాలి· మరొక రూ 10 వేలు బ్యాంక్ ఎమౌంట్ పెంచడానికి ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా తీసుకోవడం జరుగుతోంది· అంతే కానీ బలవంతంగా వసూలు చేయడం లేదు

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– ఇది బలవంతంగా జరుగుతోంది· మేము ప్రూవ్ చేయగలుగుతాము·

శ్రీ సూర్యారావు:– సుమారు 5000ల సొసైటీలు ఉన్నటువంటి రాయలసీమ ప్రాంతంలో కేవలం 25 సొసైటీలలో అక్కడున్నటువంటి పాలకవర్గం వల్ల, అక్కడి ఉద్యోగులవల్ల జరిగినటువంటి నిర్లక్ష్యంవల్ల లేక అవకతవకల వల్ల అవసరాలకు లోనింగ్ ఇవ్వలేక పోతున్నాము· సుమారు 98 శాతం లోనింగ్ ఇచ్చిన పరిస్థితి మనం చూస్తున్నాము· దీనిలో ప్రత్యేకంగా హౌస్ కమిటీ అక్కరలేదు· ఎక్కడయినా ప్రత్యేకంగా తీన్న ఇబ్బందులున్నట్లయితే నాకు తెలియజేసినట్లయితే ప్రత్యేకంగా రాయలసీమ గురించి నాకు చెప్పినట్లయితే ఎక్కువగా వారికోసం నా సమయాన్ని వినియోగించి సమస్యను పరిష్కారం చేస్తానని మనవి చేస్తున్నాను·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– మొన్న మేము చెప్పాము·

ఛైర్మన్:– ఇప్పటికే 45 నిముషాలు అయింది·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– 45 నిముషాలు కాదు ఇంకా కానివ్వండి – మీరు మొన్న కూడా చెప్పాము· ఇది కోఆపరేటివ్ డిపార్టుమెంటు కాదు· స్వాహా డిపార్టుమెంట్… మొత్తం నాలుగు రకాల అరోపణలు చేసాము· డీఫాల్టర్ అయినా కానీ వాళ్ళకు సంబంధించిన వ్యక్తి అయినట్లయితే లోనింగ్ ఎక్కువ శాంక్షన్ చేసారు· ప్రతాపరెడ్డి మిగతా అందరూ కూడా చెప్పారు· పూర్తి మొత్తం కట్టినా, డీఫాల్టర్ కాకపోయినా వ్యతిరేకం అయితే కనుక వాళ్ళకు మాత్రం తక్కువ లోన్ ఇస్తున్నారు· వాళ్ళపాత… డీఫాల్టర్ అయినా కానీ ఎక్కువ లోన్ ఇస్తున్నారు· ఇటువంటి నాలుగు రకాల … చేసాము· లాంగ్ టర్మ్ లోన్స్‌లో కేవలం వాళ్ళకు సంబంధించి సెంట్రల్ బ్యాంక్ ఎఫిషియన్సీ సంతకం పెట్టి ఇస్తే తప్పించి అప్లికేషన్స్ కూడా ఇవ్వడం లేదు· మంత్రిగారు మా దగ్గర అప్లికేషన్స్ రాలేదని కాబట్టి మేము శాంక్షన్ చేయలేదనీ అంటున్నారు· కానీ ఇది నెంబర్ బుక్‌లో నుంచే ఒక ఉదాహరణగా చూపించాను· మొత్తం సెంట్రల్ బ్యాంకులో జరుగుతున్న గోలుమాలు మీద హౌస్ కమిటీ వేయాలని అడుగుతున్నాను· రికవరీ చేసినా ఇవ్వడంలేదు· రికవరీ చేయకుండానే ఊరికే చూపించిన లెక్కల మీద మేము అడుగుతున్నాము మొత్తం ఇచ్చే లోనులు కూడా అక్కడ కేవలం ఇంటరెస్టు పే చేయడం ఎక్కువ డబ్బు తీసుకురావడం జరుగుతోంది· ఏ రైతుకూ కూడా ఈ సెంట్రల్ బ్యాంక్ ఉపయోగపడడం లేదు· ఇక్కడి నుంచి పోతున్న కోట్లాది రూపాయల సిధులు పూర్తిగా బినామీ నేమ్స్‌తో రైతులకు మాత్రం లేకుండా కేవలం సొసైటీ పెసిడెంటు, సెంట్రల్ బ్యాంక్ వారు వారే పంచుకొంటున్నారు వాళ్ళ ఇష్టప్రకారం· దానిమీద తప్పకుండా హౌస్ కమిటీవేసి విచారణ జరిపించి కోట్లాది

ప్రాపాయులు నీధులు దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత మన అందరిమీద ఉంది· కాబట్టి హౌస్ కమిటీ వేయమని కోరుతున్నాము·

శ్రీ జి· సూర్యారావు:– డీఫాల్టర్సుకు తిరిగి లోన్స్ ఇచ్చే ప్రసక్తి ఉత్పన్నం కాదు· అక్కడ గ్రామ స్థాయిలో ఉన్నటువంటి పరపతి సంఘం రిజల్యూషన్ బేస్ చేసుకొని·····

ఛైర్మన్:– అటువంటివి ఉంటే స్పెసిఫిక్‌గా ఇవ్వండి·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– ఉదాహరణలు చెబుతాను సర్· జలదుర్గం లోన్ బ్రాంచ్‌లో 3 లక్షల 90 వేలు బాకీ ఉంటే ఒక్కప్పైసా కట్టలేదు· 60 శాతం కడితే గానీ డీఫాల్ట్ కాకుండా ఉండి లోన్ ఇవ్వవలసి ఉంటుంది· ఒక్క పైసా రికవరీ కాకపోయినా పూర్తిగా డీఫాల్ట్ అయినా, 4 లక్షల 60 వేల రూపాయలు ఇచ్చారు· ఇటువంటి ఉదాహరణలు చెబుతున్నాను కదా మళ్లీ ఉదాహరణలు చెప్పమంటే ఈ బుక్‌లోనుండి వెదికి అన్నీ చెబుతాను· మొత్తం రికవరీ కలెక్షన్ ఎంత అయిందో చెప్పమనండి· ఎంత లోన్ ఇవ్వింది చెప్పమనండి· మొత్తం అన్ని సొసైటీలు డీఫాల్ట్ అయినా కూడా వాళ్లవాళ్లవి ఇచ్చారు· కాని వాళ్లకు మాత్రం లోన్స్ తక్కువ ఇస్తున్నారు· ఇది వాస్తవం· మేము ఎన్నో ఉదాహరణలు చెప్పాము· హౌస్ కమిటీ ఖచ్చితంగా వేసి గోలుమాల తప్పకుండా బయటకు తీసుకు రావలసిన అవసరం ఉంది·

శ్రీ జి· సూర్యారావు:– రిజల్యూషన్ పాస్‌చేసి, లోన్ అప్లికేషన్ కనుక సెంట్రల్ బ్యాంకుకు పెట్టుకుంటే ఒకవేళ అక్కడ రాజకీయాలు చోటు చేసుకొంటే, రాజకీయ వత్తిడి వల్ల లోనింగ్ రాని పరిస్థితి ఉంటే, ఏదయినా ఆ సొసైటీఉన్న పరిస్థితులవల్ల గౌరవ అధ్యక్షుల దృష్టికి వచ్చినట్లయితే, మరలా డి సి·ఓ·గారు కనుక లోన్ అప్లికేషన్ ఫారమ్ కనుక ఇచ్చినట్లయితే లోన్ ఇస్తున్నారన్న విషయాన్ని గౌరవ సభ్యులు కూడా కొన్నికొన్ని తీసుకు వచ్చినప్పుడు – ఒకటో, రెండో నిర్దుష్టమయిన విషయాలు జరుగుతున్నాయి – వాటి మీద ఎంక్వయిరీ చేయించి అలాంటి పొరపాట్లు ఉత్పన్నం కాకుండా చర్య తీసుకొంటానని మనవి చేస్తున్నాను·

శ్రీ ఎం· బాగారెడ్డి:– ఇది చాలా సీరియస్ ఇష్యూ· మంత్రిగారు ఏదయినా ఉంటే, వారి నోటీసుకి తెస్తే నేను సరి చేస్తాను అన్నారు· ఒకటీ, రెండూ ఉంటే మరి తెస్తే సరి పోయేది· ఈ మొత్తం రాష్ట్రంలో వందలాది, వేలాది కేస్‌లున్నాయి· నా నియోజక వర్గంలో చెప్పాలంటే 7 సొసైటీలున్నాయి· క్లియర్ చేసిన తరువాత లోన్ దొరకనటువంటి మంత్రి గారు వెరిఫై చేసుకోవాలి· రాయకోడు, ఏడాకులపల్లి సొసైటీ కూడా తిరిగి కలక్షన్ చేసిన తరువాత కూడా లోన్ అప్లికేషన్ పంపితే లోన్ శాంక్షన్ కాకుండా ఉండి మిగతా సొసైటీలకు అవుతున్నాయి· అందరికీ ఒకటే రూల్స్, లా ఉండవలసిన అవసరం ఉంది· కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు డిస్‌క్రిషన్ యూజ్ చేసి అధికారాలు దుర్వినియోగం చేస్తున్నారు· సీనియర్ ఆఫీసర్‌ని లేక హౌస్ కమిటీ అయినా వేస్తేనే ఈ ఇబ్బంది పోతుంది· లేకపోతే అనవసరంగా ఈ టెన్షన్ వేస్ట్ చేసినట్లు అవుతుంది·

శ్రీ జి· సూర్యారావు:– రాష్ట్రం మొత్తం మీద 5 వేల సొసైటీలున్నాయి· ఆ యా నియోజక వర్గాలకు సంబంధించి 100, 150 ఉంటే దానిలో రెండు, మూడు సొసైటీలు ఈ

విధంగా ఉంటే అక్కడ సంబంధించిన అధికారులున్నారు· వారి ద్వారా అవసరం అయితే తగిన చర్యలు తీసుకొంటామని తమరి ద్వారా మనవిచేస్తున్నాను·

శ్రీ ఎం· భాగారెడ్డి:– నా నియోజకవర్గంలో 13 సొసైటీలలో 7 సొసైటీలకు·····

(కాంగ్రెసు సభ్యులంతాలేచి నిలబడినారు)

డాక్టర్ వై·ఎస్· రాజశేఖరరెడ్డి.– అంతా అన్యాయంగా ఉంది·

శ్రీ జి· సూర్యారావు:– బినామీ లోన్స్ గురించి ఎవరయినా·····

(Interruptions)

(At this stage Sri R. Chenga Reddy and Sri K. Ramnhupal Reddy went to the Chairman and started showing some papers.)

Chairman:– This is not the way. You please go. మీరు మీ స్థానాలకు వెళ్లండి· ఇక్కడకు రావడం ఏమిటి? అక్కడి నుంచే అడగవచ్చు కదా? చెంగారెడ్డి గారూ మీరు సీనియర్ సభ్యులు· ప్రతిసారీ ఇక్కడకు రావడం ఏమిటీ? అక్కడి నుండే మాట్లాడండి·

శ్రీ జి· సూర్యారావు:– 5 జిల్లాలకు సంబంధించిన డి·సి·ఓ·లు ఉన్నారు· వారి ద్వారా···

శ్రీ జి· ప్రతాపరెడ్డి:– డి·సి·ఓ·ల వల్ల ఉపయోగం లేదు·

(At this stage Sarvasri Dr.Y.S. Rajasekhara Reddy, Sri G. Pratap Reddy and J.C. Diwakar Reddy came forward from their seats and started demanding for appointment of the House Committee)

శ్రీ జి· సూర్యారావు:– 5 జిల్లాలకు సంబంధించి ఇప్పుడు మా దృష్టికి తీసుకురావడం జరిగింది· 5 జిల్లాలకు సంబంధించి డి·సి·ఓ·లు ఉన్నారు· వారి ద్వారా ఎంక్వయిరీ చేయించి·····

(అంతరాయం)

ఇప్పుడు తమకు తెలుసు· అక్కడ లోనింగ్ విషయంలో కూడా అప్లికేషన్స్ వచ్చిన 15 రోజులలో నిర్దిష్టంగా ఆ సొసైటీలకు లోన్స్ శాంక్షన్ చేయడానికి నిర్దిష్టమయిన ఆదేశాలు డి·సి·ఓ·లకు జారీచేయడం జరిగింది·

శ్రీ జి· ప్రతాపరెడ్డి:– హైకోర్టు డైరెక్షన్ ఇవ్వింది చెప్పాము·

శ్రీ పి· జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):– హౌస్ కమిటీ వేయండి·

(అంతరాయం)

శ్రీ సి· ఆనందరావు.– అధ్యక్షా, ఈ రకంగా ఉన్నటువంటి పరిస్థితులలో అలా అల్లరి చేసేది ఏమిటి? కూర్చోండి· సప్లమెంటరీస్ అడిగి ఇన్ఫర్మేషన్ తీసుకోండి· వారు చెప్పింది వినకపోతే మీకు ఇన్ఫర్మేషన్ ఎట్లావస్తుంది?

శ్రీ సి· నర్సిరెడ్డి (మఖ్తల్):– అధ్యక్షా·····

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– విషయాన్ని డైవర్టు చేస్తున్నారు నర్సిరెడ్డిగారు· వారు ఈ విషయానికి సంబంధించి ఏమీ చెప్పరు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, నేను ఒక విషయం చెప్పదలచుకొన్నాను· డైవర్ట్ చేయవలసిన అవసరం నాకులేదు·

శ్రీ జి· సూర్యారావు:– రాయలసీమలో 4 జిల్లాలలో ఒక్కొక్క జిల్లాకు 2,3,5,10 వుండవచ్చు·

(అంతరాయం)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, న్యాయశాఖామాత్యులు ఇదివరకే కోఆపరేటివ్ సొసైటీస్ మీద ఏదయినా మిస్ అప్రాప్రియేషన్ జరిగితే దానిమీద కాంప్రెహెన్సివ్ లా తీసుకు రావడం సత్వరమే చర్యలు తీసుకొనే విధంగా అమౌంటు రికవరీ చేయడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు· మంత్రిగారికి మనవిచేసేది ఏమంటే అదే విధంగా హౌస్ కమిటీ కూడా జనరల్‌గా వీటికి అన్నిటికే పరిష్కారమార్గానికి వేయవచ్చు· లా మినిస్టర్‌గారు, అండర్ ఎగ్జామినింగ్ ది సబ్జెక్ట్·····

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మంత్రిగారు హౌస్ కమిటీ అంగీకరించడంలో ఇబ్బంది ఏమిటి? అందులో జరిగిన మిస్ అప్రాప్రియేషన్ వాటితోబాటుగా తప్పు విధంగా ఎవరికయినా ఇచ్చారా? అవకతవకలుంటే సవరించడానికి హౌస్ కమిటీ వేయండి· దానికి ఎందుకు వెనకా ముందూ అడుతున్నారో నాకు అర్థం కావడంలేదు·

శ్రీ ఎన్· ఇంద్రసేనారెడ్డి (మలకపేట):– హౌస్ కమిటీ వేయండి·

శ్రీ జి· సూర్యారావు:– గౌరవ సభ్యులకు మనవిచేసాను· ఇది ఇవ్వాళ జరిగినటువంటిది కాదు· సుమారు రెండు, మూడు సంవత్సరాలుగా జరుగుతున్న విషయం· వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ఇంచుమించు నూటికి నూరు సొసైటీలకు లోసింగ్ ఇచ్చి న్యాయంచేయడానికి ఏర్పాట్లుచేస్తాము· నావల్ల కానీ, నా సిబ్బంది వల్ల కానీ ఇబ్బందులు ఏమయినా కలిగితే వెంటనే తగిన చర్యతీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని మనవిచేస్తున్నాను· నాలుగుజిల్లాలో ఉన్నటువంటి·····

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– హౌస్ కమిటీ వేయడంవల్ల నష్టం ఏమిటి?

డాక్టర్ వై·ఎస్· రాజశేఖరరెడ్డి:– తలకాయలో ఏమయినా సరుకు ఉండి మాట్లాడుతున్నారా?

(అంతరాయం)

శ్రీ జి· సూర్యారావు:– రాయలసీమలో వున్న నాలుగు జిల్లాలకు సంబంధించిన ఒక 10·40 ఏరియా ఆఫీసరు వుంటారు· వారితో విచారణ జరిపిస్తామని మనవిచేస్తున్నాను·

డాక్టర్ వై·ఎస్· రాజశేఖరరెడ్డి:– హౌజ్ కమిటీని వేయండి·

శ్రీ జి· సూర్యారావు:– హౌజ్ కమిటీ ఎందుకు అధ్యక్షా·

శ్రీ ఎం· బాగారెడ్డి:– నా నియోజకవర్గంలో 13 సొసైటీలు వున్నాయి· ఈ 13 సొసైటీలకు 7 సొసైటీలలో లోను యివ్వడం లేదు· మెజారిటీ సొసైటీలకే లోను దొరకక పోతే – 1, 2 కేసులనే విషయం కాదు, జనరల్‌గా జరుగుతున్న విషయం కాబట్టి మంత్రి గారిని నేను కోరేదేమంటే ఫాల్స్ ప్రిస్టేజ్‌గా తీసుకోకుండా ఇది ఎవరికి నష్టం కలిగేదికాదు· కాబట్టి హౌజ్ కమిటీని వేయండి· హౌజ్ కమిటీని వేయడం వలన వారికి ఇబ్బంది వుండదు·

శ్రీ జి· సూర్యారావు:– ఫాల్స్ ప్రిస్టేజ్‌కి నేను వెళ్లడంలేదు· గౌరవ సభ్యులకు వినయంగా మనవిచేసుకొంటున్నాను· అక్కడ జిల్లా డి·సి·ఓ· వున్నారు· ఒక్కొక్క జిల్లాలో రెండేసి, మూడేసి సొసైటీలకే అన్యాయం జరిగింది· నేను విచారణ జరపించిన తరువాత దానిమీద వారికి తృప్తిగా లేకపోతే అప్పుడు నేను మరల వారు ఏ రకంగా చేయమంటే ఆ రకంగా చేస్తాను·

(ఇంటరప్షన్)

శ్రీ ఎం· బాగారెడ్డి:– మెజారిటీ కేసులు వున్నాయి·

ఛైర్మన్:– షార్ట్ నోటీస్ క్వశ్చన్ నాలుగు జిల్లాలకు సంబంధించి వేశారు· చాలా మంది సభ్యులు ఆందోళన చేశారు· ఒక ఐ·ఎ·ఎస్· ఆఫీసర్‌ను ఇక్కడ నుంచి పంపి విచారణ చేయించండి·

శ్రీ జి· సూర్యారావు:– మీరు ఆదేశిస్తే తప్పకుండా అలాగే చేస్తాను·

ఛైర్మన్:– ఐ·ఎ·ఎస్· ఆఫీసర్‌ను పంపించండి·

శ్రీ జి సూర్యారావు:– తప్పకుండా పంపిస్తాము·

ఛైర్మన్:– ఓ కె·

శ్రీ జి· సూర్యారావు:– తప్పకుండా ఈ అయిదు జిల్లాలకు సంబంధించి ఒక ఐ·ఎ·ఎస్ ఆఫీసర్‌ను·····

ఛైర్మన్.– ఈ రాయలసీమ ప్రాంతాలకు సంబంధించి ఒక ఆఫీసర్‌ను ఇక్కడి నుంచి···

(ఇంటరప్షన్)

శ్రీ జి· సూర్యారావు:– మహబూబ్‌నగర్ జిల్లాకు రాయలసీమలో నాలుగు జిల్లాలకు ఒక సీనియర్ ఆఫీసర్‌ను పంపడం జరుగుతుంది· ఇప్పటికే ఆనందరావుగారు ఒక ఐ·ఎ·ఎస్· ఆఫీసర్‌ను నియమించారు·

శ్రీ ఎం· బాగారెడ్డి:– ఒక్క రాయలసీమ జిల్లాలకే కాదు·····

ఛైర్మన్:– ఇంక ఫర్‌దర్ డిస్కషన్ దీనిమీద వద్దు· ఇక్కడనుంచి ఒక ఐ·ఎ·ఎస్· ఆఫీసర్‌ను రాయలసీమ జిల్లాలకు, మహబూబ్‌నగర్ జిల్లాలకు·····

శ్రీ ఎం· బాగారెడ్డి:– ప్రశ్న వచ్చింది కాబట్టి అన్ని డిస్ట్రిక్ట్‌ల విషయంలో····· You extend this Committee for all districts.

ఛైర్మన్:– నో, నో, క్వశ్చన్ వచ్చింది· ఎస్·ఎన్·క్యు· నాలుగు జిల్లాలకు సంబంధించినది·

(ఇంటరప్షన్)

శ్రీ ఎం· బాగారెడ్డి:– మెదక్ డిస్ట్రిక్ట్ విషయం కూడా వారి నోటీసుకు తెచ్చాను· ఇంక వేరే డిస్ట్రిక్ట్‌లు కూడా వున్నాయి· It should be extended to all the districts.

ఛైర్మన్:– నేను పర్మిషన్ ఇవ్వను·

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్· ఇంద్రసేనారెడ్డి:– మా రంగారెడ్డి ప్రాంతానికి సంబంధించి కూడా లోనులు యివ్వడంలేదు· ఆ విషయం కూడా కొంచెము చూడండి·

శ్రీ సి· ఆనందరావు:– మీరు నెక్స్ట్ క్వశ్చన్ తీసుకోండి· షార్ట్ నోటీసు క్వశ్చన్ మీదనే అంతా అడిగారు· మంత్రిగారు చెప్పవలసింది చెప్పారు· మేము అన్నట్లే జరగాలంటే ఎలా?

(ఇంటరప్షన్)

Sri M. Baga Reddy:– You were kind enough to appoint an Enquiry Officer for both the districts. You may kindly extend the same to other districts also.

(Interruption)

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– మా జిల్లాలో ·····

ఛైర్మన్:– మీ జిల్లాకు కూడా ఎంక్వయిరీ ఆఫీసర్‌ను పంపిస్తారు· విచారణ చేయిస్తామని చెప్పాము గదా· ఏమయినా వుంటే ఎంక్వయిరీ ఆఫీసర్‌కు సబ్‌మిట్ చేయండి

(Interruptions)

శ్రీ జి· సూర్యారావు:– నేను అదే మనవిచేశాను ఇప్పుడు ఏదయినా గౌరవ సభ్యులకు తెలియని విషయంకాదు· నేను ఒక విషయాన్ని·····

శ్రీ ఆర్· వెంగారెడి:– మంత్రిగారు ఏమి సమాధానం చెబుతారు?

ఛైర్మన్:– సమాధానం ఎవరు చెబుతారంటారు· మంత్రిగారు కాదా?

Sri M. Baga Reddy:– You please extend to all the districts.

ఛైర్మన్:– ఇది అందరిది సమిష్టి బాధ్యత· అందరు కోఆపరేట్ చేయాలి·

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్):– పోస్ట్‌పోన్ చేయండి·

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– ఇప్పుడు రాయలసీమలో నాలుగుజిల్లాలకు సంబంధించిన ప్రశ్న· మూడు జిల్లాలకు ప్రశ్నవేశారు చిత్తూరు జిల్లా ఏమి అన్యాయం చేసింది· అక్కడ కూడా పక్షపాతమేనా?

ఛైర్మన్:– చిత్తూరు జిల్లాకు కూడా వేశారు·

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– కంప్లయింట్స్ వచ్చి అన్ని జిల్లాలకు విచారణ జరిపిస్తామని చెప్పండి· గొడవ వుండదు·

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– మంత్రిగారు మాట్లాడుతూ వర్షాలు వచ్చిన చోటనే మేము యివ్వడం జరిగిందన్నారు· ఇప్పుడు చిత్తూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలు వున్నాయి· అవి తెలుగుదేశం వారికి కావలసిన ప్రాంతాలు నేను పేర్లు కూడా చెబుతాను· వరుగ్గాడి మండలంలో భీమవరంలో అక్కడ 40, 50 లక్షలు, ఇప్పుడు లెక్క ప్రకారం కోటి రూపాయలవరకు ఇచ్చారు· రెండవది శ్రీ కాళహస్తి మండలంలోని పాపనాయుడుపేట కూడా సుమారు 50 లక్షల రూపాయలు యిచ్చారు· అక్కడనే వర్షాలు పడ్డాయా? ఎగరగొట్టా·····

ఛైర్మన్:– ఎంక్వయిరీ ఆఫీసర్‌ను వేస్తారు· వారి ముందు సబ్‌మిట్ చేయండి·

(ఇంటరప్షన్)

శ్రీ ఆర్· వెంగారెడ్డి:– ఒకటి, రెండు సొసైటీల్లో యివ్వలేదన్నారు·

ఛైర్మన్:– సహకార మంత్రిగారు చెప్పండి·

శ్రీ జి· సూర్యారావు:– గౌరవ సభ్యులు కూర్చుంటే నేను చెబుతాను గదా?

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

NON-SUPPLY OF WATER TO TAIL LANDS UNDER TUNGABHADRA LEFT CANAL

304-

2190-Q.-Sarvasri K. Veeraiah and M.V.V. Rama Rao:- Will the Chief Minister be pleased to state:-

(a) Whether it is a fact that water is not supplied to the tail end lands under Tungabhadra Left Canal so far this year; and

(b) If so, whether provision will be made to supply water to the tail end lands?

A.-(a) The irrigation management and water regulation to the lands under Tungabhadra Left Bank Canal system which is in Karnataka State is entirely the concern of Government of Karnataka.

(b) Does not arise.

POLLUTION CONTROL SCHEME IN NELLORE THERMAL POWER STATION

305-

10393-Q.-Sri Nallapareddi Srinivasul Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) the estimated cost of the pollution control scheme in Nellore Thermal Power Station.

(b) the details of the said scheme;

(c) when will it be executed and completed?

A.-(a) Rs. 850 lakhs.

(b) The Scheme envisages dismantling existing mechanical dust collectors, supply, erection and commissioning of two Electrostatic Precipitators and associated fly ash evacuation system and disposal.

(c) Fabrication of structures and civil works are taken up. It is expected to be completed during this year 1989-90.

SUBMERSION OF LAUNCH AT NAGARJUNASAGAR

306-

10732-Q.-Sarvasri J.C. Diwakar Reddy, A. Dharma Rao, Y.S. Rajasekhara Reddy and R. Chenga Reddy:- Will the Minister for Small Scale Industries and Tourism be pleased to state:

(a) whether it is a fact that one Boat worth Rs. 15 lakhs was sunk at Nagarjunasagar.

(b) if so, the action taken to retrieve the same.

A.-(a) Yes Sir, Two Launches but not Boats, got submerged along with the punt.

(b) Action is in progress to salvage the same.

DOWRY DEATH IN GUNTUR

307-

10510-Q.-Sarvasri Mohd. Jani and R. Chenga Reddy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Smt. Nagalaxmi belonging to Guntur, Laxminarayanapuram is murdered by her husband and father-in-law on 29-6-1988 for not giving dowry; and

(b) if so, whether the culprits were apprehended and action taken so far in the case?

A.-(a) Smt. Nagalaxmi consumed pesticide and committed suicide due to harassment.

(b) A case in Cr.No. 51/88 U/s 498(A) IPC and 304(b) IPC was registered on 27-6-1988 at Peddakurpadu P.S. Her husband and in-laws were arrested and sent to remand. Case will be charged after the consultation of A.P.P.

ATTACK OF DECOITS IN MUSALIPADU VILLAGE ETC. OF NELLORE

308-

10658-Q.-Sri V. Ram Bhupal Chowdary:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Decoits attacked Musalipadu village in Yerpedu Mandal and Metikalaguda village about 25 KM. from Hyderabad and Vasavinagar, Nellore resulting in killing of a woman and looting property; and

(b) if so, the action taken to apprehend the culprits.

A.-(a) There is no dacoity in Vasavi Nagar Nellore Town resulting in the death of a woman. However, there was a dacoity in Chinthareddy Palem Donka, near to Vasavi Nagar on the intervening night of 10/11-7-88 in which 10 un-known offenders attacked the houses of Sri M.V. Narsimham and Onteru Raja Gopal Reddy and robbed away 25 Sovns, 2 wrist watches and cash Rs. 700/- all worth Rs. 50,000/-. There is no village by name Musalipadu, Yerpedu Mandal and Metukulguda village above 25 KM from Hyderabad as reported.

(b) In respect of case reported in Nellore, a case in Crime No. 309/X-419/88 u/s 395 IPC was registered in No. II town P.S. Nellore (Crimes) and investigated into. The accused Nellore Seenaiah S/o Purini, Kothapalem, Allur Mandal of Nellore District was arrested along with others and gold ornaments weighing 14 Sovns was recovered. So far gold Jewels 16 Sovns. worth Rs. 35,000/- were recovered, 3 more accused are yet to be arrested and remaining property is to be recovered. The charge was filed in the Court of IInd Addl. Judicial Ist Class Magistrate Nellore on 16-1-1989.

PAYMENT OF RENT ON GODOWNS FOR STOCK THE SUBSIDY RICE

309-

9519-Q.-Sri S. Venugopala Chary:- Will the Minister for Food and Civil Supplies be pleased to state:

(a) the number of godowns taken on rent to stock the subsidy rice during the last three years and the capacity thereof; and

(b) the percentage of accommodation actually used and the rent being paid every year for the godowns?

A.-(a) The number of godowns taken on rent stock subsidy rice by A.P. State Civil Supplies Corporation Limited and A.P. State Essential Commodities Coporation Limited during the last three years along with the capacity thereof is as follows:

A.P. State Essential Commodities Corporation Limited:

Year	Number of godowns	Capacity
1985-86	535	1.60 lakhs MTs.
1986-87	535	1.60 lakh MTs.
1987-88	535	1.60 lakh MTs.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- నేను పోయి కంప్లెయింటు చేద్దామనిచూస్తే కంప్లయింటు తీసుకున్నవారు లేరు. ఎన్నికలలో యిటువంటి పరిస్థితులు ఏర్పడినవి. జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఒక యింటికి పోతే అక్కడ ఆ యిల్లు లేదు. ఒక యింటిలో 50 మంది ఓటర్సు నేమ్సు నమోదు అయినవి. యింటి నెంబరు ఉంటుంది, అక్కడ యిల్లు కనపడదు. ఓటర్ల లిస్టు దగ్గరనుంచి చాలా అవకతవకలు జరిగినవి. వారికి అనుకూలం అనుకున్న వారి పేర్లు ఉన్నాయి. వారికి పడవు అన్న చోట వారి పేర్లు లేవు. ఒకరికి బదులు ఒకరు వచ్చి ఓటు వేసి వెళ్ళడం జరిగింది. చివరికి ప్రత్యక్షంగా చూశాను బి.డి.పి. వర్కర్సు లేక ఎవరో వర్కర్సు వస్తే అక్కడ కూర్చుని ఏజెంట్సులాగా వ్యవహరిస్తే తరువాత వారు కూడా అక్కడ నుంచి ఎడ్రసు లేకుండా వెళ్ళిపోవడం తటస్థించింది. యిటువంటి చిత్ర విచిత్రమైన సంఘటనలు ఎన్నో జరిగినవి. కృష్ణారావుగారి కమీషనులో చెప్పినదానికన్నా యింకా ఎక్కువే జరిగినవి. ఈ సంఘటనలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించే విధంగా ఉన్నాయి. యింకొక విధంగా తీసుకోవలసిన అవసరం లేదు తెలుగుదేశం ప్రభుత్వ ప్రతిష్ట చాలా దెబ్బతింది. అప్రతిష్ట పెరిగింది. పోనీ అధికారంలోకి వచ్చారా అంటే అది లేదు. యిట్లాంటి అప్రతిష్ట పనులు చేయకుండా తెలుగుదేశం ప్రభుత్వం నీతి నిజాయితీలకు కట్టుబడి ఉండి యిటువంటి పద్ధతులను కర్వ్ చేయవలసిన అవసరం ఉంది. చెండవ స్థానము లో బి.జె.పి.

అన్నారు. సమరసింహారెడ్డిగారు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ అక్కడక్కడ దేశారని చెప్పారు. పోతే పోయింది, పోతూపోతూ తలా పాపము తలా గుప్పెడు, తలా దోసెడు పంచుకుందామనే రీతిలో వీరు అంతా వ్యవహరించారు. అంతా మీకు కూడా అయింది. కాని 5.10 సా
ఒక విషయం గుర్తించుకోవలెనని కోరుతున్నాను. మీద మొత్తం దేశాన్ని ఏలేటటువంటి పార్టీ. వీరు కొత్తగా వచ్చారు. వీరు నీతులు చెబుతూ, ముందుకు పడ్డారు. మరి మీరు దేశాన్ని ఏలుతున్న మీరు ఎట్లా పడ్డారనేది ఇక్కడ సమస్య. యావత్తు దేశములో కూడా పడ్డారు. మీరు అసలు ఎన్నికలలో మొట్టమొదట డబ్బులు ఇచ్చేది నేర్పడం, త్యాగేది నేర్పడం, గూండాయిజాన్ని నేర్పించడం, బూత్‌లను క్యాప్చర్ చేయడం, ఓటర్లను తీసుకొని వచ్చి, దాచేసి, ఓటు వేయడానికి రానివ్వకుండా చేయడం మున్నగునవి అన్నీ మీరు నేర్పించినదే ఈ సాంప్రదాయాలన్నీ మీ నుండి వచ్చినవే. అందువల్లనే త్రిపురలో కమీషన్ వస్తే మన సంగతి ఏమిటో అర్థమవుతుంది. దేశమంతటా కనిపిస్తున్న ఈ వాస్తవాన్ని గుర్తించమని కోరుతున్నాను. అన్నిటికన్నా, సమరసింహారెడ్డిగారు గాని, వారి పార్టీగాని, తెలుగుదేశం పార్టీ మీరందరూ కలిసి దామాషా పద్ధతికి ఒప్పుకుంటే, ఇన్ని గొడవలూ పోతాయి. ఈ బగ్గింగ్, రిగ్గింగ్ అనేవి వుండవు. ఈవాళ వంద ఓట్లు వచ్చినవాడు ఓడిపోతున్నాడు, వందా ఒకటి ఓటు వచ్చినవాడు గెలుస్తున్నాడు. ఒక ఓటుతో వంద ఓట్లు వృధా అయిపోతున్నాయి. దామాషా పద్ధతిలో అది వుండదు. పార్టీవారు ఓటు తీసుకోవడం, అతను తప్పిదంచేస్తే, తిరిగి వెనక్కి పిలిచే హక్కు చేసినట్లయితే ఈ సమస్యరాదు. ఎన్ని సూత్రాలు ఆలోచన చేసినా తప్పుడు పద్ధతులు తప్పదు. ఇప్పటికే ప్రజాస్వామ్యాన్ని మొత్తం పరిహసించే పద్ధతిలో భ్రష్టు పట్టించారు. ఇక ముందు ఈ పద్ధతి ఏ మాత్రం అవలంభించడానికి తగిందికాదు. దామాషా పద్ధతే సరియైన పరిష్కారమని మా పార్టీ భావిస్తున్నది. ఈ జరిగిన అవకతవకలు చాలా విచారకరమైనటువంటిది. ప్రభుత్వము ఈ రిపోర్టును తీవ్రంగా పరిగణించి, బాధ్యులైనవారిపైన చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నదని నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీ సిపెచ్. రాజేశ్వరరావు:– అధ్యక్షా, జస్టిస్ కృష్ణారావుగారి కమీషన్ రిపోర్టుపైన, గౌరవ మంత్రి రంగారావుగారు సమర్పించిన మెమొరాండము సంపూర్ణంగా పరిశీలన చేసిన తరువాత, ఈనాడు ఈ చర్చలో నేను కోరింది కూడా – ఇంత ముఖ్యమైన రిపోర్టు ఇచ్చిన తరువాత కూడా, మునిసిపల్ కార్పొరేషన్ ఎలక్షన్‌లో కనీవిని ఎరుగని విధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వాస్తవాలు అర్థం పట్టినట్లుగా ఒక చిత్రీకరణను మన ముందు పెట్టినప్పుడు, దీనిపట్ల మనము తీసుకోవలసిన వెఖరి ఏమిటి? దీనిద్వారా నేర్చుకోవలసిన గుణపాఠాలు ఏమిటిని శాసనసభ ఒకసారి అమూల్యమైన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ, జరిగిన పొరపాట్లు, లేదా గ్రహపాటో దానికి సంబంధించిన బాధ్యులైన వారందరిని తగు మోతాదులో తమ తమ స్థాయిలో శాసన సభద్వారానే కాదు పోలీసులో లేక ఎన్నిక ద్వారానే కాదు, పార్టీద్వారా, ఏ ఏ పార్టీలు దీనికి బాధ్యతవహిస్తున్నాయో, అయా పార్టీలు ఆత్మ పరిశోధన చేసుకొని, ఆత్మ విమర్శ చేసుకొని, దానికి సంబంధించిన బాధ్యుడు. ఇక ముందు ఇటువంటి పొరపాట్లు చేయకూడదు, ప్రజాస్వామ్యములో మనము

దీనికి అర్హులము అనే గుణపాఠముద్వారా ముందుకు పోతారనే సదుద్దేశముతో, సత్ సంకల్పముతో ఇది చర్చించాలని కోరడం జరిగింది· ఆ అవకాశం కల్పించినందుకు సంతోషం· నిజంగా ఈ రాష్ట్రములో యావత్తు భారతదేశానికి కూడా మనము ఏ ప్రజాస్వామ్యం పేరిట ఎక్కడకు ప్రయాణం చేస్తున్నాము? స్వతంత్ర భారత దేశములో ప్రజాస్వామ్యాన్ని 40 సంవత్సరాల తరువాత కూడా, ఎన్నికలను ఎందుకు ఉపయోగిస్తున్నాము? రాజకీయాల కొరకని అంటున్నాము· ఇపుడు ఎక్కువగా చర్చలోకి పోను· సమయం ఎక్కువ లేదు కనుక· రాజకీయాలు అంటే దురదృష్టవశాత్తు, మన ఖర్మకాలి, ఏదో ఒక విధంగా యుక్తి – కుయుక్తుల మార్గముద్వారానో, దుర్మార్గము ద్వారానో ఏదయినా ఒకటి అనుసరించి, అధికారాన్ని సంపాదించుకోవడం, సంపాదించిన అధికారాన్ని కాపాడుకోవడం, కాపాడుకొని సంపాదించుకోవడం, అనేటటువంటి దుర్మార్గ మైన ప్రజా వ్యతిరేకమైన పద్ధతిలోకి, రాజకీయాలు మారిపోయాయని నేను చెప్పడానికి చాలాబాధపడుతున్నాను· అలాంటి రాజకీయాన్ని వితృష్ణకరించి అద్దం పట్టిన కృష్ణారావుగారి రిపోర్టు పరిశీలన చేస్తే, ప్రపంచ చరిత్రను గమనిస్తే, మన దేశములోనే, మన అనుభవం లోనే మనమొకసారి నేను చెప్పిన రీతిలో ఆత్మ పరిశోధన చేసుకొంటే అర్థం చేసుకొంటే, రాజకీయం అంటే పరిపాలనలో అత్యధిక ప్రజలను లేక ప్రజా ప్రతినిధులను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నిర్ణయాలు చేయడంలో, చేసిన నిర్ణయాలు అమలు చేయడంలో నిరూపించే ప్రక్రియ, అటువంటి కళా రాజకీయమంటారు· అంత పవిత్రమైన రాజకీయం ఈనాడు ఇంత అధోగతి పాలవుతుంటే, నిజంగా మనమంతా సిగ్గుతో తలవంచుకోవాలితప్ప, ఆత్మ సమర్థన ఏ మాత్రం పనికిరాదు· ఒకరిపైన అభాండం వేయడం కాదు· అసలు అందులో ఈషన్మాత్రం మన బాధ్యత వున్నప్పటికీ, మనము ఆత్మ పరిశోధన చేసుకోవలసిన అవసరం వుంది· తెలుగుదేశం పార్టీ, కాంగ్రెసు పార్టీ యొక్క 35 సంవత్సరాల పరిపాలనను ఖండించుకొంటూ, అన్ని రాజకీయాలను సంస్కరిస్తామని, ఆదర్శవంతమైన పరిపాలన ఇస్తామని, స్వచ్ఛమైన పరిపాలన ఇస్తామని ఎన్·టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నారే, వారి హయాంలోనే ఇది జరిగిందంటే నేను ప్రత్యేకించి చెప్పక్కరలేదు· ఇది ఎన్·టి·రామారావుగారికి వ్యక్తిగతంగా కూడా ఆయన పార్టీ అంటే ఆయనే కదా? ఆయన పార్టీకి, ఆయనకు ఇంతకుమించిన అభిశంసన మరొకటిలేదని సవినయంగా మనవి చేస్తున్నాను· ఎందుకు 3 సంవత్సరాలు పట్టింది? కృష్ణారావుగారు, 1986, ఫిబ్రవరి 17న ఎలక్షన్ జరిగితే, తరువాత, కమీషన్‌ని వేస్తే, మే 15వ తేదీననాడే, మూడు మాసాలలో ఇంత మంచి రిపోర్టు ఇచ్చారు· వాస్తవాలు కనుగొని రిపోర్టు ఇచ్చారు· ఆనాటి నుండి నేటివరకు 3 సంవత్సరాలు దాటింది· ఈ మూడు సంవత్సరాలలో ఎప్పుడో ఒకసారి శాసనసభను విశ్వాసములోకి తీసుకొని, ఒక మెమొరాండం పెట్టి, అయ్యా, ఇలాంటి పొరపాట్లు జరిగాయని కమీషన్ చెప్పింది, మా పార్టీ బాధ్యత వహిస్తుంది, మిగతా పార్టీలు బాధ్యత వహిస్తున్నాయి, ఏది ఏమయినా, ఇకముందు స్వస్తి వాక్యము పలుకుతాము, ఒకముందు ఈ పొరపాట్లు జరుగకుండా, చూస్తామనో, ఎన్నికలు సంస్కరించుకొంటామనో అనేది చెప్పకుండా, ధైర్యము కోల్పోయిన ముఖ్యమంత్రిగారు ఎందుకు ఏమిటి? ఏమి చేశారని అడుగుతున్నాను· అనేక గంభీరోపన్యాసాలు చెబుతారు·

అడుగడుగున 'నీతులు, విలువలు, విలువలు' విలువలకొరకు త్యాగము చేస్తాము, దగాకోరు రాజకీయాలను లేకుండా చేస్తామని చెబుతున్నారే, ఆ దగాకోరు రాజకీయం జరిగిందని జడ్జిగారు చెబితే, మీ పార్టీపై ఆరోపణ వేస్తే, సంస్కరించుకొంటాము, అందరమూ సంస్కరించుకొంటాము, పునరాలోచన చేస్తాము, ఆత్మవిమర్శన చేసుకొంటాము అని చెప్పి, 3 సంవత్సరాలదాకా, ఆ రిపోర్టును తొక్కిపెట్టే నేరం ఎవరి మీద వుందని అంటే, ప్రజాస్వామ్యం మీద విశ్వాసము లేకపోవడంవల్లనే ఆత్మవిమర్శపట్ల విశ్వాసము లేకపోవడంవల్లనే ఈమధ్యకాలం వారి పార్టీ తొక్కిపెట్టిందని ఆరోపణ చేయడానికి అవసరంగా భావిస్తున్నాను. ఈ రంగారావుగారు నోటు పంపారు. సంతోషమే....

(ఇంటరప్షన్)

నేను నాకున్న పరిధిలో వేరే అపార్థాలు రాకుండా, సాధ్యమైనంత సత్యాన్ని మరింత మరింత ఖచ్చితంగా చెప్పాలనే ఉద్దేశ్యముతప్ప, ఎవరిపైనా అభాండము వేసే ఉద్దేశము లేదు. మంత్రిగారి మెమొరాండములో కృష్ణారావుగారి కమీషన్‌లో ఇచ్చిన సమ్మరీనే సంక్షిప్త రూపములో మరల మెమొరాండంగా వ్రాశారు. మంత్రిగారు ప్రభుత్వము తరఫున, ఇంకా విస్తృతంగా, విశాలంగా ఇటువంటి పొరపాట్లకు కారణాలను మనమంతా కలిసి చర్చించుకొని, ఎన్నికల చట్టాలను సంస్కరించుకొని లేక అందరం కలిసి కోడాఫ్ కాండక్ట్‌ను ఏర్పాటు చేసుకొని, మరల తప్పులు దొర్లకుండా చేసుకుంటేతప్ప, ఈ ప్రజాస్వామ్యానికి మనుగడ వుండదనే వివరమైన మెమొరాండం ఇవ్వడానికి వీలు లేదా? ఈ రాష్ట్రములో మన ప్రజాస్వామ్యానికి మనుగడ ఉండదు అనే అంచే తీవ్రమైన మెమొరాండం ఇవ్వడానికి వీలులేదా? ఎందుకు చాలా కదలకుండా కేవలం కృష్ణారావుగారు 5.20 సా. చెప్పినటువంటి కొన్ని అంశాల యొక్క సమ్మరీని మాత్రమే చెప్పారు తప్ప దీని పైన గుణపాఠాలు తీసే విధంగా మన అందరికీ శాసన సభ మనం అంతా ఈ గుణపాఠాలు తీసుకోవాలనే విధంగా దేశానికి రాష్ట్రానికి ఒక మార్గదర్శకమైన పద్ధతిలో ఉండాలి అని చెప్పి వారు చెప్పకపోవడం కూడ నాకు చాలా ఆశ్చర్యముగా ఉంది. ఇంకా ఇంతకంటే విస్తృతంగా, విశాలముగా వారు చర్చించి గుణపాఠాలు తీస్తే బాగుండేది అని చెప్పి నేను పెద్దలు, మిత్రులు రంగారావుగారికి మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ప్రజాస్వామ్యమంటే తలలే లెక్క పెట్టడం కాదు. జుట్టు లెక్క పెట్టడం కాదు. ఏదో విధంగా మెజారిటీ సంపాదించుకోవడం కాదు. ఇది ఒక జీవిత విధానం. ప్రతి పార్టీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం అంటే ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నికల్లో మనకు రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ ఏక్ట్ ఉంది. ఇటీవల మీకు తెలుసు. ముఖ్యమంత్రిగారు ఒక ఎన్నికల సంస్కరణల కమీషన్ వేశారు. లోకల్ బాడీస్ గురించి, పంచాయతీరాజ్ మండలాల గురించి, జిల్లా పరిషత్తు గురించి కొన్ని సంస్కరణలు కొన్ని చట్టాలు కూడ ఆమోదించడం జరిగింది. అలాంటి సంస్కరణలే మున్సిపల్ కార్పొరేషనుకి వర్తింప చేసి ఇంకా ఈ అనుభవాలతో ముందుగు వేసే ప్రయత్నం చేస్తే సంతోషమే. చేయాలి. కాని జరుగుతున్నది ఏమిటంటే ప్రజాస్వామ్యం అనే దానికి ఒక నమస్కార బాణము పెట్టి అందరము ప్రజాస్వామ్య

 స్వల్పకాలిక చర్చ: జంటనగరాల పురపాలక ఎన్నికలలో జరిగిన రిగ్గింగుపై జస్టిస్ ఎం. కృష్ణారావు విచారణ సంఘం నివేదికపైన.

వాదులమే అన్నమాట చెప్పుకుంటూ ఆచరణలో అధికారదాహంతో అధికారం సంపాదించుకునేటటు వంటి ప్రయత్నాలు ఇప్పటికీ కొనసాగుతూ ఉండడం, తెలుగుదేశానికి ఎన్ని పాళ్లు, కాంగ్రెస్‌కి ఎన్ని పాళ్లు, సి.పి.ఐ.కి ఎన్ని పాళ్లు, బి.జె.పి.కి ఎన్నిపాళ్లు, ఇక్కడ చర్చించి అనవసర చర్చకు నేను తావు ఇవ్వదలచుకోలేదు. కాని దురదృష్టవశాత్తు ఈనాడు ప్రజాస్వామ్యం పేరిట ప్రజాస్వామ్యాన్ని భూనే చేసి అధికారాన్ని హస్తగతం చేసుకుని ముందుకు పోతున్నారు. కాబట్టి తమకు ఎంత ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉన్నదో దానికి గీటు రాయి వారి పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యమే బాహ్య ప్రజాస్వామ్యానికి ప్రజాస్వామ్య పిలువల పట్ల వాళ్లకు ఉండేటటువంటి గౌరవానికి వాళ్ల గీటురాయి అని మనవిచేస్తున్నాను. ఆ దృష్టితో మనవిచేసి చూస్తే ఈనాడు మరి అధికారపార్టీగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యంలో కూడ మృగ్యమయిపోయింది. అంతర్గత ప్రజాస్వామ్యము పూర్తిగా నశించిపోయింది అనేది రోజు రోజుకి స్పష్టంగా కనపడుతూ ఉన్నది. నేను చెప్పనక్కరలేదు. ఇటువంటి పరిస్థితులలో అంతర్గత ప్రజాస్వామ్యంపై విశ్వాసము లేక కొన్ని కొన్ని సందర్భాలలో అధ్యక్షా, నేను ఈ సమయాన్ని ఉపయోగించుకుని మనవి చేస్తున్నాను. మన అధినేతకు, ఎన్.టి. రామారావుగారికి అంతర్గత ప్రజాస్వామ్యం అంటే తానే. ప్రజాస్వామ్యం అంటే తానే. ప్రభుత్వం అంటే తానే. అంతేకాదు, ఈ దేశాన్ని ఈ రాష్ట్రానికి సంపూర్ణంగా సక్రమంగా తూ.చ. తప్పకుండా క్రమశిక్షణతో పరిపాలన చేయాలి అంటే పొట్నూరు లాంటి వాడు అవసరం అనేటటువంటి ప్రబోధన చేసిన సందర్భాలు కూడ ఉన్నాయి. అధ్యక్షా, ఇది మన రాష్ట్రానికి దురదృష్టము. ఎవరు ఆ పొట్నూరు? పొట్నూరు యొక్క పాత్ర ఈ రోజు చరిత్రలో ఏమిటి? అలాంటి దుర్మార్గుడు ప్రజాస్వామ్యాన్ని భూనే చేసిన వాళ్లని ఉదహరించుకుంటూ మహామూర్ఖులాగ మహా పెద్దలు లాగ చరిత్ర హీనులను చరిత్ర కర్తలుగా వాళ్ల పేర్లు జ్ఞాపకం చేసుకుంటూ ఉంటే ఇప్పుడు ఈ దేశం బాగుపడుతుంది అనేది, ఈ పద్ధతులలో మాట్లాడుతుంటే ఈ అధికార పార్టీకి ప్రజాస్వామ్యం మీద ప్రజాస్వామ్య సిద్ధాంతం మీద ఏ మాత్రం విశ్వాసం లేదని ఒక రకమైన నిరంకుశ విధానం పైననే విశ్వాసం ఉన్నదని, నిరంకుశ విధానం పైన కాదు, నిరంకుశ అంకుశం క్రింద నలిగిపోతున్నపార్టీ అని కూడ చెప్పడానికి సందేహం లేదు. కాబట్టి ఇటువంటి పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యం బట్ట కడుతుంది అని, బ్రతుకుతుంది నడుస్తుంది అని నాలుగు పాదాల మీద నడుస్తుంది అని ఏ మాత్రం విశ్వాసం లేదు. ఏ మాత్రం అయినా మరి కృష్ణారావుగారి కమిషన్ పైన అభిమానం ఉంటే దానితో గుణపాఠాలు నేర్చుకోవాలి అంటే మొదలు మీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బాగుచేసుకుని ఈ చట్టాల ద్వారా రాష్ట్రప్రజాస్వామ్యాన్ని ఆచరణలో అమలుపరచి మీరు ముందుకు రావాలి తప్ప ఇంత కంటే తీవ్రమైన ఆరోపణ మరొకటిలేదు. ఏమి సంజాయిషీ చెప్పుకుంటారో మీ ప్రజలకు చెప్పుకోండి అని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్):- అధ్యక్షా, హౌదరాబాదు కార్పొరేషను యొక్క ఎన్నికలు చాలా రోజుల తరువాత జరిగినా రిగ్గింగుపైన ఈ ఎన్నికలపైన కమిషన్ వేస్తే రిపోర్టు వచ్చింది. ఇది చాల విచారకరమైన విషయం. 1970లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం బ్రహ్మానందరెడ్డిగారి యొక్క హయాములో తెలంగాణా ఉద్యమాన్ని దృష్టిలో

పెట్టుకుని కార్పొరేషనుని రద్దుచేయడం జరిగింది. అయితే 16 సంవత్సరాలు మేము పోరాటం చేసి ఎన్నికలు పెట్టమంటే మరి తెలుగుదేశం ప్రభుత్వం కూడ దీని ఎన్నికలు పెట్టడానికి ఏమీ ముందుకురాలేదు. కాని కోర్టు ఆదేశాల ప్రకారంగా ఎన్నికలు పెట్ట వలసిన అవసరం వచ్చింది. ఎన్నికలుపెట్టారు. అయితే ఎన్నికలు ఫిబ్రవరి 15వ తారీఖు నాడు 1986లో జరిగాయి. ఎన్నికలు జరిగిన సాయంత్రమునకే మేము అనాడు మొట్ట మొదటగా భారతీయ జనతాపార్టీగా ఎన్నికలలో పెద్ద ఎత్తున రిగ్గింగులు జరిగినాయి ఈ ఎన్నికలు రద్దు చేయాలి అనేటటువంటిది డిమాండు చేసింది మా పార్టీ అన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇందులో ఎవరు మొదట రిగ్గింగు, ఎవరు రెండో రిగ్గింగు, ఎవరు మూడో రిగ్గింగు, ఎవరు రిగ్గింగు చేయలేదు అన్న విషయంపైన నేను ప్రస్తావించడం లేదు. కాని ఒకటి మాత్రం నేను మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈ ఎన్నికలు మాత్రం ఏకంగా బీభత్సాన్ని సృష్టించినాయో అది చెప్పడానికి వీలులేదు. కొన్ని స్థలాలలో పోలింగు స్టేషనులలో ప్రిసైడింగు ఆఫీసర్సుకి రక్షణ లేకపోయింది. కొన్ని కొన్ని పోలింగు స్టేషనులలో ఒకడికంటే ఇద్దరుకంటే పోలీసు ఆఫీసర్లు అంటే డి.సి.పి. లెవెలులో ఒక్కొక్క పోలింగు స్టేషనులో వారిని నియమించడం కూడ జరిగింది.

(ఇంటరప్షన్స్)

అంటే ఈ రకంగా అధికారంలోనికి రావడానికి ఏ పార్టీ ప్రయత్నం చేసింది అనేది ప్రజలకు బాగా తెలుసు. కాని మనం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్నాము కాబట్టి ఎన్నికలు జరిగిన తరుణంలో ఎసంబ్లీలో అన్ని పార్టీల వారు కూడ ఈ రిగ్గింగుకి ఒక కమిషన్ వేయమని కోరడం జరిగింది. మరి ముఖ్యమంత్రిగారు జస్టిస్ కృష్ణారావు యొక్క కమిషన్‌ని వేసిన తరువాత కూడ ఈ రిపోర్టు వచ్చి రెండున్నర సంవత్సరాలు అయిపోయింది. అయితే మరి వచ్చిన రిపోర్టుని ఈ శాసనసభకు ఎందుకు సమర్పించలేకపోయింది, అది అనుమానంగానే తోస్తుంది. రిపోర్టు వచ్చినాక మరి థక్కర్ కమిషన్ విషయంలో అక్కడ మనం లేవ తీసిన తరువాత మరి కాంగ్రెస్ వాళ్లు కూడ కృష్ణారావుగారి కమిషన్ రిపోర్టు అడగడంతో ఇది పెట్టడం ఏమైనా భావ్యముకాదని నేను అంటున్నాను. కాని చివరకు ఈ రిపోర్టు ఇక్కడ పెట్టినందుకు మరి రిపోర్టులో వచ్చిన సూచనలను ఈనాడు ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వంగాని దానిని తప్పకుండా అమలుజరపడానికి ప్రయత్నం చేయాలని నేను నా పార్టీ తరఫున కోరుకుంటున్నాను. కాని ఒక రిపోర్టుకి ఇక్కడ ఇచ్చినటువంటి సమయం చాల తక్కువ ఉంది. సమగ్రమైన విచారణ జరగవలసినటువంటి అవసరం ఉంది. పాతపట్టణంలో గత కొన్ని సంవత్సరాలనుంచి ప్రతి ఎన్నికలలోను, జనరల్ ఎలక్షన్సులో కార్పొరేషన్ ఎలక్షన్సులో గాని రిగ్గింగుకి పాలుపడుతున్నటువంటి పార్టీ అని వేరు చెప్పకుండా చెబుతున్నాను. ఈనాడు అందరికి కూడ తెలుసు. రిగ్గింగు ఏ రకంగా జరుగుతుంది. ఏ రకంగా వారు గెలవడానికి అస్కారం వస్తుంది, ఇప్పుడు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు ఒక రూములో 10 ఓట్లు ఉండవు మరి 200 ఓట్లు నమోదు చేయించి దొంగఓట్లతో ఈనాడు ఎం.ఎల్.ఎ. లు కావడం, కార్పొరేషన్ కైవశం చేసుకోవడం మరి ఎం.పి.లు కావడం కూడ సంభవించిన చరిత్ర హైదరాబాదులో జరుగుతున్నది. దీనిని అరికట్టడానికి ఏమి

 స్వల్పకాలిక చర్చ: జంటనగరాల పురపాలక ఎన్నికలలో జరిగిన రిగ్గింగుపై జస్టిస్ ఎం. కృష్ణారావు విచారణ సంఘం నివేదికపైన.

ఏమి చర్యలు తీసుకున్నారు? మేము ఎలక్షను కమీషనుకి చెప్పినాము. ఈరకంగా దొంగవోట్లు నమోదు అవుతున్నాయి. బోగసు వోట్లు ఈవిధంగా పంచుకుంటున్నారు వీసిని మీరు ఏ విధంగా అరికడుతున్నారు అనే విషయం ఎంత చెప్పినప్పటికి హైదరాబాదు సిటీకి ఉన్నటువంటి ఎలక్టొరల్ ఆఫీసర్, చీఫ్ ఎలక్టొరల్ ఆఫీసరు కూడా ఇక్కడ ఏమాత్రం వాల్ల యొక్క దొంగ వోట్లు నమోదు విషయంలో అరికట్టలేనటువంటి పరిస్థితి వస్తోంది. ఆ పరిస్థితి ఈ రిగ్గింగుకి ఆస్కారం అనే విషయంఅనిమీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అయితే ఈ రిగ్గింగు జరగకుండా మరి తెలుగుదేశం ప్రభుత్వం ఈనాడు ఒక విషయాన్ని చెప్పుకుంటున్నారు. దానికి నేనుకూడా పూర్తిగా అభినందిస్తున్నాను. ఫొటో సిస్టమ్, ఐడెంటిటీకార్డు సిస్టమ్ అనేది దేశం మొత్తంలో వారు తీసుకువచ్చారు దానిని నేను మా పార్టీ తరఫునకూడ అభినందిస్తున్నాను. కాని ఈ ఫొటో సిస్టమ్ వచ్చిన తరువాతకూడ ఏ కరంగా రిగ్గింగు వస్తున్నది అంటే ఇంకా అధ్వాన్నం అయిన పరిస్థితి అయిపోయింది. మొన్న ఎలక్షనున్ను జరిగినాయి అధ్యక్షా, రంగారెడ్డిజిల్లాలో మీకు కూడ తెలుసు అధ్యక్షా, మీరు కూడ అదే జిల్లాలో ఉంటారు కాబట్టి ఫొటోలు అసలు సిగ్నేచరు పెట్టకుండా, ఐడెంటిటీ కార్డు మీద, సక్రమంగా పంచకుండా ఎవరు డబ్బు ఇస్తారో ఎలక్షను డ్యూటీలో ఉన్న క్రింద స్థాయి అధికారులకు వారు కార్డులు అన్ని బాపిలో పారవేయడమో గుంతలో పారవేయడం వారికి అనుకూలురు అయినటువంటి వారికి ఇవ్వడం, అనుకూలంకానటువంటి వారికి ఇష్యూచేయకపోవడం వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో వోటు హక్కుని సక్రమంగా వినియోగించుకోకుండా చేయడం రంగారెడ్డిజిల్లాలో జరిగింది. ఒకప్రక్క అధికారంలో ఉన్నవారు ఎన్నికలు జరిగినపుడు శమ అధికారాన్ని దుర్వినియోగపరచి ఎన్నికలలో గెలవడానికి తాపత్రయ పడుతున్నారు. ఈ విషయంలో యీ కృష్ణారావు కమీషన్ రిపోర్టు వచ్చింది. ఇపుడు ఫొటో సిస్టమ్ ప్రకారంగా యీ ఎలక్షన్స్ జరుపుతామంటున్నారు. అపుడు దొంగకు తాళము చెపి యిచ్చినట్లు అవుతుంది. ఎందు కంటె ఎవరిదో ఫొటో తీసుకొని దొంగ ఓటు వేస్తాడు. ఈ ఫొటో ఇవ్వడంవల్ల అతనికి సర్టిఫికేట్లు యిచ్చినట్లు అవుతుంది. అందువల్ల ఈ ఫొటో సిస్టమ్ ప్రకారం కూడా సక్రమంగా ఎలక్షన్స్ జరగడంలేదు. దానిని సరిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇపుడు కృష్ణారావుగారు యీ ఎన్నికలు ఎలా జరగాలో చెప్పినపుడు ఈ విషయం యీ ప్రభుత్వానికి తెలీయదా? కార్పొరేషన్‌లో ఎలక్షన్ను జరుగుతున్నపుడు తగినటువంటి భద్రతా ఏర్పాట్లు ప్రభుత్వం ఎందుకు తీసుకోలేదు. రిగ్గింగు కాకుండా ఉండడానికి యీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? 16 సంవత్సరాలు తరువాత కార్పొరేషన్ ఎన్నికలు జరిగినపుడు దానిలో రిగ్గింగ్ జరగడానికి ఎవరు బాధ్యులు? ఈ కృష్ణారావు కమీషన్‌కు సరైన టైము యిచ్చినట్లయితే సరైన రిపోర్టు వచ్చేది. కాని ఆ కమీషన్‌కు తక్కువ సమయం యిచ్చారు. అయినా రిపోర్టు వచ్చిన తరువాత దానిని సభముందు పెట్టడానికి మూడు సంవత్సరాలు ప్రభుత్వం తీసుకొంది. మేము మొదటోన్లనే యీ ఎలక్షన్స్‌లో రిగ్గింగ్ జరిగిందని కాబట్టి వెంటనే వాటిని రద్దు చేయాలని అన్నాము. కాని కృష్ణారావుగారు కమీషన్ ప్రజాస్వామ్యయుతంగా వేసిన కమీషన్ రిపోర్టు యిచ్చిన తరువాత వారితో మేము సహకరించి ఊరుకున్నాము. అన్ని ప్రతిపక్షపార్టీలవారు

ఎన్నికలలో సహకరించినపుడు ఎన్నికలు శాంతియుతంగా జరుగుతాయని తెలుపుతూ యీ కృష్ణారావు కమీషన్ రిపోర్టులో వారు చేసిన రికమెండేషన్స్ ప్రకారం ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు నగర కార్పొరేషన్‌లో జరిగిన ఎన్నికలలో జరిగిన అక్రమాలు, అవకతవకలు, అన్యాయాలుమీద జస్టిస్ ఎం. కృష్ణారావు గారిని ఎంక్వయిరీకి వేసిన తరువాత వారు రిపోర్టు యిచ్చారు. ఆ విషయంలో ముఖ్య మంత్రిగారు అవలంభించిన వైఖరికి వారికి ధన్యవాదాలు చెప్పకతప్పదు. అయితే యీ సందర్భంలో ఒకటి ఆలోచించాలి. ఈ కార్పొరేషన్ ఎన్నికలలో అవకతవకలు, అన్యాయాలు ఎవరు చేసారు? వారిపైన ఏమి చర్యలు తీసుకోబోతున్నారనేది యింతవరకూ ప్రభుత్వం ప్రకటించలేదు. ఎన్నికలంటే యీరోజులలో ఏ విధంగా ప్రజలను మోసపుచ్చాలి; భయపెట్టాలి, ఏ విధంగా బలవంతముగా ఓట్లు వేయించుకోవాలి అనే ప్రాతిపదిక ఆధారంగా చేసుకొని రాజకీయ పార్టీలు అధికారాన్ని చేపట్టడానికి యీ పద్ధతులు అవలంబిస్తున్నట్లు అందరికీ తెలిసినదే. న్యాయంగా ప్రజా అభీష్టాన్ని తెలుసుకోవాలంటే తగిన అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించాలంటే మంచివాతావరణం ఏర్పాటుచేస్తే బాగుంటుంది. కాని దానికి భిన్నంగా అధికారంలో ఉండేవారు తమ అధికారాలను దుర్వినియోగపరచి అధికారంలోకి రావడం యీరోజు సామాన్యమైనది అయిపోయింది కాబట్టి అది బాధాకరంగా ఉంది. కాంగ్రెసువారు తెలుగుదేశం చేసిన పొరపాట్లకు రాజీనామా చేయమంటారు. తెలుగుదేశం పార్టీవారు ఢిల్లీలో కాంగ్రెసువారు చేసిన పొరపాట్లకు వారిని రాజీనామా చేయమంటారు. అవిధంగా ఒకరిని ఒకరు తిట్టుకోవడం జరుగుతున్నది. పత్రికలలోకూడా ఎవరిని ఎక్కువ తిడుతున్నారో వారి విషయం వస్తున్నది తప్ప మంచి విషయాలు ఏమీ వ్రాయరు. ఏది ఏమైనా యీ రిపోర్టు ప్రకారంగా ఎవరు పొరపాటు చేసారు? ఎవరు దోషులు అనేది చెప్పారు. అటువంటివారిపై అధికార పార్టీ ఎటువంటి శిక్ష వేస్తున్నది. వారిని జైలుకు పంపకపోయినా వారు తప్పుచేశారుకాబట్టి వారినిమీ పార్టీనుంచి తొలగిస్తారా అని తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్నవారిని తమద్వారా అడుగుతున్నాను. దౌర్జన్యము చేసినవారిని తమ పార్టీలో ఉంచుకుంటే ప్రజలలో నమ్మకం పోతుంది కాబట్టి తెలుగుదేశం పార్టీవారు ఆత్మ పరిశోధన చేసుకొని పొరపాటు చేసినవారిని వారి పార్టీనుంచి బహిష్కరించాలి. ఇక కాంగ్రెసు వారు చేసే పనుల విషయంలో చెప్పవలసిన అవసరంలేదు. ఇంచుమించు వారు సిగ్గును వదలిపెట్టారు. ఆ విధంగా చెబితే ఏమీ పొరపాటు కాదు. వారికి అది పరిపాటి అయిపోయింది, అలవాటు అయిపోయింది. వారు ఎప్పుడూ అటువంటి పనులు చేస్తారు. యిప్పుడు చేస్తున్నారు. వారికి అధికారం కావాలి మిగతా విషయాలు ఏమీ అవసరంలేదు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము. మనం అంతా కూడా ప్రజలకు సేవ చేస్తామని చెబుతాము. కాని మనము ప్రజలకోసము చేసినది ఏమిటనే ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజలు మనలను చూసి సంతోషిస్తున్నారా అనేది చూసుకోవాలి. ప్రజలు మనలను కాన్‌ఫిడెన్సులోనికి తీసుకొకపోతే రాబోయే రోజులలో మనం గ్రామాలలో తిరగడము కష్టము అని అన్ని పార్టీలవారు గ్రహించాలి. ప్రజలకు పొలిటీషియన్స్ అంటే నమ్మకంపోయిన రోజున మనము ఏమీ చేయలేము. మన ప్రాణాలుపోయే పరిస్థితి వస్తే అందులో విచిత్రం ఏమీ

 స్వల్పకాలిక చర్చ: జంటనగరాల పురపాలక ఎన్నికలలో జరిగిన రిగ్గింగుపై జస్టిస్ ఎం. కృష్ణారావు విచారణ సంఘం నివేదికపైన.

లేదు. అందువల్ల పాతబాబు కార్పొరేషన్ ఎన్నికలలో పొరపాట్లు ఎవరు చేసారో వారిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతీ :— జనాబ్ اسپیکر صاحب۔ ابھی میرے ساتھی کانگریس، جنتا پارٹی اور بی جے پی کے ایم ایل ایز نے تمام حقائق کو آپ کے سامنے رکھا۔ جس وقت کمیشن قائم کر رہے تھے اسی وقت ہی ہم لوگ نے استدلال کر رہے تھے کہ تلگو دیشم پارٹی بوکسنگ کر رہی ہے۔ اس وجہ سے مجلس اتحاد المسلمین پارٹی کو کافی نقصان ہوا۔ اگر یہ دھاندلیاں اور بوکسنگ نہیں ہوتی تو مجلس کو اور بھی سیٹ ملتے تھے۔ کرشنا راؤ کمیشن نے اپنی رپورٹ میں صاف لکھ دیا ہے کہ مجلس پارٹی کہیں بھی رگنگ نہیں کی ہے۔ ہم لوگ رگنگ کرنا نہیں جانتے ہیں۔ دوسری بات یہ ہے کہ رپورٹ میں کون ملزم اور کون صحیح ہے یہ تمام چیزیں رپورٹ میں واضح کر دی گئی ہیں۔ ہمارے منسٹر صاحب نے ایک میمورنڈم پیش کر دیا ہے اس سے ہونے والا کیا ہے۔ یہاں پر ہر جا کی عدالت ہے۔ پر جا کو معلوم ہے کہ کون بوکسنگ کی ہے۔ شہر حیدرآباد کی تاریخ کے اندر تلنگانہ والوں کو یہ بات معلوم نہیں تھی کہ بم کیا چیز ہوتی ہے۔ یقیناً ہندو اور مسلمانوں میں فسادات ہوئے ایکدوسرے کے خلاف کھڑے ہوئے لیکن کبھی بھی بم کا استعمال نہیں کیا۔ تلگو دیشم کے ایم ایل اے مسٹر شیوا ریڈی نے حیدرآباد میں بم ڈالے ہیں۔ یہاں کے لوگوں کو معلوم ہو گیا کہ یہ لوگ کس قسم کے ہیں۔ اقتدار کے لئے رگنگ اور بوکسنگ ووٹ کا استعمال کیا یہ رپورٹ آپکے سامنے موجود ہے۔ میری گذارش ہے کہ یہ جو رپورٹ پیش کی گئی ہے اس رپورٹ میں کون کون قصوروار ہیں چاہے وہ تلگو دیشم پارٹی بی جے پی، کانگریس اور مجلس اتحاد المسلمین ہو انکے خلاف کارروائی کریں۔ اس رپورٹ کو برفدان میں نہیں رکھنا چاہیئے۔ رپورٹ میں جو بھی آفیسرس ملوث ہیں انکے خلاف بھی کارروائی کرنا چاہیئے۔ پولیس آئی جی مسٹر پربھاکر راؤ صاحب ایک اچھے کمشنر تھے۔ انھوں نے ایک تلگو دیشم ایم ایل اے جو بم ڈالنے میں ملوث تھا انھیں گرفتار کیا تھا۔ تلگو دیشم حکومت اس آفیسر کا ٹرانسفر کر دیا۔ یہ ایک ایماندار آفیسر تھا۔ حکومت ایسے اچھے آفیسرس کو اہم پوسٹ پر نہیں رکھتی ہے۔ اسلئے خود پولیس آفیسرس اسوسیشن نے کہا کہ گورنمنٹ ہمیں سرکاری غنڈوں کی طرح استعمال کر رہی ہے۔ یہ تلگو دیشم حکومت کے کارنامے ہے۔ آپ آفیسرس کو ایسا کام کرنے پر مجبور کیوں کر رہے ہیں۔ اگر وہ ایسا کام نہیں کرتے ہیں تو انکے گھروں پر دھاوا کیا جاتا ہے اور انکے پاس سے غیر قسوب پیسہ کا حساب کیا جاتا ہے۔ آپ اپنے پاس دھاوا کیوں نہیں کرواتے۔ اپنے پاس کی غیر قسوب رقم کیوں نہیں نکالتے۔ آپ بھی جہاں کہاں پیسہ رکھا ہے کسی طریقہ سے کمایا ہے معلوم ہو جائیگا۔ اس رپورٹ میں جن لوگوں کو قصوروار ٹھیرایا گیا ہے ان لوگوں کو سزا دینا چاہیئے۔ اور حکومت سے درخواست کرتا ہوں کہ کم سے کم جتنے جگہ بھی رگنگ ہوئی ہے یعنی رپورٹ کے تحت ۱۷ جگہ تلگو دیشم پارٹی اور ۲ جگہ بی جے پی پارٹی نے کی ہے۔ ان سیٹوں پر دوبارہ الیکشن کروایا جائے۔ میں یہ چاہونگا کہ جو رپورٹ پیش کی گئی ہے اسی پر عمل کیا جانا چاہیئے۔ اور اس رپورٹ میں جو بھی لوگوں کو قصوروار ٹھیرایا گیا ان لوگوں کو سزا دینا چاہیئے۔

شری بدم بالریڈی :— الٹا چور کوتوال کو ڈانٹا۔

شری ابراہیم بن عبداللہ مسقطی :— میں نے کسی بھی پارٹی کا نام لیئے بغیر کہا ہوں۔ مسٹر اسپیکر صاحب میں نے یہ کہا ہوں کہ ہم لوگ نے کہیں بھی رگنگ نہیں کی ہے۔ خود رپورٹ میں یہ بتایا گیا ہے کہ ۱۷ جگہ تلگو دیشم پارٹی اور ۲ جگہ بی جے پی پارٹی نے رگنگ کی ہے۔ ہماری پارٹی کہیں بھی رگنگ نہیں کی ہے اور نہ ہی ہمیں رگنگ کرنا آتا ہے اور نہ ہی ہمیں رگنگ کا طریقہ معلوم ہے۔ میری پھر گذارش ہے کہ اس رپورٹ میں جن لوگوں کو قصوروار ٹھیرایا گیا ان لوگوں کے خلاف کارروائی کی جائے۔

శ్రీ పి.వి. కృష్ణారావు (కొవ్వూరు):- అధ్యక్షా, కృష్ణారావుగారి నివేదిక మా అందరికి ఇవ్వడం జరిగింది. అందులో ఈ రిపోర్టు సభ్యులందరము కూడ చదివినాము. ఇందులో ఒకరిమీద ఒకరు బురద జల్లుకోవలసిన అవసరంలేదు. అందులో అందరు సమానంగానే తప్పు చేశాము కాబట్టి ఇది రద్దు చేసి వేరే బటమ్ పెడితే సుఖమండి. 5.40 సా.

శ్రీ ఎ. సత్యనారాయణ (తెనాలి):- అధ్యక్షా, ఈనాడు దురదృష్టము, చాల మంది వ్యక్తులు మాట్లాడుతూ తెలుగుదేశమే ఈ ఎలక్షన్సులో, మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్‌కి జరిగిన ఎలక్షన్సులో రిగ్గింగుకు పాల్పడ్డది అని చెప్పడం జరిగింది. కాని కమిషన్ రిపోర్టు ప్రకారం నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. తెలుగుదేశమే కాదు ఎన్నికలలో పాల్గొన్న ప్రతి పార్టీవారు కూడ రిగ్గింగుకి పాలుపడ్డారు అన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. the next place in rigging is taken by the B.J.P. which organised violent rigging in two booths. అదే విధంగా stray instances of rigging by Congress-I, MIM and two Independents have also been noticed. అన్నారు అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

There are several cases of bogus voting by impersonation by workers of all parties particulars of which are set out in the last Chapter. అన్నారు. అదే విధంగా There was transport of voters by Congress-I and Janata Party on the election day in Top Khana and Begum Bazar respectively. అన్న సంగతి కూడ దీంట్లో పొందుపరిచారు. Practice of wiping out the postors of the TDP by the Congress-I workers has been systematically practised. Though this is not an illegal practice under the Act, it is certainly unbecoming of a political party like the Congress-I. ఇవి అన్నీ కూడ కమిషన్ రిపోర్టులో చెప్పడం జరిగింది. ఈనాడు సమరసింహారెడ్డిగారు కూడ చెప్పారు. టి.డి.పి. జనరల్ సెక్రటరీ సబ్‌స్టాన్షియేట్ చేయలేకపోయారు అని చెప్పడం జరిగింది. అదే విధంగా దీంట్లో కాంగ్రెస్-ఐ, ఎం.ఐ.ఎం. వారు కూడ కమిషన్ నోటీసుకి తెచ్చింది ఎలిగేషన్సు ఎగైనెస్టు టి.డి.పి. అని On behalf of the MIM Party a letter was filed setting out several objections with respect to the report filed by this Commission as Single Member in respect of the Ganesh Disturbances in the City on 9th September, 1984. అని చెబుతూ In the same letter, "The letter also contains several allegations against the Telugu Desam Party but no attempt has been made to substantiate them."

అంటే ఎం·ఐ·ఎం· కూడ ప్రూవ్ చేయలేకపోయింది· అదే విధంగా – Notices were issued to Sri P. Janardhana Reddy, Congress-I MLA and the Janata Party Leader calling upon them to substantiate their allegations made with regard to rigging in the memoranda filed by them before the Governor. They did not care to file any reply before the Commission though they have received notices. That clearly shows they are unable to substantiate their allegations. అధ్యక్షా, ఇంకో విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను·

Sri K. Rosaiah, former Congress-I elder directing him to furnish particulars before the Commission. అన్నారు· ఆ విధంగా చెబుతూ దీంట్లో ఏమి అన్నాడు There must have been many more cases of rigging by all Parties but unfortunately no one placed any evidence before the Commission. అన్నారు· చెప్పేది ఏమిటంటే – కాంగ్రెసు పార్టీ 50 సంవత్సరాలు ఉన్నది· బద్దంబాల్‌రెడ్డిగారు చెప్పినట్లు అధికారంలో ఉంటూ లోకల్ బాడీస్‌కు ఎలక్షన్స్ పెట్టే ధైర్యం లేకుండా పోయింది· మున్సిపల్ కార్పొరేషన్‌కు 16 సంవత్సరాల వరకు ఎలక్షన్స్ కాలేదు అంటే వారికి ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదు అన్న సుగతి ప్రజలు అర్థం చేసుకుంటున్నారు· తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు పరిపాలనను దగ్గరికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో, లోకల్ బాడీస్‌కు, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదుకు, మండల్స్‌కు, అదేవిధంగా జిల్లాప్రజా పరిషత్తులకు, గ్రామపంచాయతీలకు ఎన్నికలు పెట్టడం జరిగింది· అందుకు ముఖ్య మంత్రిగారిని అభినందించవలసిన అవసరం ఉంది· ఈనాడు ఎన్నికలు పెట్టించి ···

(ఇంటరప్షన్స్)

ఎన్నికలు జరిపించడము తప్పా? ముఖ్యమంత్రిగారిని రిజైన్ చేయమనడం ఎంతవరకు న్యాయము? ఈనాడు రిగ్గింగు చేసింది కాంగ్రెసువారు· బయటి గూండాలను తీసుకొని రావడం జరిగింది· ఎంఐఎం రిగ్గింగు చేయలేదు అంటున్నారు· మనందరికి తెలిసిన విషయమే· అసలు బురఖాలు వేసుకునేది లేడీసు మాత్రమే· కాని ఎన్నికల రోజు మగవాళ్లు కూడా బురఖాలు వేసుకుని రిగ్గింగు చేసినట్లు మా దృష్టికి వచ్చింది· కాంగ్రెసువారు కేవలం అధికారాన్ని చేజిక్కించుకోవాలనే దృష్టితో రిగ్గింగు చేస్తున్నారు· కాబట్టి యీ విధంగా అన్ని పార్టీలవారు రిగ్గింగు చేశారని తెలుస్తున్నది· కాబట్టి మోరల్ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలి· ఎంసిపాలిటీలో మా పార్టీ కౌన్సిలర్స్ రిజైన్‌చేసి ముందుకు వెళ్తున్నాము, మీరు కూడా రిజైన్ చేస్తారా 4,5 పార్టీలు రిగ్గింగ్ చేశారని రిపోర్టులో ఉన్నది, కాబట్టి, ధైర్యం ఉంటే, ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే రిజైన్ చేసి ఫ్రెష్ ఎలక్షన్స్‌కు ముందుకు రాగలుగుతారా అని అడుగుతున్నాను· ఈ విషయం ఈనాడు మునిసిపల్ కార్పొరేషన్ విషయం వచ్చినప్పుడు ·····

Sri D.K. Samarasimha Reddy:- Sir, let him speak on the Demands. We will also challenge and let it come from the proper side.

శ్రీ ఎన్. సత్యనారాయణ:- నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను రిపోర్టులో ఉన్న గ్రేడ్‌లెన్స్‌ను వారు తక్షణమే అమలుచేసి ముందుకు వస్తున్నారు. దీనిలో ఐడెంటిఫికేషన్ కార్డును ఇంట్రడ్యూస్ చేయడంగానీ, నియరెస్టు పోలింగు బూత్స్ పెట్టడం గాని, 500 మంది కంటే ఎక్కువ వోటర్స్ ఉండకుండాగాని పోలింగు ఆఫీసర్స్‌ను, పోలీసు బలగాన్ని ఇవ్వడం ఇవన్నీ కూడా రిపోర్టులో సూచించడం జరిగింది. వీటిని అమలు చేయడానికి ఆర్డర్స్ జారీ చేయడంచాలా మంచి విషయం. అసలు, రిగ్గింగ్ అంటే తెలుగు దేశానికి తెలియదు. తెలుగుదేశంకంటే ముందే రిగ్గింగ్ పుట్టింది. ఫోటో ఐడెంటిటీ కార్డులను సృష్టించడం జరిగింది. ఫోటో ఐడెంటిటీకార్డులను కొనడం, వోటర్స్‌ను బూత్‌లకు రానీయకుండా చూడడం జరిగింది. ఈనాడు ఎంసిపాల్ ఎన్నికల్లో కాంగ్రెసువారు రిగ్గింగుకు పాల్పడ్డారు. ప్రజలకు నిజమైన సేవచేయడం లేదు. కాబట్టి, దాన్ని డిసాల్వ్ చేయాలి. చుట్టు ప్రక్కల ఉన్న మునిసిపాలిటీలను డిసాల్వ్ చేసి గ్రేటర్ హైదరాబాదు సిటీగా ఫామ్ చేయాలి. మళ్ళీ ఎన్నికలు పెట్టి పటిష్టాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం. బాలకృష్ణారావు:- అధ్యక్షా, ప్రజాస్వామ్యాన్ని మనం అంతా ఒప్పుకుంటున్నాము. ప్రజలచేత ప్రజలకొరకు చేయబడే పరిపాలనా విధానాన్ని ప్రజాస్వామ్య విధానమని మనం చెప్పుకుంటున్నాము. ఆ విధానంవల్ల ప్రభుత్వం కొనసాగుతుందో అటువంటిది స్వతంత్రం వచ్చిన తరువాత కొన్ని రాజకీయ విధానాలు వమ్ము చేసి, వాటిని విస్మరించిడం జరిగింది. చాలాకాలంగా ఎన్నికలు నిర్వహించడం జరగలేదని ముఖ్యంగా హైదరాబాదు, సికిందరాబాదు కార్పొరేషన్ ఎలక్షన్స్‌కు 21 సంవత్సరాల అనంతరం ఎన్నికలు జరుపాలనేటటువంటి నిర్ణయం చేసినందుకు ముఖ్యంగా ముఖ్యమంత్రిగారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. ఈ ఎన్నికలు సక్రమంగా జరగలేదు అన్నప్పుడు జస్టిస్ ఎం. కృష్ణారావుగారితో కమీషన్‌ను ఏర్పాటు చేశారు. మార్చి 20 తారీఖున ఏర్పాటు చేయడం జరిగింది. వెంటనే, దాదాపు 2, 3 మాసాలలో – మే 15 తారీఖున ఈ రిపోర్టును సబ్‌మిట్ చేయడం జరిగింది. అందులో కార్పొరేషన్ ఎన్నికల్లో జరిగినటువంటి అవకతవకలను వారు వెలుగులోకి తీసుకురావడం జరిగింది. మనమందరం కూడా ఎలక్షన్స్ ఫ్రీ అండ్ ఫేర్‌గా జరగాలని కోరుతున్నాము. కాని, కృష్ణారావుగారు ఇచ్చిన రిపోర్టులో కాంగ్రెసు వారుకూడా అ రోజున – గౌరవనీయ సభ్యులు శ్రీ జనార్దన్‌రెడ్డిగారు గాని, అబ్బాగే, రోశయ్యగారు గాని కమీషన్ దగ్గరికి వచ్చి సబ్‌స్టెడ్ చేయలేకపోయారు. కమీషన్ ముందు నీలబడి వారి ఆరోపణలను సబ్‌స్టెడ్ చేయడానికి వారియొక్క ఆత్మస్థయిర్యాన్ని కోల్పోయారని గుర్తు చేస్తున్నాను. పోలీసు ఫోర్సు సరిగా, లేకపోవడం, కొన్ని చోట్ల ఇనెఫెక్టివ్‌గా ఉండడం, పోలింగు బూత్‌లలో వోటర్స్ వచ్చి వోటు చేయడానికి సక్రమైన పరిస్థితులు కల్పించాలని రిపోర్టులో చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెసు వారు వోటర్స్‌ను

కొనడంజరిగింది· తెలుగుదేశం వారువేసిన వాల్ పోస్టర్స్‌ను చింపడం, పేడ కొట్టడం, వ్యంగ్యంగా తయారుచేయడం జరిగింది· ఈ రిపోర్టులో చెప్పడం జరిగింది· కాబట్టి, ప్రజాస్వామ్యం కావాలని ఆరోజున బ్రిటిష్‌వారిని పారద్రోలి, స్వాతంత్ర్యాన్ని తీసుకొని ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరుపుకోవాలని అనుకున్నాము· నాగాలాండులో, త్రిపురలో ఎన్నికలు జరిగాయి· ఎవరో రిజైన్ చేయాలని, ఎవరో దీన్ని సక్రమంగా నడపలేదని వాదోపవాదాలు చేయడం సమంజసంగా లేదు· కాబట్టి, ఎవరైనా, ఏదైనా ఆరోపణ చేసినప్పుడు ఆత్మవిమర్శతో, సెల్ఫ్ కాన్షియస్‌తో, సెల్ఫ్‌రెస్పెక్ట్‌తో చేయాలని మనవి చేస్తున్నాను· 21 సంవత్సరాల వరకు ఎన్నికలు జరిపే ధైర్యం లేకుండెను· ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిపి ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిపాలన సాగుతుందని చెప్పడానికి అన్నగారు నిర్వహించిన విధానాలను నేను గౌరవిస్తూ, ఆరకంగా ఎన్నికలు జరిపినందుకు అభినందిస్తూ యీ అవకాశం ఇచ్చినందుకు చాలా కృతజ్ఞతలు తెలుపుతున్నాను·

10 డాక్టర్ డి· కుతూహలమ్మ (వేపంజరి):– అధ్యక్షా, 1986 ఫిబ్రవరిలో జరిగిన హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ను గురించి చాలామంది సోదర శాసనసభ్యులు మాట్లాడారు· ముఖ్యంగా ధర్మారావుగారు, సిపెచ్· రాజేశ్వరరావుగారు మాట్లాడినదాంట్లో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను· సోదరులు మాట్లాడింది మళ్ళీ రిపీట్ చేయకుండా నేను ఒకటి రెండు విషయాలు మాత్రం చెప్పి ఈ అవకాశం ఇచ్చినదానికి కృతజ్ఞతలు తెలుపుకుంటాను· సభ్యులు మాట్లాడుతూ 16 సంవత్సరాలు అధికారంలో ఉన్నాకూడ కాంగ్రెస్ పార్టీ వారు ఎలక్షన్ను జరపలేకపోయినారు అని ఆరోపించారు· కాని కోర్టుల ఆదేశాల మేరకే ఇప్పటి ప్రభుత్వము కూడ ఎలక్షన్ జరిపింది అన్న విషయం మరచిపోయారు· దీనిని నేను గుర్తు చేస్తున్నాను· అదే విధంగా ఆ ఎలక్షన్‌లో జరిగిన అవకతవకలన్నిగూడ ఎంక్వయిరీ చేయాలి, ఎంక్వయిరీ కమీషన్ ఒకటి కావాలి అన్న సభ్యుల కోరిక మీదనే ఆ ఎంక్వయిరీకూడ ఏర్పాటు చేయడం జరిగింది అన్నది గుర్తు చేస్తున్నాను· అదే విధంగా ఆ ఎంక్వయిరీ రిపోర్టును శాసనసభకి పెట్టాలి అన్న సభ్యుల కోరిక ఒత్తిడి మీదనే ఆ రిపోర్టుకూడ పెట్టడం జరిగింది అన్న విషయం కూడ ఈ సభకు నేను గుర్తుచేస్తున్నాను· కోతే ఈ ఎలక్షన్సులో రిగ్గింగు ఎంత మోతాదులో జిగింది అన్న విషయం పెర్సంటేజికి ఇప్పుడు ఉన్న రూలింగు పార్టీ కార్యకర్తలు అయితేనేమి నాయకులు స్వయంగా మంత్రివర్యులు ముఖ్యమంత్రిగారు కూడ ఏ వీధికి పోతే అంటే ఏ కార్పొరేషన్ ఉంటే ఆ వార్డుకి పోతే అక్కడ ఉండే ప్రజలకు అనుకూలంగా వేషభాషలు మార్చి ప్రవారము చేశారు అనే విషయంకూడ గుర్తుచేస్తున్నాను· అందువల్లనే ఈ రిగ్గింగు జరిగిన విషయంలో ఇంకా బాగా స్వేచ్ఛగా ఈ రిపోర్టు ఉంటే కూడ ఇంకా తెలుగుదేశం శాసనసభ్యులు ఆ విధంగా ప్రతిస్పందిస్తున్నారు అంటే ఆ రిపోర్టుకి ప్రతిస్పందించి ఇక మీదట భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూసుకునే నైతిక బాధ్యత ఉండి కూడ వారు ఆ విధంగ మాట్లాడం మంచిదికాదని మనవిచేస్తున్నాను·

ఇకపోతే ఈ రిగ్గింగు జరిగిన విషయంలో కార్యకర్తలు అన్ని చోట్ల బెదిరించి ఉన్నారు· బియ్యము పథకము ఎన్నికలకోసము ఓట్లకోసమే పెట్టాము మీరు ఎన్నికలలో

వోట్లు వేయకపోతే ఈ పథకము మేము నిలిపివేస్తాము అని చెప్పారు అని కూడ ఈ రిపోర్టులో ఉంది. ఇది మంత్రిగారి రిపోర్టులో కూడ ఆ విషయం ఇక్కడ ప్రస్తావించి ఉన్నారు. ఈ పథకము అన్నది ఎన్నికల కోసము పెట్టారా, లేకపోతే పేదలకు సంక్షేమం కొరకు పెట్టారా అనే విషయం కూడ క్లారిఫై చేయవలసిన అవసరం ఉన్నది. హిందువులు లేకపోతే భారతదేశ ప్రజలనుగాని మూఢనమ్మకాలు ఉన్న మాచెమ్మ దేవత పోచెమ్మ దేవతలముందు ప్రమాణాలు కూడ చేయించుకున్నట్లుగా ఇక్కడ నిదర్శనాలు కన్పిస్తున్నాయి ఈ విధంగా ఏ రూపములో అమాయకులైన ప్రజలను బెదిరించి భయ పెట్టి దోషనలకు గురిచేసి లేకపోతే కొన్ని సెంటిమెంట్లుని అవకాశంగా తీసుకుని అప్రజాస్వామిక పద్ధతిలో అభ్యర్థులను గెలిపించుకోవాలి అనే ఉద్దేశంతో ఈ ఎన్నికలు జరిపినట్లు ఇక్కడ నిదర్శనాలు ఉన్నాయి. అందువల్ల వీటన్నిటికి కూడ ప్రభుత్వము బాధ్యత వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజీనామా చేయమని మేము అడగడం లేదు. ఇకమీదట ఇటువంటి అరాచకము జరగకుండా భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో మంచి సంప్రదాయాన్ని పాటించాలని నేను ఈ సభాముఖముగా మీద్వారా మనవిచేస్తూ కృతజ్ఞతలు తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రంగారావు:– అధ్యక్షా, కృష్ణారావుగారి రిపోర్టు అనేది ఒక పవిత్రమైనటు వంటి విషయము. ఎందువలన అంటే అనలు ఇప్పుడు మాట్లాడిన వారు అందరూకూడ రాజకీయాలలో అరితేరినవారు. ఎన్నో ఎలక్షన్లను చూశారు. ఎక్కడ ఏమి జరుగుతున్నాయో రాజేశ్వరరావుగారికి ఎట్లా తెలుసో నాకుకూడ అట్లాగే తెలుసు. రాజేశ్వరరావుగారు చాల ఉద్రేకంగా చాలా చక్కగా సంస్కారంతో ఇటువంటి విధానాలు పార్టీ పేరు తేకుండా చాలబాగా చెప్పారు. దానిని సవోర్టు చేయడానికి వారితో నాకు ఎంటువంటి భేదాభిప్రాయము లేదు పార్టీలో ఉన్నా, బైట ఉన్నా, ఎక్కడ ఉన్నా, మాబోటి వాళ్లము, మేము ప్రజాస్వామ్యము ఎప్పుడూ వర్ధిల్లాలని ఈ దుర్మార్గులకు వ్యతిరేకంగా ఈ దేశంలో నైతికస్థాయి పెరగాలని ఇది మంచి రాజ్యం అనిపించుకోవాలని ప్రపంచంలో అనే వాళ్లలో మొదటి వారము క్రింద వస్తాము తప్ప రెండవ వారి క్రిందరాము. అయితేమన దురదృష్టవశాత్తు 80 కోట్లుగల ఈ దేశం ఏస్థితిలో ఉందో ఎవరు దీనికి బాధ్యులు? నిన్నగాక మొన్న పుట్టిన తెలుగుదేశమా, లేకపోతే వంద సంవత్సరాలు మనం నడిపేటటువంటి రాజ్యం యొక్క ప్రభావమో అనేది మనం తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వంలోనే ఈ రాజ్యం తలక్రిందులు అయిపోతుందని రాజేశ్వరరావుగారు నమ్మితే నేను నమ్మడం లేదు. తెలుగు దేశం ప్రభుత్వం 6 కోట్ల ప్రజల మీదనే దాని ప్రభావం ఉంది. మనదేశం 80 కోట్ల జనాభా అన్నమాట మరచిపోతే ప్రయోజనం ఏమి ఉంది? అందువల్ల ఈ దేశంలో మొత్తం భారతదేశంలో ఏమి కావాలని మనము కోరుకుంటున్నాము? ప్రశాంతమైన వాతావరణం నమ్మకమైన రాజ్యం, నైతిక పిలువగలిగిన రాజ్యం. ముఖ్యంగా మనవిచేసేది నేను 76 సంవత్సరాల వయసు గలవాడిని. నాకు 58 సంవత్సరాలుగా రాజకీయాలతో సంబంధం ఉంది. చిన్న వయసులోనే వళ్లంతా చితకబాదించుకున్నవాడిని. నేను చెబుతున్నాను. వింటే కొంత ఉపయోగం ఉంటుంది. కేవలం ఎవరికోసమో, ఎవరినో రక్షించుకోవాలనో నా

అభిప్రాయంకాదు· జరిగిందేదో జరిగింది· జరగబోయేది ఏమిటి అనేది మాట్లాడుకుంటే బాగుంటుంది అనే అభిప్రాయం తప్ప దీనిలో ఎవరినీ సపోర్టు చేయడంకానీ దూషించడం కానీ లేదు· తెలుగుదేశం పార్టీ తరఫున నేను ప్రత్యేకంగా అభినందనలు తెలిపేది ఒక్క విషయానికి, ఎప్పుడయితే ఈ పొరపాట్లు జరిగాయి అనేది సభలో చర్చకు వచ్చిందో, అప్పుడు మొహమాటం లేకుండా సాహసించే కృష్ణారావు కమీషన్ వేయడం తెలుగుదేశం పార్టీ నాయకుల ఘనత· అంతకు మించి వేరే అంటగట్టుకొని తలక్రిందులు అవుతుందనే విషయాన్ని ఊహించనక్కరలేదు· అంత దూరంలో మనంలేము· రిపోర్టు అలస్యంగా సబ్మిట్ చేశారన్నారు· కాదు అనడానికి లేదు· అనేక రకాల మార్పులు, చేర్పులూ, తగాదాలు రాజకీయాలలో నడుస్తూ వచ్చాయి· ఇది ఏదో ఒక రోజయినా మనముందుకు వచ్చింది· దానికే సంతోషిద్దాము· ఈరోజు దేశం తలక్రిందులై కమ్యూనిజం వస్తుంది అని నేను అనుకోవడంలేదు· దానికి కొంత టైం పడుతుంది· దానికి చాలా కారణాలు ఉన్నాయి· అవి చెప్పడానికి ఇది ప్లాట్‌ఫారం కాదు· మూడుగంటలపాటు చెప్పింది చెప్పకుండా చెప్పగలిగే శక్తి, సామర్థ్యం, విషయం నావద్ద ఉంది· కొన్ని విషయాలు చెప్పరలచుకున్నాను· ఈ రిపోర్టు ప్రకారం ఎక్కువ మోతాదు, తక్కువ మోతాదు చేశారని తప్ప, ఏ ఒక్కరూ దీనిలోంచి జారిపోలేదు· నేను ఎవరిని ఉద్దేశించి మాట్లాడడంలేదు·

(ఇంటరప్షన్)

శ్రీ కె· బాపిరాజు·– మంత్రిగారంటే వ్యక్తిగతంగా నాకెంతో గౌరవం· మంచి సంప్రదాయాలుగలవారు, ఏ పార్టీలో ఉన్నా ఆ మంచితనాన్ని మా వద్ద పెంచుకున్నారు, దయచేసి దానిని పోగొట్టుకోకుండా సమంజసంగా మాట్లాడాలి· మూడుగంటలు మాట్లాడడానికి సామర్థ్యం ఉంది అనడం ధర్మంగా లేదు·

శ్రీ వి· రంగారావు:– పోయే బండిని ఎందుకు ఆపుతారు? నేను ఎవరినీ తిట్టడం లేదు· విమర్శించడంలేదు· వ్యక్తిగతంగా పోవడం లేదు·

శ్రీ కె· బాపిరాజు:– ఇంత గొడవజరిగినతరువాత కృష్ణారావు కమీషన్ వేయడం గొప్పదనంగా అన్నారు·

ఛైర్మన్:– అది వారి అభిప్రాయం· మంత్రిగారు వారి సామర్థ్యం గురించి చెప్పారు కానీ ఎవరినీ కించపరచలేదు·

శ్రీ కె· బాపిరాజు:– అధ్యక్షా, అధ్యక్ష స్థానంలో కూర్చున్నా, పడుకొని మాట్లాడినా బలంగానే ఉంటుంది· మాలో కూర్చున్నప్పుడు వేరు····

ఛైర్మన్:– ఏమిటి జబర్దస్తీ?····

శ్రీ కె· బాపిరాజు:– జబర్దస్తీ ప్రసక్తే లేదు· ప్రజాస్వామిక పద్ధతిలోనే అడుగు తున్నాను····

ఛైర్మన్:– వారిపట్ల గౌరవం ఉందంటారు. ఇట్లా మాట్లాడతారు. ఇదేంటి?

శ్రీ కె. బాపిరాజు:– ఆరు కోట్ల ఆంధ్రులు మనకి....

ఛైర్మన్:– నో. నేను అనుమతించడం లేదు. చెప్పవలసిన సందర్భం లేదు. సందర్భోచితం అని నేను భావించడం లేదు. కనుక దయచేసి మీరు కూర్చోండి.

(ఇంటరప్షన్)

శ్రీ కె. బాపిరాజు:– నామాటలు తప్పయితే పిన్న తర్వాత ఎక్స్‌పంజ్ చేయండి.

ఛైర్మన్:– మంత్రిగారు, వారి మాటలలో ఎవరినీ కించపరిచే విధంగా మాట్లాడలేదు. ఏం వినమంటారు?

శ్రీ కె. బాపిరాజు:– నేను 'ఛైర్'ని ఉద్దేశించి మాట్లాడడం లేదు. 'ఛైర్' ద్వారా మంత్రిగారితో మాట్లాడుతున్నాను. 'ఛైర్'ని అడగడం లేదు.

ఛైర్మన్:– 'థ్రూ ది ఛైర్' అంటున్నారు కనుక చెబుతున్నాను. ఇది సందర్భం కాదు. మంత్రిగారు మాట్లాడిన తరువాత మాట్లాడండి. దయచేసి కూర్చోండి. వారు అపారోక్తులు తలిసేటట్లు మాట్లాడలేదు. అవసరమయితే తప్పకుండా మీకు తరువాత అవకాశం ఇస్తాను.

శ్రీ వి. రంగారావు:– అధ్యక్షా, ధర్మారావుగారు, రాజేశ్వరరావుగారు, నర్సిరెడ్డిగారు, సమరసింహారెడ్డిగారు, మస్కతీగారు, సత్యనారాయణగారు, బాలకృష్ణారావుగారు, కుతూహలమ్మగారు అంతా మాట్లాడుతూ చెప్పిన విషయాలలో రిగ్గింగ్ పొరపాటు ఉంది. వాటిని ఖండించారు. ఈ విషయంలో ఎవరికీ భేదాభిప్రాయం లేదు. ఎక్కువ, తక్కువ మోతాదులలో కాంగ్రెస్‌వారు, తెలుగుదేశం వారు, బి.జె.పి. వారు చేశారని ఉంది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– అట్లాలేదు. ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ ఓటర్స్ విషయం ఉంది.

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– రిపోర్టు సరిగ్గా చదవమనండి. 'ఓన్లీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ ఓటర్స్' అని వుంది. మంత్రిగారు అందరినీ కలిపి చెబుతారేమిటి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సమ్మరీ ఆఫ్ ఫైండింగ్స్‌లో ఉంది. కాంగ్రెసు-ఐ పంజగుట్టలో 3, బి.డి.పి. నారాయణగూడాలో 8, బి.జె.పి. సికింద్రాబాదులో 5 అని స్పష్టంగా ఉంది.

 స్వల్పకాలిక చర్చ: జంటనగరాల పురపాలక ఎన్నికలలో జరిగిన రిగ్గింగుపై జస్టిస్ ఎం. కృష్ణారావు విచారణ సంఘం నివేదికపైన.

డాక్టర్. ఎం.వి. మైసూరారెడ్డి:– ఎలక్షన్స్ కండక్ట్ చేయడం ప్రభుత్వం బాధ్యత. 'ఆడలేక మద్దెల ఓడు' అన్నట్టున్నది.

శ్రీ వి. రంగారావు:– కాంగ్రెసువారు చేయలేదనా వారి అభిప్రాయం? ఉన్న విషయం చదవగలరా, ఆ శక్తి ఉందా వారికి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఎల్లారెడ్డిగూడాలో టి.డి.పి., టి.డె.పి.....

ఛైర్మన్:– మీ స్పీచ్‌లో చెప్పి ఉండాల్సింది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– క్లారిఫికేషన్ కావాలి. రిగ్గింగ్ చేశామన్నారు. అందుకే చెబుతున్నాను. కమీషన్ రిపోర్టు ప్రకారం చెప్పమనండి.

(ఇంటరప్షన్)

శ్రీ వి. రంగారావు:– ప్రత్యేకంగా వారిమీద నింద వేయలేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఈ రిపోర్టులో చెప్పిన వాటిని సూక్ష్మీకరించి చేయడానికి కాదు. చెప్పిన సూచనలు రాబోయే ఎన్నికలలో అవరణలో పెడతారా? ఏం చేస్తారు అనేది చెప్పాలి. అంతేకాని ఒకరి మీద ఒకరు ఎలిగేషన్స్ చేసుకోవడానికి కాదు. కమీషన్ రిపోర్టు మీద ఫాలో అప్ ఎట్లా అనేది చెప్పమనండి.

శ్రీ వి. రంగారావు:– కృష్ణారావుగారు కొన్ని సూచనలు చేశారు. వాటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. వివరంగా చర్చించి ఎంతవరకు అమలుచేయడానికి అవకాశం ఉందో చూసి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. జరిగిన యీ విధానం మంచిది కాదని, ఇటువంటివి మునుముందు జరగకుండా నిర్వహిస్తామని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ వి. ఆనందరావు:– రెండు గంటలు అయిపోయింది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– మంత్రిగారిని క్లారిఫికేషన్స్ అడగవచ్చా?

ఛైర్మన్:– వీలయినంతవరకూ పరిశీలించి చూస్తామన్నారు. అంతకంటే ఏం కావాలి?

సమావేశాన్ని రేపుఅనగా బుధవారం ఉదయం గ. 8.30లకు వాయిదా వేస్తున్నాను

(పబతిరిగి ఉదయం గ. 8.30 లకు సమావేశమగుటకుగాను
సాయంత్రం 6.20 గంటలకు వాయిదా పడినది).